ఆంధ్రపత్రిక

సంవత్సర చందా రు. 12-0-0
విడి ప్రతిక అణాలు 0-4-0

ప్రతిబుధవారమున ప్రకటింపబడును

సంపుటము 41
సంచిక 25

ఒరులేయవి యొనరించిన నరవర! యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమధర్మ పథముల కెల్లన్. (మహాభారతము)

Founder : K. NAGESWARA RAO

సర్వధారి సంవత్సర ఫాల్గున శుద్ధ తదియ బుధవారము



మద్రాసుకు సర్దార్ పటేల్ ఆగమనం
(విమానం నుండి దిగుతున్న దృశ్యం)



ఆంధ్రపత్రిక

1949-వ సం॥ మార్చినెల 2-వ తేది బుధవారము

కామన్వెల్తురాజ్యముల సమావేశం

ఆసియా నాయకత్వమును భారతదేశము అభిలషించినను, అభిలషింపక పోయినను, ప్రాచ్య ఖండమునందు భారతదేశ భౌగోళిక స్థానమునుబట్టి ఈ ప్రాంత రాజకీయ వ్యవహారములందు భారత ప్రభుత్వము అత్యంత ప్రధానమైన భూమికను నిర్వహింపక తప్పదు. నాయకత్వాపేక్షతోగాక, భారత ప్రజల క్షేమాభివృద్ధి దృష్ట్యా భారత ప్రభుత్వము ప్రాచ్య రాజకీయములందు ఎక్కువ ఆసక్తిని చూపుట అవసరము స్వాతంత్ర్యమును స్థిరపరచుకొనుటకు, ఇతర వ్యాపకములపై దృష్టిని మరల్చక, దేశాభివృద్ధి పథకములపై యావచ్ఛక్తిని వినియోగింపకలుగుటకు ఈ ప్రాంతమునందు సుస్థిరమైన శాంతి సాధ్యమైనంత త్వరగ ఏర్పడుట యవసరము. ఇండొనీసియా సమస్యను పరిశీలించుటకు, బర్మా సంక్షోభమును చర్చించుటకు ఆయా సమస్యలందు ప్రమేయము గల రాజ్యములను భారతదేశము సమావేశపరచుటకు ప్రధాన కారణమిదియే.

తృతీయ ప్రపంచ సంగ్రామము నివార్యముగాకున్న, అట్టి సంగ్రామము పారిశ్రామిక, వ్యావసాయిక దేశములమధ్యనే జరుగునని, ప్రాక్-పశ్చిమ సంఘర్షణే తృతీయ ప్రపంచసంగ్రామముగ పరిణమింపగలదని స్పష్టమైనది. అమెరికా, రష్యాలు నామమాత్రముగ ఈ రెండువర్గములకు నాయకత్వము వహింపవచ్చును. కాని యథార్థమునకు ఈ సంఘర్షణ పారిశ్రామిక పాశ్చాత్య కూటమికిని, వ్యావసాయిక ప్రాచ్యదేశములకు జరుగునదియేయని వివిధ రాజ్యముల వర్గీకరణను గమనించిన బోధపడగలదు.

బ్రిటన్, ఫ్రాన్సులందు సోషలిస్టుశక్తులే అధికారమునందున్నవి. అమెరికా ప్రభుత్వముకూడ ఈ సామాజిక విధానమును అనుసరింపదలచినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ గత మాసము ప్రతిపాదించిన 1949-50 బడ్జెట్‌ను పరిశీలించిన స్పష్టము కాగలదు. 'కమ్యూనిజము' ఇప్పటికిని సోవియట్ రష్యా అంత్యలక్ష్యముగనున్నది కనుక ఈ అగ్రరాజ్య చతుష్టయము ప్రస్తుత ఆర్థిక, సాంఘిక వ్యవస్థ, విధానములందు పరిగణింప తగిన వ్యత్యాసము లేదు. బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు నేటి సామాజిక రాజకీయార్థిక స్థితిని నిలబెట్టుకొనుటకు, స్థిరపరచుకొనుటకు ఉత్పత్తి నధికము చేయవలసియున్నది. సోవియటు రష్యాకూడ నేటి సామాజిక వ్యవస్థను నిలుపుకొని, కమ్యూనిస్టు సిద్ధాంతమును అమలు జరుపుటకు జీవితావసరములను అత్యధికముగ వృద్ధిచేసుకొనవలసియున్నది. పనికి తగిన, న్యాయమైన ప్రతిఫలము నిచ్చుటే సాధ్యపడకున్న 'కమ్యూనిస్టు' సిద్ధాంతమును అనుసరించి అవసరములకు తగినంత నిచ్చుట ఎట్లు సాధ్యపడగలదు? ఏ దేశము నిర్లిప్తతలోయుండి అన్యదేశముల సహాయము లేక ఈ లక్ష్యమును సాధింపలేదు. ఎంతటి, ఎట్టిసహజ సంపదయున్నను, ఆధునికావసరములకు తగ్గట్లు స్వయం సమృద్ధము, స్వయం పోషకము కాజాలదు ఒక దేశ ఆర్థికస్థితినిబట్టి మరొక దేశము తన ఆర్థికవిధానమును నిర్ణయించుకొనుటకు అంగీకరింపదు. యావత్తు ప్రపంచమును ఏకదేశముగ భావించి, వివిధ దేశములు ఆ ఏకదేశమునందలి వివిధ ప్రాంతములని భావించి ఆర్థిక, పారిశ్రామిక విధానములను నిర్ణయింపకున్న, ఈ సంఘర్షణ తప్పదు. ఏ దేశము తన అంత్యలక్ష్యమును సాధింపజాలదు. అట్టి కార్యక్రమమును నిర్వహించుటకు ఏ దేశమున కా దేశము సమ్మతింపకపోవుటవలననే నేడు ప్రపంచమునందలి అనేక ప్రాంతములు, అనేక దేశములు అంతర్యుద్ధములకు ఆహుతియగుచున్నవి.

ఇట్టి అంతర్యుద్ధములు సమ్మేళనమై ప్రపంచ సంగ్రామమునకు దారితీయకుండ చూచుట యవసరము. అందులకు ఈ ప్రాంతీయ సమావేశములు, సంప్రతింపులు తోడ్పడగలవు. బర్మా, భారతదేశమునకు ఇరుగు పొరుగు దేశమగుటవలననేగాక, బర్మా బియ్యముపై భారతప్రజలు హెచ్చుగ ఆధారపడి యుండుటవలనను, బర్మాయందు లక్షలకొలది భారతీయులు ఉన్నందువలన, ఆ దేశమున ప్రజ్వరిల్లిన సంక్షోభ కారణముగ వీరందరు భారతదేశమునకు తిరిగి వచ్చుచున్నందువలన, బర్మా సమస్యయందు భారతప్రభుత్వమునకు ప్రత్యేకశ్రద్ధ కలదు. బర్మా తిరుగుబాటుదారులు సయాం సరిహద్దులను దాటి ఆ దేశమునందలి విద్రోహులతో చేరి అచటి ప్రభుత్వమును కూలద్రోయుటకు కుట్రలుపన్నిరి మలయాయందు అరాచకము ఇప్పటికి ఇంకను పూర్తిగ అణగిపోలేదు ఈ పరిస్థితులలో భారతదేశము స్వీయ రక్షణవిషయమై ప్రత్యేక శ్రద్ధతీసుకొనుట అసహజముగాదు. అది బర్మా ఆంతరంగిక వ్యవహారములందు ప్రమేయము కల్గించుకొనుట కానేరదు.

భారతదేశ ఆహారస్థితి నానాటికి అధ్వాన్నమగుచున్నది బర్మానుండి రాగల, రావలసినధాన్యము దిగుమతి కాగల యవకాశము లేదు. వరిపంట గల భూభాగమంతయు రణభూమియైనది. తిరుగుబాటుదారులు పైరును, పంటను కూడ దగ్ధము చేసిరి ఈ విధ్వంసక చర్యల, ఈ తిరుగుబాటు ఫలితములను బర్మాకు సంశ్లిష్టముగనున్న దేశములు అనుభవింపక తప్పదు. కమ్యూనిస్టు చర్యల నెదుర్కొనుటకు భారత ప్రభుత్వము (కొన్ని రాష్ట్ర ప్రభుత్వములు) తీసుకొనుచున్న చర్యలు అతితీవ్రముగను, ప్రమాద భరితముగను ఉన్నట్లు బ్రిటిష్ ప్రధానమంత్రి కామన్సు సభయందు ప్రకటించియుండెను. నేడు గాకున్న, మరి కొద్దికాలమునకైనా ఈ ఉపద్రవమును ఎదుర్కొనుటకు భారత ప్రభుత్వము కఠినమైన చర్యలు తీసుకొనవలసి యుండును. ఏ దేశమున కా దేశము వ్యవహరించుటవలన దాదాపు ప్రపంచ వ్యాప్తమైన ఈ ప్రమాదమును, ఏ దేశము ఫలప్రదముగ ఎదుర్కొనజాలదు. కాని ఈ విషయమును గతసంవత్సరము లండన్‌లో సమావేశమైన కామన్వెల్తు రాజ్యముల ప్రధానమంత్రులు చర్చించియుండిరి అప్పటికి, ఇప్పటికి పరిస్థితులు విపరీతమార్పు చెందినవి మార్పుచెందిన ప్రస్తుత పరిస్థితులలో కామన్వెల్తు రాజ్యములు భవిష్యత్కార్యక్రమమును విచారించుకొనుట, నిర్ణయించుకొనుట యవసరము. ఇందుకు ఢిల్లీ సమావేశము ఉపయోగపడగలదు. అది కమ్యూనిస్టు వ్యతిరేక సభగాక స్వాతంత్ర్యప్రజాస్వామ్యరక్షణసభయేనని గుర్తింపవలసియుందురు

— —

మద్రాసు బడ్జెటు

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు గత శనివారం అసెంబ్లీకి 1949-50 రాష్ట్ర బడ్జెటును సమర్పించిరి. విద్యావిషయమున, హరిజన అభివృద్ధికి, కొన్నిరోడ్ల నిర్మాణమునకు, కృష్ణా, పెన్నారు ప్రాజెక్టు మొదలైన వాటి నిర్మాణమునకు ఇచ్చిన గ్రాంటులను చూచి సంతసింపవచ్చును. అధికచలామణీ యున్న సమయములో మిగులు బడ్జెటును సాధింపవలెనను సిద్ధాంతము ననుసరించి మిగులు బడ్జెటు సాధింపబడెను

అయితే లోటును భర్తీ చేయుటకు విధింపదలచిన పన్నులు గమనించిన బడ్జెటులో గల లక్షణములవల్ల వచ్చెడి ఉత్సాహమంతయు అంతరించిపోగలదు అధికచలామణి ద్వారా ఏర్పడిన స్థితి ననుసరించి, కొనుగోలు శక్తిని తగ్గించవలెనని కేంద్రప్రభుత్వము సంకల్పించినది. అందుకు తగినట్లుగా దేశములోని వస్తుధరలను తగ్గించుటకు ప్రయత్నించుచున్నది. అయితే ఈ కొనుగోలుశక్తి ఏతరగతి వారికి తగ్గించవలెననునది ఆలోచించవలెను అధిక వేతనములను, ఆదాయములను పొందుచున్న వారి కొనుగోలు శక్తిని తగ్గించుటయం దర్థమున్నదిగాని కేవలము సామాన్యప్రజల శక్తిని తగ్గించుటయం దర్థము లేదు కారణము, వారికి వచ్చెడి ఆదాయము ప్రస్తుతము దేశములోని వస్తువుల ధర ననుసరించి అల్పమని చెప్పవలసియున్నది. అందువల్ల కొనుగోలు శక్తిని తగ్గించుటకు తీసికొను చర్యలు, ఈ ఉద్దేశముతో వేయు పన్నులు, వా ఇబ్బంది కలుగజేయకుండ ను వలెను. రాష్ట్ర ఆర్థికమంత్రి సంకల్పించిన పన్నులు అందుకు వ్యతిరేకముగనున్నవి అవన్నియు మితఆదాయము కలిగిన మధ్యతరగతివారినే ఎక్కువ బాధపెట్టగలవు. మద్రాసులో బసు రవాణాలను జాతీయము చేసిరి వ్ గత యాజమాన్యమునకన్న ప్రభుత్వ యాజమాన్యమున నున్న, కేవ లాభములను గణించవలెనను భావన తగ్గి, ప్రజాసౌకర్యమే దృష్టి య దుంచుకొనబడునని సామాన్యభావము. అయితే మద్రాసులో ప్రభుత్వము బస్సు రవాణా సౌకర్యములను వశము చేసికొనిన వెంటనే రేట్లను హెచ్చించినది. అంతేకాక సరకుల రవాణాపైన కూడ సర్‌ఛార్జిని వసూలుచేయ ద

చెన్నరాష్ట్రప్రభుత్వ ఆయ వ్యయాల అంచనాలు

★ రు. 4 కోట్ల అదనపు ఆదాయానికి కొత్త పన్నులు ★ రు. 370 లక్షల ఖర్చుతో ★ కొత్త స్కీములు

చెన్నరాష్ట్ర శాసనసభల్లో ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఫిబ్రవరి 26-వ తేదీన 1949-50 ఆయవ్యయ అంచనాలను, 1948-49 ఆయవ్యయ అంచనాల సవరణలను ప్రతిపాదించారు. క్రొత్త సంవత్సరం అంచనాల్లో గమనించదగినవి రు. 3 కోట్ల 90 లక్షల వ్యయాధిక్యతను భర్తీ చెయ్యడానికిగాను రు. 4 కోట్లు పైగా ఆదాయం రాగల కొత్తపన్నుల విధింపు ఒకటి వ్యయాధిక్యతకు ముఖ్య హేతువైనవి కొత్తస్కీములు. స్థిరాస్తి విక్రయంలో వచ్చిన లాభంలో నాల్గోవంతు ప్రభుత్వానికి రావలెనన్నది ఒక క్రొత్త ప్రతిపాదన. సినిమా, భోజన, ఫలహారశాలలపై వాణిజ్యపన్ను, దూదిపై విక్రయ పన్ను, తేయాకుపై ఎగుమతిపన్ను, బస్సుచార్జీలు, సరకుల రవాణా చార్జీలపై రూపాయికి రెండణాలవంతున సర్ చార్జీ గాక దాదాపు 9 పదార్థములపై ఇదివరకు లేని విక్రయపన్నును విధించారు.

కొత్త పన్నులు

వ్యవసాయాదాయములకు రాబడి పన్ను విధించే విషయమై చర్చించితిమి కాని ప్రస్తుతము జమీందార్లు పేష్కషు చెల్లించుటకు కూడా సాధ్యంకాక చిక్కుపడుచున్నారు భూమిశిస్తును హెచ్చించుటకు గవర్నమెంటుకు యిష్టం లేదు పంటధాన్యములకు తొలివిక్రయమునకు విక్రయపుపన్ను లేకుండా ఇదివరకు మినహాయింపబడెను కాని, యిప్పుడు తొలి విక్రయపు పన్ను యీ క్రింది ఫలసాయములకు విధింపబడును (1) కొబ్బరికాయలు తైలధాన్యములు (కాని వేరుసెనగలకు జీడిపప్పుకు లేదు) (2) చెరకు గడలు (3) మిరపకాయలు (4) కాఫీ (5) రబ్బరు (6) బంగాళాదుంపలు (7) మిరియాలు (8) పసుపు (9) ఫలములుగా భుజింపబడు అరటికాయలు

వేరుసెనగకు జీడిపప్పుకు, తొలివిక్రయపు పన్నువిధింపు లేకుండా మినహాయింపు యిదివరకే లేదు ఈ రెంటికిని ఎప్పుడు విక్రయం జరిగినను విక్రయపుపన్ను రూపాయి 1కి 3 పైసలు చొప్పున గాక ఇకముందు రూపాయకు $4\frac{1}{2}$ పైసలు చొప్పున వసూలు చేయబడును

తేయాకునకు తొలివిక్రయం పన్ను ఇదివరకే అనులునందున్నది కాని ఎగుమతి చేస్తే విక్రయం పన్ను ఇదివరకు లేదు కాని యికముందు ఎగుమతిచేసినా ఉంటుంది. ప్రత్తికి విక్రయం పన్ను ఇదివరకు లేదు ఇకముందు రూ-1కి 3 పైసలు ఒక విక్రయదశలో ఉండును

పొగాకు టోకు వ్యాపార విక్రయపుపన్నును తాత్కాలికంగా నిలిపివేయుటవల్ల సాలుకు రూ 22 లక్షలు నష్టపరిహారం క్రింద ఇండియా గవర్నమెంటు ఇమ్చుచున్నది ఇతర వ్యాపారులకు లేని యీ మినహాయింపు పొగాకుకు ఉండడం అక్రమంగా ఉంది గనుక, యీ పొగాకునకు కూడా విక్రయపుపన్నును విధించే అధికారం రాష్ట్రప్రభుత్వానికి కలుగజేయవలసినదని ఇండియా గవర్నమెంటును కోరుచున్నాము

స్థిరాస్తుల విక్రయంపన్ను

యుద్ధానికి పూర్వం —అనగా 1938 సం॥ నాటికి ఉన్న ధరలకంటె హెచ్చుగా ప్రస్తుతము స్థిరాస్తుల కిమ్మతులు హెచ్చినందువల్ల అప్రయత్నంగా లభించిన హెచ్చు కిమ్మతుమీద పన్ను విధింపబడును పవరు స్థిరాస్తును విక్రయించునప్పుడు యీ కిమ్మతు తేడామీద నూటికి 25 వంతున పన్ను వసూలు చేయబడును మదరాసు కార్పొరేషన్లో, మునిసిపాలిటీలలోను, మేజరు పంచాయతీలలోను, గవర్నమెంటు ప్రకటించగల యితర ప్రాంతాలలో గల స్థిరాస్తులకు యిది వర్తించును 1938 సం॥ దరిమిలాను కొన్న ఆస్తి అయిన యెడల కొన్న ధరకు అమ్మే ధరకు గల తేడామీద పన్ను విధించబడును

ఈ క్రింది పన్నులుకూడా విధించు విషయమయి యోచింపబడుచున్నది (1) బస్సు రేట్లపైన నూటికి $12\frac{1}{2}$ చొ॥న రాష్ట్ర రాబడి కోసం సర్ చార్జి వసూలుచేయబడును (2) స్థానిక సంస్థలకు గవర్నమెంటుల నిమిత్తమయి ఆయా మునిసిపాలిటీలు పంచాయతీలు వసూలుచేయు ఇండ్ల పన్ను 100 కి $12\frac{1}{2}$ వంతున హెచ్చించవలెను (3) విద్యుచ్ఛక్తి వినియోగదారులు యిచ్చే పన్ను హెచ్చింపబడును (4) అడ్వర్టయిజ్‌మెంటు (ప్రకటనలు) క్రాసువర్డు పజిల్సు మీదను పన్ను, (5) కాఫీ హోటల్సు, భోజనశాలలు, సినీమాల పైని పన్ను.

వీలయినంత త్వరలో వీటినిగూర్చిన శాసనములు చేయబడును క్రొత్త పన్నులవల్ల రూ. 4 కోట్లు రాబడి రాగలదని అంచనా వేయబడెను.

కొత్త స్కీములు

1949-50 లో తలపెట్టబడిన కొత్త స్కీముల నిమిత్తం రెవిన్యూ ఖర్చులపై రు 3 కోట్ల 70 లక్షలు, పెట్టుబడి, ఋణాల ఎకౌంటులో రు 1 కోటి 6 లక్షలు ఏర్పాటు చేయబడినవి ఇవిగాక గ్రామపునర్నిర్మాణనిధినుంచి, హరిజనాభ్యుదయనిధినుంచి రు 10 లక్షలు ఆయా అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం వెచ్చించుటకు ఏర్పాటు చేయబడినది

ఈ కార్యక్రమాలన్నిటి పరంగా పెట్టుబడి ఖర్చు రు 24 కోట్లు సాలీనా రు 70 లక్షలు ఖర్చు కాగలదు

కొత్తస్కీముల నిమిత్తం 1949-50 బడ్జెట్‌లో ఏర్పాటుచేయబడిన ఖర్చు ఈ క్రింది శాఖలమధ్య విభజించబడింది 1 ఇరిగేషన్ స్కీములు— రు 1 కోటి 36 లక్షలు 2 విద్యాశాఖ-రు 71 లక్షలు 3 స్థానికసంస్థల నిమిత్తం ప్రత్యేకించబడినది—(విద్యాశాఖలో ఏర్పాటుచేసినదిగాక) రు 65 లక్షలు 4 వైద్యశాఖ, ప్రజారోగ్య శాఖలు—రు 23 లక్షలు 5 పరిశ్రమలు— (సింకోనా, చేపల పరిశ్రమలుసహా) రు. 20 లక్షలు 6 వ్యవసాయశాఖ-రు 8 లక్షలు 7. కార్మికశాఖ—(హరిజనాభ్యుదయానికి, నిమ్నజాతుల నిమిత్తం) రు 6 లక్షలు 8 రోడ్లు వగైరా-(స్థానికసంస్థల కిచ్చినదిగాక) రు 81 లక్షలు 9 తదితరశాఖలు రు 19 లక్షలు ఈ పై స్కీములవల్ల రాగల ఆదాయం రు. 9 లక్షలు మినహాయించగా కాగల మొత్తం ఖర్చు రు 3 కోట్ల 70 లక్షలు.

పెట్టుబడి ఖర్చులపరంగా ప్రత్యేకించిన మొత్తం రు 81 లక్షల్లో ఇరిగేషనుకు రు 38 లక్షలు, వ్యవసాయ శాఖకు రు 14 లక్షలు, వైద్య ప్రజారోగ్యశాఖలకు రు 21 లక్షలు, పరిశ్రమల శాఖకు రు 8 లక్షలు, స్థానిక సంస్థలకు ఋణాలపరంగా ఇచ్చేది రు. 25 లక్షలు.

వీనిలో తెలుగు జిల్లాలలో స్కీముకు ప్రత్యేకించబడిన మొత్తాలను, ఆయా కార్యాల వివరాలను ఈ క్రింద ఇస్తున్నాము

విశాఖపట్టణంలో జిల్లా కోర్టుకుగాను మరికొన్ని భవనముల నిర్మాణమునకు

48-49, 49-50

17,900 —

రాజమండ్రి సాయుధ పోలీసు దళమునకు— 10,000

బళ్ళారి సాయుధ పోలీసు దళమునకు 1,14,900

పార్వతీపురం గవర్నమెంట్ ట్రెయినింగ్ స్కూలుకు 16,600

అనంతపూర్ కళాశాలకు 1,35,000

రాజమండ్రి గవర్నమెంటు ట్రెయినింగ్ కళాశాల—

ఆర్ట్సు కళాశాల	48-49	49-50
[illegible]	2,5000	11,800

హాస్పేట బాలికా పాఠశాలకు— 26,000

అంగలూరు బాలికా పాఠశాలకు— 49,700

(20వ పేజీ చూడుడు)

1949-50 రాష్ట్రప్రభుత్వ ఆదాయ వ్యయ అంచనాలు

మామూలు రాబడి	రు	51,75,32,000
మామూలు ఖర్చు	రు	55,66,09,000
తరుగు	రు	3,90,77,000

1948-49 రివైజ్డు అంచనాలు

మామూలు రాబడి	రు	53,38,37,000
మామూలు ఖర్చు	రు	57,04,08,000
తరుగు	రు	3,65,71,000

1948-49 అసలు అంచనాలు

మామూలు రాబడి	రు	50,32 31,000
మామూలు ఖర్చు	రు	55,93,60,000
తరుగు	రు	5,61,29,000

...చిరి. ఇదవరకు అమ్మకపు పన్నునుండి మినహాయించిన వస్తువులకు ఆ పన్నును వర్తింప సమకట్టిరి. ఇండ్లపన్ను అధికము చేయబూనిరి. సినిమా, భోజన, ఫలహారాలశాలలపై వ్యాపార పన్ను వేయదలచిరి ఇవన్ని మధ్య తరగతి వారికే గాక సామాన్యపౌరులకుగూడ బాధాకరమైనవే

స్థిరాస్తివిక్రయము విషయమున కూడ పన్ను విధించదలచిరి. 1949 సం॥ లో అమ్మకమువలన వచ్చేధరకు, 1938 సం॥ లో గల ధరకు, తేడాపై 25% పన్ను విధింప సంకల్పించిరి. అసలు ఇది ఎంతవరకు సక్రమము, అక్రమము అనుమాట అటు వుంచినప్పటికీ, అదను తప్పినమీదట దీనిని తలపెట్టిరని చెప్పవలసి యున్నది. అమ్మకము లేమో ఇదివరకే చాలా వరకు అయిపోయినవి. ధరలు నిలిచి యున్నను కొనువారు ఇదివరకువలె లేరు మార్కెట్టులో ధనమాంద్యము ఏర్పడినది ఆ మాట ఎటు లున్నను కేంద్రప్రభుత్వము ఇదివరకే పెట్టుబడి పన్ను వసూలు చేయుచున్నది.

అందువల్ల ఇది అదనపుపన్నుగా తయారవగలదు కనీసము, కనిష్ఠ మొత్తమును నిర్ణయించి, దానికి పన్ను వర్తింపవని చెప్పిన బాగుండెడిది అదీకాక దానివల్ల ఆస్తుల విలువ తగ్గిపోయి, అసలుధరకన్న తగ్గించి, క్రయదస్తావేజులను వ్రాసికొనుట జరుగును. ఇది తాత్కాలికముగ ఒక సంవత్సరము మాత్రమే యుండగలదని చెప్పినప్పటికీ, ఒక పర్యాయము ఆరంభించిన పన్నును, తిరిగి విరమించు కొందురను మాట సందేహము. మొత్తముమీద బడ్జెటును గమనించిన ఉత్సాహము కన్న నిరుత్సాహమే ఎక్కువ జనింపగలదు.

కాగితపు నోట్లు: రాజ్యాంగపరిషత్సభ్యుల కర్తవ్యము

శ్రీ యద్దనపూడి వెంకటరత్నం

ఇవి పేపరు కరెన్సీ, పేపరు మనీ అని రెండు రకాలు బ్యాంకునోట్లు మాత్రము పేపరు కరెన్సీ క్రిందకు వస్తాయి

ఇవిగాక, ప్రామిసరీనోట్లు, సర్క్యులర్ నోట్లు, ఫిడ్యూషియరీనోట్లు, యన్ ఫేస్టు రూపీ నోట్లు, ఇన్‌కన్వర్టిబిల్ కరెన్సీనోట్లు, పోస్టునోట్లు, అని వివిధతరహాలుంటాయి వీటిలో కొన్ని పేపరు కరెన్సీ క్రిందకు వస్తాయి

గవర్నమెంటు బాండ్లు, ఇన్సూర్యెన్సు పాలసీలు, జాయింటుస్టాకు కంపెనీలవలన జారీచేయబడు షేరు సర్టిఫికేట్లు యిత్యాదులు పేపరు మనీ క్రిందకు వస్తాయి

రెండవ ప్రపంచసంగ్రామము ప్రారంభము వరకు, బ్యాంకింగు విధానములలో అగ్రతాంబూలము బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండునదే ప్రపంచమందే బ్యాంకున కున్నంతపలుకుబడి, మరియే యితర బ్యాంకునకున్నూ వుండేదికాదు బంగారమునట్టుకొని వెళ్లిన, గీటు, నాణ్యము, తూకము సరిచూచుకొనేవరకునైనా వ్యవధి పట్టుతుందిగాని, ఈ నోటుమారకమునకు అణుమాత్రమైనా అలస్యము లేకుండేది

బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు చరిత్ర

17 వశతాబ్దమునాటికి అనగా 1640 సంవత్సరము ఆప్రాంతము నాటికి బ్రిటిషుసామ్రాజ్యము అంతగా విస్తరించలేదు అంతఃకలహాలతోను, యిరుగుపొరుగు జాతులతో యుద్ధాలతోను,మునిగి తేలుతూయుండేది ఎప్పుడు చూచినా ఆదాయమునకు మించిన వ్యయమే బొక్కసమెప్పుడూ ఖాళీయే ప్రభుత్వానికి అర్థతృష్ణ మెండైనదంటే ప్రజల ప్రాణమాన విత్తములకు సురక్షితము వుండదన్నమాట అందుచేతనే *I will not be the minister to enforce taxes at the expense of blood and maintain law and order at the expense of the torture of the people* అన్నాడొక విఖ్యాతయశోవిశాలుడగు సచివోత్తముడు అనగా "శాంతి క్రమములను కాపాడుటకొఱకు, ప్రజలను చిత్రహింసకు లోనుగవించి, వారి రక్తమును యింకింపజేసే పన్నుల విధానమును అమలులో పెట్టుటకు నేను మంత్రిగా వుండను" అని దీని అర్థము

It will not be safe to be a minister to enforce taxes at the expense of blood —ప్రజల రక్తమును క్షీణింపజేసే పన్నులను నిర్బంధించి అమలులోనికి తెచ్చే మంత్రాంగపదవి అంతగా క్షేమదాయకమైనది కాదన్నాడింకొక అనుభవశాలి ఆకాలములో ఇంగ్లాండు దేశమునందు, ప్రజలు దాచుకున్న సొమ్ము తిరిగి యివ్వవని అడిగినప్పుడు, పుచ్చుకొన్న వారు, యివ్వక నిరాకరిస్తే, అట్టివారిని నిర్బంధించి, యిప్పించే దాతా వుండేవాడు కాడు అప్పట్లో పీటర్‌సన్ అనే ఒక స్కాట్లండు దేశస్థుడు ప్రజలవద్దనుంచి డబ్బు తీసుకొని, దానిని, కావలసిన వారికి అద్దెకు యిచ్చి వడ్డీ వసూలుచేసుకుంటూ, బ్యాంకింగు వ్యాపారము కొనసాగిస్తూయుండేవాడు మాంట్యాగూ అనే ఇంగ్లాండు దేశస్థుడొకడు యీయన తంతు అంతా చూచాడు ఆయన అడుగుజాడల ననుసరించే తానుకూడా ఒక దుకాణము తెరచాడు దానికి బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండని నామకరణమొనర్చినాడు ఇది జరిగినది 1649 సంవత్సరములో ఆదని దీనికి మూలధనము పౌ 12,00,000 ఇదైనా వాటాలరూపముగా ప్రోగుచేసినదే ఇది జాతీయసంస్థ ప్రభుత్వానికి దీనిపై జోక్యమేమీ లేక ప్రభుత్వపు హామీకూడా వుండేది కాదు చందాదార్లకు ప్రత్యేక సౌకర్యాలు లేవు ప్రతినిధుల అనుమతి లేనిదే, దేశము నేలు రాజునకైనా అప్పు యివ్వకూడదనే నియమమునకు లోబడి వ్యవహరింపబడేది ఇట్టి సంరక్షణ సదుపాయములతో నెలకొల్పబడిన పది దినముల నాటికే, వేలకొలది వాటాదార్లు చేరడం ప్రారంభించారు దీని ప్రాబల్యాన్ని నరికట్టుటకు ప్రతిపక్షులు ప్రచారం సాగించకపోలేదు దాచుకున్నవారి సొమ్ములు సురక్షితమొనరించి, తామిచ్చినవారి సకాలములో నిర్మాల్యములు కాకుండా, దఖలైన సొమ్ములను స్వేచ్ఛారితనముతో జమచేసుకొనట కనుగొనగు సులభములు, యీ సంస్థను నిర్వహించు అధిపతులకు అబ్బినవి ఈ సందర్భములో, అప్పులను ఎగగొట్టుటకు అనువగు చట్టములను నిర్మింపకుతూ వాలపడే ప్రభుత్వము దాపరించినది బదులు పుచ్చుకున్న మొత్తముల నవీలున్నంతవరకు ఎగబెట్టుటకు సదుపాయముల నొడగూర్చు చట్టములు అమలులోనికి రాసాగినవి ఈ సందడిలో ప్రభుత్వము వారు, దేశమునందు చలామణీలో వుండే, వెండి బంగారు నాణెములలోని, నిజలోహమును తగ్గించి, నీచలోహపు మిశ్రమము యొక్క పాళ్లు హెచ్చించి, తూకమున సరిపుచ్చి పూర్వపు విలువకే మారవలెనని శాసించినారు బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు స్థాపనాచార్యుడగు మాంట్యాగుగారికిదే ప్రథమ ప్రయత్నము అయినప్పటికి ఆయన తొట్రుపాటు పడలేదు మొక్కవోని ధైర్యముతోను, ఎత్తుకు పైయెత్తులు వేస్తూ, చాలవరకు అవాంతరాలను దాటుతూ వచ్చాడు నిజలోహపు విలువ తగ్గించినప్పుడు పారిశ్రామిక పదార్థములను కొని నిలువజేస్తూ వచ్చేవాడు నిజలోహపు విలువను హెచ్చించి, యథాప్రకారపు విలువకే మారవలెనని శాసించినప్పుడు, తనవద్ద నిలువవున్న సరకుల నమ్మి, లోహపు పరిమాణము హెచ్చించి హానివృద్ధులను సరిచూచుకొనుచుండేవాడు

ఇట్టి అపూర్వచరిత్రగల ఇంగ్లాండుబ్యాంకు, ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరమువరకు రవి యస్తమించని బ్రిటిషు సామ్రాజ్యమునకు పెట్టని కోటయై ప్రపంచమందలి వివిధసామ్రాజ్యములతో నెరపు వాణిజ్యవ్యాపారములకు మాతృకయై అక్షీణ నిధి నిక్షేపముల కాకరమై, అఖండ లక్ష్మీవైభవోపేతయై విరాజిల్లినది ఇట్టి నిగమమున, లక్ష్మీసామ్రాజ్య వైభవోపేతయగు, యీ సంస్థ, ప్రజాభిప్రాయమునకు తలయొగ్గి, ప్రతినిత్యము తన ఆదాయవ్యయములను కడు జాగరూకతతో సరిపుచ్చుకొనుచు, తన దినచర్యను, ప్రతివారము ప్రజలకు విశదపర్చుచు, జాతీయవిభవమునొక్క రుద్రా నొకదానిని తయారుచేసి, బ్రిటిషుసామ్రాజ్యాధిదేవతయగు ప్రజాప్రతినిధివారి సమక్షమందుంచి వారి అంగీకారమును బడయుచుండెడిది భారతీయులకిట్టి సౌభాగ్యసౌలభ్య మబ్బినప్పుడే, సంపూర్ణ స్వరాజ్యసౌఖ్య మబ్బినదని భావింపనగును

బ్యాంకు నోటు

దీనికి అడిగిన తక్షణం అందులో వుదహరించి రొఖం నగదురూపకముగా ముట్టాలి. బాకీదార్లకు యిస్తే తిరస్కరించకూడదు సర్కారు ఖజానాలలో చెల్లించవలసిన మొత్తముల బదులు వీటిని ధారాళముగా చెల్లింపవచ్చును ఋణస్థుడు ఋణదాతకు, తానివ్వవలసిన మొత్తములకు వీలునిచ్చి, పూర్ణ పరిష్కారము చేసికొనవచ్చుచు ఈ విధానమునకు ఋణదాతయెవ్వనియు అభ్యంతరం పెట్టినా చెల్లదు

ప్రామిసరీనోట్లు

సొమ్మును బాకీలు పుచ్చుకున్నవాడు, తనకు బాకీలిచ్చిన వానిపేర వ్రాసియివ్వబడు వ్రాతమూలము దీనిపైన వ్రాసియిచ్చిన వాని సంతకము వుండాలి దానికి నిర్దిష్టమైన స్టాంపు అతికించాలి అడిగిన తక్షణం అని వుంటే, దానిని ఆన్ డిమాండు ప్రామిసరీనోటు అంటారు కొంత నియమితకాలము యిచ్చే షరతు కూడా వుండవచ్చు తిరిగి యిచ్చుటకు వాగ్దానము చేయుచున్నాను అను షరతు విధిగా వుండాలి నీకుగాని నీ ఆర్డరు పొందిన వానికిగాని అనేది కూడా వుండాలి ఇట్టిది ప్రామిసరినోటు అనిపించుకుంటుంది ఇతరులకు ట్రాన్స్‌ఫర్ చేసేయెడల, ట్రాన్స్‌ఫరు పొందినవాడు వ్రాసియిచ్చిన వారికి తాను ట్రాన్స్‌ఫర్ పొందిన సంగతి తెలియపరచాలి

సర్క్యులర్ నోట్లు

విదేశములకేగ దలచినవారు, పెద్ద పెద్ద మొత్తములను వెంటగొనిపోవుట ప్రమాదహేతువని భావించినప్పుడు, వీటిని వెంటనిడుకొంటారు తాను విదేశమునుండి బయలుదేరుతాడో ఆ దేశమందలి బ్యాంకులలో తనవద్దవున్న రొఖమును చెల్లించి ఆ మొత్తమునకు తుల్యమగు కాగితపు నోట్లను తీసుకుంటాడు వీటికి సర్క్యులర్‌నోట్లని పేరు అట్టి నోట్లను యిష్యూచేసిన బ్యాంకు, విదేశములలోని తన బ్రాంచి ఆఫీసులకు ఒక వుత్తరం కూడా వాటితో యిస్తారు ఆ వుత్తరములో బ్యాంకునోటను జారీచేయుటకు అధికారముగల బ్యాంకరు సంతకము, యీనోట్లను తీసుకున్న వ్యక్తియొక్క సంతకమును నమూనా వుంటుంది ఈనోట్లు కలిగియున్న ఆసామీ ఆదేశము చేరగానే తనవద్దనున్న నోట్లనిచ్చి, తాను చేరిన దేశమునందు చలామణీయందుండు, నాణెములను తీసుకొనేటప్పుడు, తనవద్దవున్న నోట్లతో పాటు వుత్తరముకూడా చూపిస్తాడు ఈవిధానములవల్ల ఒకరినొకరు మోసపుచ్చుటకుగాని, మోసపోవుటకుగాని వీలుండదు విశేషములందు తప్ప, ఆబ్యాంకు ఖాతాదారులగు యితరులవల్ల గుర్తింపబడ నవసరముండదు ఇట్టి వుత్తరమును "లెటర్ ఆఫ్ ఇండికేషన్" అంటారు

ఎన్‌ఫేస్టు రూపీనోట్లు

ప్రభుత్వమునకు ఋణము కావలసివచ్చినప్పుడు యిట్టివ్రాతమూలములు జారీచేయబడుతూ వుంటాయి వీటిని ఇంగ్లాండుదేశములోని సెక్రెటరీ ఆఫ్‌దిస్టేటువారు జారీచేస్తూయుంటారు కొంచెం యించుమించు హుండీలవంటివి అసలు మాత్రం కలకత్తాలోని సర్కారు ఖజానాలో పుచ్చుకొనేయేర్పాటు వడ్డీ, లండన్‌లోని ఖజానావారు యిస్తారు ఇండియాకు పెద్ద పెద్ద మొత్తములు పంపించవలసినవారు వీటిని కొంటూయుంటారు

ఫిడ్యూషియరీ ఇస్యూ

బ్యాంకులో వెండి బంగారు, ముద్దలోహములుగాని ముద్రిత నాణెములుగాని హామీలేకుండా జారీచేయబడు వ్రాతమూలములు డబ్బు నిక్కచ్చి వచ్చినప్పుడు కలిగే తొట్రుపాటులను సర్దుకోవడానికి యిట్టవాటిని ముద్రింపించి చలామణీలో పెట్టుతూయుంటారు వీటిని జారీచేసినవారే, యిందలి మొత్తములకు జవాబుదారీ - ఆస్తి తప్ప నగదు హామీవుండదు వీటివిలువ, అవి జారీచేసిన బ్యాంకులయందు ప్రజలకు వుండే నమ్మకమును బట్టి వుంటుంది

ఇన్‌కన్వర్టబిల్ పేపరు కరెన్సీ

దీనికి కరెన్సీ అనే పేరు వున్నా పేపరు కరెన్సీలో చేరదు పేపరుమనీ కాతా క్రిందకు వస్తుంది దీనిని జారీచేసిన బ్యాంకువారిని, దీని విలువకు సరిపొయ్యేముద్దలోహమునుగాని,ముద్రిత నాణెములను గాని, యివ్వమని నిర్బంధించుటకు అధికారములేదు 1797 లగాయతు 1820 సంవత్సరమువరకు బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు యిట్టి నోట్లను జారిచేసేది ఈ నోట్లను కలిగియున్నవారు, వీటి విలువకు ప్రతిపద్దాగా బంగారమును యివ్వమని కోరకూడదు ప్రభుత్వపు బాధ్యతగల ఋణములను తీర్మానించుట కొరకు యిట్టి నోట్లు తరచు జారిచేయబడుతూ వచ్చేవి కాలక్రమేణ వీటి పరపతి తగ్గిపొయ్యే సూచనలగుపించినవి ఇట్టి నోట్లకు నగదు రాదని ప్రజలకు వాసన కొట్టింది వాటియందు ప్రజల కొకవిధమగు అపభ్రాంతి కలిగింది ఋణదాతలు తమకు రావలసిన బాకీలు వసూలుకాలములో ఈ నోట్లను తీసుకొనుటకు నిరాకరించడం ప్రారంభించారు వర్తకులు, వీటికి సరుకులు ప్రతిపద్దాగా యిచ్చుటకు వెనుకాడుతూయుండేవారు కొంతకాలమునకు వాటిపైన వుదహరింపబడిన విలువకును అవి అమ్ముడయ్యే విలువకును నే విధమగు సంబంధ బాంధవ్యములు వుండేవి కావు ఇదీ ఇన్‌కన్వర్టబిల్ నోట్ల చరిత్ర.

పోస్టు నోట్లు

ఇవికూడా కొంచెం యించుమించు బ్యాంకు నోట వంటివే నోటు పట్టుకొనివచ్చినవానికి సొమ్ము ఇవ్వబడదు ఎవ్వరికి యివ్వబడవలెనని దానిమీద వ్రాయబడివుంటుందో అతడు ఖుద్దున హాజరైతే యిస్తారు ప్రతి నోటుపైనా ఆమొత్తం ఎవ్వరికి యివ్వబడవలెనో ఆవివరము స్పష్టంగా వ్రాయబడి వుండాలి దూరదేశములందుండువారల సౌకర్యము కొఱకివి సృజింపబడ్డాయి

భారతదేశపు కాగితపు నోట్లు

1939, 1840, 1843 సంవత్సరములలో నిర్మింపబడిన శాసనముల రీత్యా, బొంబాయి, బెంగాలు, మద్రాసు ప్రెసిడెన్సీలలో మాత్రము వీటిని చలామణీలో పెట్టుటకు ఈస్టిండియా కంపెనీవారికి, ఇంగ్లాండులోని, వారిపై అధికారి కోర్టు ఆఫ్ డైరెక్టర్లనుమతిచ్చారు అవి ప్రథమములో రాజధాని నగరపు పరిహద్దులు గూడదన్నారు

రాజధాని నగర మనగా, అప్పటిలో కంపెనివారికి, మద్రాసు, బొంబాయి, కలకత్తా నగరములలో మాత్రము గోదాములు వుండేవి తమ దేశమునుండి ఓడలలో వచ్చేసరకులను, యీ గోదాములలోనికి డెలివరీ తీసుకొని, ఆయానగరములకు చేరియుండే దేశాంతర్భాగమందలి, వివిధ గోదాములకు సరకులను సప్లయిచేస్తూ యుండేవారు ఇట్లు సర్దుబాటు చేయుటలో కొన్ని అక్రమాలు జరుగుతూవచ్చినవి ఈ విధమగు చిల్లరతగవులు క్రమక్రమముగా, ముదిరి ప్రబలకక్షలుగా మార్పొదవ జొచ్చినవి ఇవి దినదినప్రవర్ధమానము లగుటవలన, మొదటికే ముప్పువచ్చే సూచనలు పొడసూపినవి ఇంగ్లాండునందలి కంపెనివారి యజమానల కీసంగతు లవగతములైనవి వెంటనే, వారు ఇంగ్లాండునుంచి, ముగ్గురు వర్తక ప్రముఖులను, ప్రతి రేవుపట్టణమునకును, నియోజించి, వారిలో యిద్దరిని సలహాదారులనియు, మూడవవానిని ప్రెసిడెంటు అనియు పేర్కొని, కలకత్తా, బొంబాయి, మద్రాసు పట్టణములకు పంపించినారు తదాది సలహాదార్లతోకూడిన, అధ్యక్షుడు వుండే స్థానమును, ప్రెసిడెన్సీ పట్టణమనియును, ఏ ప్రెసిడెన్సీ పట్టణములోని ముఖ్య గోదామునుండి సరకుల సప్లయికి చేర్చబడిన చిల్లరగోదాములుండే ప్రదేశవ్యాప్తిని, ప్రెసిడెన్సీ అనియును వ్యవహరింపబడుతూ వచ్చినవి కంపెనీవారికి, రాజ్యాధికారము సంక్రమించిన నాటినుండియు, వీటినే రాజధానులని వ్యవహరిస్తూ వచ్చినారు అప్పుడు ప్రెసిడెంటు హోదాలనే దరిమిలాను గవర్నరులంటూ మార్పొదవించినారు ఈ ప్రెసిడెన్సీ గౌరవము, ఒక్క మద్రాసు, బొంబాయి, బంగాళాలకు మాత్రమే సంక్రమింపజేసి, వీటి అధిపతులను గవర్నరులనియును, తదితరములగు ప్రాంతములను ప్రావిన్సులనియును వాటి అధికారులను లెఫ్టినెంటు గవర్నరులనియును పేర్కొంటూవచ్చినారు మద్రాసు బొంబాయి బంగాళా రాజధానులందలి గవర్నరులకుమాత్రము ఇంగ్లాండునందలి తమపై అధికారులతో సరాసరి వుత్తర ప్రత్యుత్తరములకు అధికారము సంక్రమింపజేస్తూ, తదితర పరగణాల అధికారులు తమ

(18-వ పేజీ చూడుడు)

శరత్ బాబు - నవలలు

శ్రీ బసిరెడ్డి ఈశ్వరరెడ్డి,

నేడు శరత్ సాహిత్యం యిండియాభాషల లోనూ విదేశభాషలలోనూ కూడా అనువదింపబడుచున్నది సభ్యసమాజంలో తృణీకరించబడిన మానవునిలో కూడా ఔన్నత్యమున్నదని నిరూపించి పతితులనుకూడా ఆత్మవిశ్వాసంలో పరిపూర్ణులను గావించిన మహనీయుడు శరత్ బాబు శరత్ సాహిత్యమును కొంతైనా ఆస్వాదించని వారు నేటి విద్యార్థులలో బహు అరుదు నేటి సామాన్యప్రజలను అసామాన్య ఘటనలు ఉత్కటశృంగార వర్ణనలే ఆకర్షించునని ఒక అపోహ కానీ యితని సాహిత్యమంతా సామాన్యఘటనాపూరితనే మధ్యవర్గప్రజల జీవితమునే యితడెక్కువగా చిత్రించినాడు సాధారణ విషయములతోనే సకలహృదయములనూ చూరగొన్న ప్రముఖుడీతడు స్త్రీ హృదయాన్ని యింత సమగ్రంగా ఏ ఒకరిద్దరు రచయితలుమాత్రమే చూపించగలిగిరి

కలకత్తా వద్ద ఒక కుగ్రామంలోని బీద పరివారంలో యితని జననం భగల్పూరులో ఒక బంధువుయింట పెరిగినాడు అక్కడే యితడిన్నిరకముల ప్రజలతోనూ అరమరిక లేకుండా కలుస్తూండేవాడు కనుక అందరి హృదయములనూ కూలంకషంగా అర్థం చేసుకున్నాడు యుక్తవయస్సులో ఉద్యోగార్థియై పర్యటన చేయుచూ ఉద్యోగసంపాదనలో అసఫలుడైననూ అనేకదేశ పర్యటనతో మానవ హృదయ వైచిత్ర్యములను బాగా అవగాహన చేసుకున్నాడు దేశద్రిమ్మరియై అనేక ప్రదేశములలో (రంగూన్ మొదలయిన వాటిలో) తాత్కాలికంగా ఉద్యోగనిర్వహణకూడా చేసెను కుశాగ్రబుద్ధి, కల్పనాకౌశలం, పర్యటనానుభవం మొదలగు అనేక గుణములవల్ల యితడచిరకాలంలోనే అద్వితీయనవలాకారుడయ్యెను యితని ప్రథమరచనలు "యమున" మొదలగు పత్రికలలో వెలువడినవి ప్రథమరచనతోనే అసామాన్యయశస్సు నార్జించిన భారతదేశ రచయిత యితడొక్కడే

స్త్రీ శృంగారమునే అత్యంతముగా వర్ణించడం ఆమెయొక్క మాతృత్వగరిమను సేవాభావమునూ మరచిపోవడం తగదని బాపూజీ అనేకసార్లు కవులను హెచ్చరించినాడు తదనుసారముగా శరత్ బాబు సేవామయ స్వభావమునే చిత్రించడము ఆదర్శముగా పెట్టుకున్నాడు అతని సాహిత్యం ప్రచురంగా ఉన్నది అందులో విచిత్రప్రకృతులలో కూడిన అనేక పాత్రలు మనకు కన్పింతురు అతని రచనలన్నిటలోననూ భావావేశంతో నిండిన వ్యక్తిత్వరహితమైనవారే నాయకులుగా కన్పింతురు అతని స్త్రీపాత్రలతిగంభీరలు కరుణాపూరిత హృదయులు హృదయంలో ఉప్పొంగు ప్రేమనుకూడా వారు కర్తవ్యపాలనకోసం హృదయంలోనే అణిచివేయగలిగిన దృఢమనస్సు సంకల్పబలం వారికున్నది కలుషితం చేయబడిన స్త్రీజీవితములో మంగళమయజ్యోత్స్నా ప్రసంతులను వెదజల్లడమే అతని కళయొక్క చరమలక్ష్యం. మానవత్వమే అతనికి ప్రధానం కానీ మానవత్వంలో పరిపూర్ణయైన స్త్రీ పతితురాలైనంతమాత్రమున అతడు తృణీకరించడు. పరపురుషసంసర్గంకల్గిన పతితలు సహృదయులు కావడం. అట్లు లేనివారు కూడా హృదయశూన్యులుగా ఉండడం మనం చూస్తూ ఉన్నాము. నఖశిఖపర్యంతవర్ణనలే కానీ మన కవులు స్త్రీ ఆంతరంగిక గుణములపై ఘంతధ్యాన ముంచరు. అతడు స్త్రీసేవామయ దుఃఖమయ స్వరూపచిత్రణతో మన హృదయములను సహానుభూతితో పరిప్లావితం చేయగలడు. అతని నవలలలో సాధారణముగా చుంబనాలింగనాదులుండవు. యిట్టిక్రియ లసహ్యమైనవని అతడు పత్రికలలో వ్రాసెను.

శ్రీకాంత్ దేవదాస్ చరిత్రహీనులు బడేదీదీ చంద్రనాథ్ పల్లీయులు బ్రాహ్మణపుత్రి మొదలగునవి అతని ప్రముఖనవలలు. ముఖ్యంగా శ్రీకాంత్ చరిత్రహీనులు దేవదాస్‌వల్లనే అతనికి ఎక్కువ ఖ్యాతి లభించినది. శ్రీకాంత్ నాయకుడు దేశద్రిమ్మరి, చంచలుడు, కర్తవ్యరహితుడు కానీ రాజ్యలక్ష్మి ప్రేమ ఆదర్శమైనది పవిత్రమైనది చరిత్రహీనులలోని సావిత్రి కూడా సంఘబహిష్కృతగానే యున్ననూ చివరవరకూ నీతికి కట్టుబడి కామప్రవృత్తులను దూరంగానే ఉంచుదురు రాజ్యలక్ష్మి విధిలేక వేశ్యావృత్తి నవలంబించిననూ తుదివరకూ తన ప్రేమనూ, శీలమునూ నిలుపుకొనును యిక దేవదాస్‌లోని పార్వతి వయస్సుకసహజమైన గంభీరము గలది బాల్యప్రేమను నిర్లక్ష్యం చెయ్యడం యువతీయువకుల మనస్సు గ్రహించకపోయి వివాహం చెయ్యడంవలన మామూలుగా కలిగే విషఫలితములకు లోనై దేవదాస్ భగ్నమనోరథుడై చివరకు మృత్యుముఖకబలమైపోవును అతని ఉజ్జ్వలప్రేమను తత్ఫలితమైన అధోగతిని పార్వతి మాత్రమే గ్రహించగల్గును భగ్నహృదయయైన పార్వతి దేవదాస్ వలెనే కర్తవ్యంనుంచీ చలించదు ఐహికసుఖములేమాత్రం లేకున్ననూ కర్తవ్యంకోసం ముసలి భర్తకు అతని పిల్లలకు సేవ చేస్తూనే ఉంటుంది జీవనపథంలోనుంచీ చలించదు ఆమె హృదయంలోని భగ్నప్రేమను ఎవ్వరికిన్నీ చివరకూ తెలియనివ్వదు అతని నవలలన్నిటిలోనా దేవదాస్ అతి గంభీరమైనది కరుణార్ద్రమైన రచయిత యీ నవలను ఎందుకింత దుఃఖభూయిష్టంగా రచించెనో తెలియదు వివాహకురీతుల ఫలితములను గురించి పాఠకులపై ఘాటైన ప్రభావం కల్గించడమునకే యిట్లు వ్రాసియుండవచ్చును అతని పల్లీయులలో బెంగాల్ పల్లెల పరిస్థితులే చిత్రించబడిననూ తెలుగుపల్లెల తెలుగుకూడా యిట్లే యున్నదనవచ్చును వాస్తవంలో "పల్లీయుల"లో చెప్పినట్లు మనం చేసిన మేలును కూడా కీడుగానే భావించునంతటి పతన స్థితిలో శోచనీయావస్థలో ఉన్నారు పల్లీయులు "పల్లీయులు"లోని కథానాయకుడు రమేశ్ వంటి యువకులనేకులు జన్మిస్తే నే మన పల్లెలలోని కల్మషమును క్షాళితము చేయడానికి వీలగును పల్లీయులలో మన హిందూమతమును శక్తియుడిగి ఛిద్రభరితమై అంధాచారములనే ఆత్మగౌరవంగా భావిస్తూ స్వార్థపరులైన కొందరు పెద్ద నిరంకుశపాలనకు బలియైన సంస్థగా చూపించినాడు శరత్ బాబు పల్లీయులలో చెప్పినట్లు చదువుకొన్న యువకులందరూ పల్లెలను విడవకపోతే పల్లెలింత అధోగతిలో ఉండవు గ్రామోద్ధరణకు ప్రయత్నించువారీ నవలను తప్పక చదువవలెను

మన బాల్యప్రేమయే స్నేహంగా మారి చివరకు రెండు ఆత్మలనూ వారికి తెలియకనే అవిచ్ఛిన్నమైన బంధంతో బంధించివేయును గిరీన్ వంటి గుప్తత్యాగు లెందరో! అకల్మషమైన ప్రేమ విజయమునే పొందగలదు యిదే విషయం పరిణీతలో శేఖర్ లలితల ద్వారా చూపించబడినది యిక "పతివ్రత" అను శరత్ నవల భర్తసౌఖ్యమునైనా పాటించని పతివ్రతలకు చెంప పెట్టువంటిది ప్రతి విషయమునకూ భర్త ననుమానిస్తూ భర్తల సౌఖ్యమునకై లవలేశమైనా తమ మూర్ఖాచారములను విసర్జించని "నిర్మల" వంటి స్త్రీలు పతివ్రతలే గాదు "పతివ్రత" నవలలోవలెనే వారు భర్తమెడకు గుదిబండలు నేడూ ఎందరున్నారో, "నిర్మల"వంటి పతివ్రతమ్మన్యలు?

యిక "బడేదీదీ" కథానాయకుడు ప్రపంచ ఛలఛిద్రముల నెరుగని ఒక గ్రాడ్యుయేట్ జంతువు అతడు ప్రేరేపణలేనిదే యేమీ చేయలేని దీపము వత్తి వంటివాడు అతడు కలకత్తా వెళ్లడం మాధవితో కరుణాపూరితమైన స్నేహమును పొందడం, చివరకు గాయపడి ఆసుపత్రిలో చేరడం, తుదకు వీరిద్దరి విచిత్ర సంయోగం మొదలగు కథాక్రమం యీ నవలలో యితరాసాధ్యమైన అపూర్వపద్ధతిలో చిత్రించబడినది బడేదీదీలో రహస్యాత్మకమైన అస్పష్టమైన ప్రేమ వర్ణించబడినది మాధవికి ఆ అమాయక పట్టభద్రునకూ గల్గిన ప్రేమ ఏవిధమైనదో దాని అనుభవమెట్టిదో చివరకూ అనూహ్యంగానే కన్పించును బడేదీదీలో ఏ సమస్యా లేదు మాధవివిచిత్రప్రేమయే ఒక సమస్య


యింకా బిన్దుర్ ఛేలే రామేర్ సుమతి మొదలగు అతనిరచనలన్నియూ ముఖ్యమైనవే "నిష్కృతి" నవలకథాక్రమం అతి విచిత్రం పెద్దన్న అకర్మణ్యజీవియైన తమ్ముని నెప్పుడూ తిట్టుతూ ఉండును కానీ అతనికి తమ్మునిపైగల అనన్యప్రేమ ఎవ్వరూ గుర్తెరుగరు చిన్న తమ్ముని ద్వేషిస్తూ చెప్పే విషయములుకూడా అతని తలకెక్కవు చివరకతడు తమ్మునకపకారం చేయదలచి పోయి ఉపకారమే చేసివస్తాడు

శరత్ బాబుయొక్క ప్రతిపాత్రయూ మనకు ఒక సమస్యగా కన్పించును భావావేశపూరితులైన అతని పాత్రల భావవైచిత్ర్యము ఆశ్చర్యకరమూ ఆనందదాయకము అగును అతని పాత్రలలోని స్థూలంగా కన్పించువిషయములు గాక వారి సూక్ష్మమానసిక ప్రవర్తనలను నిర్దేశించి చెప్పడమసాధ్యం స్థూలంగా చెప్పవలెనంటే అతని పురుషపాత్రలందరూ ఆత్మస్థైర్యం మనోబలం లేని దుర్బలమానవులు యిందుకపవాద స్వరూపంగా పల్లీయులలోని రమేశ్ వంటి వారులేకపోలేదు యిక స్త్రీపాత్రలనేక విధములుగా ఉన్నారు వారిలో అన్నదా దీదీ సురబాలవంటి ఉత్తమమైన పతివ్రతలూ సావిత్రి రాజ్యలక్ష్మివంటి సంఘములో పతితలైననూ నీతికిన్నీ ధర్మమునకున్నూ కట్టుబడిన దృఢమనస్కలుగా ఉన్నారు యింకా కర్తవ్యపరాయణయైన పార్వతివంటి సంయతమనస్కలూ స్త్రీస్వాతంత్ర్యాడంబరంతో వ్యర్థమైన గర్వంతో శృంగభంగం పొందే, "యిందుమతి" వంటి స్వాతంత్ర్యప్రియలూ నిర్మలవంటి దెక్కుమాలిన పతివ్రతలూ ఉన్నారు. సంక్షేపంగా చెప్పవలెనంటే స్త్రీని పతితగానూ గర్వితగానూ అనేకవిధములుగా చూపించినాడు కానీ అన్నిటిలోనా సేవాభావం ఆత్మోత్సర్గమే అతని లక్ష్యం దీనిలో అతడు చాలావరకూ సాఫల్యం నొందినాడు

యిక అతని రచనాక్రమం కూడా ప్రత్యేకమైనది అనేక రచయితలవలెనే అతడు తన భావములను స్వయంగా తెల్పడు పాత్రలద్వారా చెప్పిస్తాడు ఎప్పటికిన్నీ పాత్రల శరీరసౌందర్యవర్ణన అతడుచేయడు శృంగారక్రీడావిలాసములు అతనిరచనలలో లేవు బాహ్యసంఘర్షణలకంటే ఆంతరికమానసికసంఘర్షణలకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చును, గృహదాహంలోని అచల" మానసిక సంఘర్షణ గమనించినవారి కిది సుపరిచితమే షేక్స్పియర్ పాత్రలకంటే అచలమనస్సంఘర్షణ ఉత్తమముగా ఉన్నదని నా భావన గృహదాహంవంటి మానసికసంఘర్షణాయుతములైన పుస్తకము లరుదు ఉక్తివైచిత్ర్యం అనవసరకథావిస్తరణ అతని రచనల్లో లేదు నియమబద్ధమైన భావావేశం అతని రచనల్లో ఎక్కువ ప్రసంగవశంలో అతడనేక సమస్యలను నిరూపించే అన్యాయాత్యాచారదురాచారముల నతడు ఖండించును కానీ రచననంతా సమస్యాత్మకంచేసి రచన విలువను తాత్కాలికం చేయలేదు

స్వాభావిక ఘటనలద్వారా సామాన్య విషయములద్వారానే ప్రకృతివర్ణన బాహ్యసౌందర్యవర్ణనాభావం స్త్రీ ఉత్కర్ష మొదలగు అనేక విషయము లతని సాహిత్యమునకు ప్రత్యేకతను తెచ్చిపెట్టినవి అతని రచనల్లో పేదల నిస్సహాయ స్థితిగతులంతెగా వర్ణింపబడకున్ననూ "మహేశుడు, పల్లీయులు" వంటి రచనలు పేదవారిపై అతని ప్రేమను నిరూపిస్తున్నవి మానవుని మనఃప్రవృత్తులను గాఢముగా భావగర్భితముగా చిత్రించడములో అతడద్వితీయుడు తన కలం ద్వారానే వేలకొలది సంస్కారములు చేయనంత మానవహృదయ సంస్కారమునకతడు చేసినాడు తన అనుభవజన్యజ్ఞానమును సహజప్రతిభను సాహిత్యంలో పూర్తిగా వినియోగించి కృతకృత్యుడైనాడు అతడు తనప్రతిభను నవలాక్షేత్రంలోనే పూర్తిగా వినియోగించక బహుముఖంగా ప్రసరింపజేసియున్నట్లయిన యింత అద్వితీయ యశస్సును సంపాదించియుండడు. యీ విషయంలో తెలుగు రచయిత లతనితో గుణపాఠం నేర్చుకొనవలెను

చిరసత్యం చిరనూతనమై సకల మానవుల నేకసూత్రములో బంధించు ప్రవృత్తులు అతని రచనల్లో పరిపూర్ణముగా నున్నవి. తన భావజాలము ననుసరించి రచన లరచించెనేగానీ "ప్రేమచంద్" మొదలగు వారివలెనే పాఠకుల ననుసరించి వ్రాయలేదు పాఠకుల మనస్తత్వమును గ్రహించి వ్రాయునట్టి ప్రేమచంద్ మొదలగు వారికంటే శరత్ రచనలు ఆకర్షణీయమైనవి భావుకత్వమునకే ప్రాధాన్యమివ్వడము వలన శరత్ బాబు రచనలెన్నిసార్లు చదివిననూ తనివి తీరదు విశ్వమానవకల్యాణం ముఖ్యంగా భారత సౌభాగ్యమునే అతడెల్లప్పుడూ కోరును కనుకనే దుఃఖమూ దుఃఖాంతమూ అతనికి సరిపడవు దేవదాస్ వంటి ఒకటి రెండు నవలలను మినహాయిస్తే అతని రచనలన్నీ సుఖాంతములే. అతని రచనలన్నీ ప్రాంతీయమైన బెంగాలీలోనే ఉన్ననూ సమస్త భారత ప్రాంతీయభాషలతో, అనువాద రూపంతో మరి యితర విధంగానూ ఉత్తమ సాహిత్య రచనకు ప్రజల సురుచిని పెంపొందించడమునకు మార్గదర్శకమైనవి. అతని రచనా క్షేత్రమే విస్తృతం. అనువాదములను కూడా కలిపినటయిన అంత విశాలసాహిత్యమును సృష్టించినవారు భారతదేశములో ఒకరో యిద్దరో ఉండవచ్చును. "గగనం గగనాకారం సాగరః సాగరోపమః" అన్నట్లు నవలాక్షేత్రంలో అతని కతడే సాటి యనుటలో అతిశయోక్తి లేదు.



గతనెల 18-2-49 తేదీన స్థానిక శాఖా మంత్రి గౌ. శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు బెజవాడ మెటల్ అండ్ స్టీల్ యిండస్ట్రీస్ లిమిటెడ్‌వారి ఫ్యాక్టరీలో తయారైన గృహోపకరణముల తిలకించు సందర్భమున తీసిన ఛాయాచిత్రం.

దాక్షిణాత్యులు తమ పూర్వ

సర్దార్ వల్ల

(మద్రాసు పౌరసభ

"దీర్ఘ పోరాటానంతరం దేశం ఇప్పుడు స్వాతంత్ర్యాన్ని పొందింది. కాని మనం వాంఛించిన మాదిరి స్వాతంత్ర్యం కాదు అది దేశమును దాస్యంనుండి విముక్తిచేసిన మహాత్ముడు ఆశించినట్టి స్వాతంత్ర్యము కాదు. మన విముక్తికి కారణభూతుడైన మహాత్ముని మన తెలివితక్కువవల్ల కోల్పోయినామని, సిగ్గుచేటే అయినప్పటికీ ఒప్పుకోవాలి ఆయన గతించిన అనంతరం మనం తప స్సాచరించి, ఆయన మనకు సంపాదించిపెట్టి వెళ్ళిన స్వాతంత్ర్యానికి మనం అర్హులమని ఋజువుచేసుకోవడానికి శాయశక్తులా ప్రయత్నించాలి

"బలీయమైన భారతదేశ నిర్మాణానికి ప్రధాన ప్రథమ అవసరం ఐక్యత, శాంతి దేశంలో ఐక్యత మృగ్యమైతే మనదేశం దిగువదారి పట్టి అధఃపాతాళానికి పోతుంది కనుక మనం ముందు మనలో మనకున్న విభేదాలన్నింటినీ సర్దుబాటు చేసుకొని, దేశంలో సామరస్యం, సఖ్యత, శాంతి ఏర్పడులాగు ప్రవర్తించుకోవాలి ఉన్నంత కాలము కేవలము బలప్రయోగమువల్ల ప్రభుత్వము దేశములో శాంతిని కాపాడాలని మీరు ఆశింప వీలుగాదు శాశ్వతంగా మన దేశములో ప్రభుత్వము నిర్బంధవిధానాన్నే అమలు జరుపవలసివస్తే అది మహాదుర్దినం కాగలదు. మహా క్లిష్టకాలంలో ఉన్నాం ఎన్నెన్ని కష్టాలో పడి మనము సంపాదించిన స్వాతంత్ర్యం, ఏకమై దేశాన్ని స్థిరపరచడమే మన ప్రస్తుత విధి అని మనము గుర్తింపకపోతే, శూన్యమై ఎవరికీ ప్రయోజనము లేకుండా పోగలదనే విషయాన్ని మనయువకులు ఓర్మి లేక, గ్రహింపలేకుండా ఉన్నారు మన స్వాతంత్ర్య ప్రథమపాఠాన్నే మనం విస్మరించినందువలనే మన నాయకుణ్ణి కోల్పోయినాము ఆయన వెళ్లిపోయిన తరువాతకూడా సంఘీభావమే బలం అనే సత్యాన్ని మనము గమనించకపోతే, విధి బలీయమై మనకు శని పడుతుంది ఈ గుణపాఠాన్ని దేశము నేర్చుకున్నదనే విశ్వసిస్తున్నాను, ఆశిస్తున్నాను

"ఐక్యతను సాధించడానికి మన మతం ఏమిటో, మనం ఏకులస్థులమో, ఏ తెగకు చెందినవారమో అనే విషయాన్ని మరచి పోవాలి మనము యావన్మందీ భారతీయులము అనీ, మనము అందరము ఒక్కటే, సమానులము అనీ విశ్వసించాలి అందరికీ సమానావకాశాలు, సమానహక్కులు, సరిసమాన బాధ్యతలూ ఉండాలి స్వతంత్రదేశములో మనిషి మనిషికీ మధ్య తారతమ్యం ఉండరాదు అలా చెప్పడం మంచిదే; సులభమే కాని దాన్ని ఆచరణలో పెట్టడం చాలా కష్టం కనుకనే మనము సర్వకాల సర్వావస్థలయందూ ఆ లక్ష్యసిద్ధికి నిర్విరామంగా కృషిచేయాలి దేశములో శాంతి, క్రమబద్ధమైన జీవితవిధానము ఏర్పడేవరకూ, కనీసం కొన్నాళ్లపాటైనా మన కాళ్లమీద మనం నిలబడ కలిగేవరకూ మన లక్ష్యాన్ని సాధించడానికి మనం ప్రభుత్వాన్ని బెదరించగలం అనే సంగతిని మర్చిపోవాలి తమ ఇష్టప్రకారం వ్యవహారాలు జరగాలనే మురాలు అనుదినం, ప్రభుత్వాన్ని సవాలుచేస్తూ ఉంటే మనం ఏమీ చేయలేం. వారి ఆలోచనాధోరణిని బట్టి, వారి సిద్ధాంతాలను బట్టి వారు కోరేది చాలా మంచిదే అయిఉండవచ్చు కాని గాంధిజీ ఆగమనంతో ఈ దేశంలో ఒక కొత్త కార్యవిధానం ఏర్పడింది. మనం లక్షించినదాన్ని శాంతియుతపద్ధతుల ద్వారా, సత్యాహింసలద్వారా సాధించాలని ఆయన మనకు ప్రబోధించారు

"ప్రజలు ఇప్పుడు అప్పుడు ప్రభుత్వాన్ని సవాలుచేయనారంభిస్తే ఆ ప్రభుత్వాన్ని పదభ్రష్టం చేయడానికి, లేక పడదోయడానికి బలప్రయోగంద్వారా తమ ఆశలను సఫలీకృతం చేసుకోవడానికి ప్రయత్నిస్తే ప్రభుత్వం ఏ పనీ చేయలేదు అరాచకాన్నీ, సంక్షోభాన్నీ ప్రజ్వలింపచేసే శక్తులు దేశంలో తలెత్తుతూ ఉంటం మనం చూచాం. వీరి ప్రయత్నాలవల్ల దేశం ముక్కలవుతుంది. కాని బలిష్ఠం కాదు. రాష్ట్రీయ స్వయంసేవకసంఘంతో ప్రభుత్వం ఎలా వ్యవహరించిందీ మీకు తెలుసును వారందరూ మన వాళ్లే దేశంలో హిందూరాజ్యాన్ని స్థాపించాలంటారు బలవంతంగానైనాసరే హిందూ సంస్కృతిని అందరినెత్తినా రుద్దాలంటారు ఏ ప్రభుత్వమైనా ఇలాంటివాటిని సహించదు కారణం - అవిభక్త దేశంలో ఎందరు ముస్లింలున్నారో ఇక్కడ అంతమంది ముస్లింలున్నారు బలాన్ని ఉపయోగించి వారిని దేశంనుండి మనం వెళ్లగొట్టబోవడంలేదు విభజన, తదనంతరం ఎన్ని దుస్సంఘటనలు జరిగినప్పటికి మనం ఆ మాదిరిగా వారిని వెళ్లగొట్టడానికి ప్రయత్నించిన, అట్టి ప్రయత్నం ఆరంభమైనరోజు మహాదుర్దినం కాగలదని చెప్పాలి అలాంటి మనస్తత్వాన్ని మనం మార్చుకోవాలి వారు ఇక్కడే ఉండిపోతున్నారని మనం గ్రహించాలి ఇది తమ దేశం, ఇది తమ స్వగృహం అని వారు భావించుకోకలిగేటట్లు చేయవలసిన విధి, బాధ్యత మనదై ఉంది తాము భారత పౌరులమని తెలుసుకొని పౌరధర్మాన్ని, బాధ్యతలను నిర్వర్తించవలసిన విధి వారిది

"విభజన గతచరిత్ర అని, అది నిలబడిపోయిందనీ ఉభయులూ గుర్తించాలి విడిపోయినవారు తిరిగి చేరరాకపోవడం ఇద్దరికీ మంచిదనే నాగట్టి నమ్మకం (హర్షధ్వనులు) కారణం ఏమైనప్పటికీ ఈ పునఃసంధానం నిరంతర కలహాలకూ, కష్టాలకూ కారణమౌతుంది ఈ దేశాన్ని రెండు వందల సంవత్సరాలపాటు పరిపాలించిన ప్రభుత్వం తన సౌకర్యానికి పరిపాలన సులభంగా జరిగిపోవడానికీ, ఈ ఉభయులూ నానాటికీ ఒకరికొకరు దూరం అవుతూ ఉండగల పరిస్థితులను కల్పించారు. ఎన్ని ఇక్కట్లున్నా, ఎన్ని అనర్థాలున్నా మనం విభజనకు అంగీకరించడం మంచిదే అయింది విభజనకు సమ్మతించామే అని నేను ఎన్నడూ పశ్చాత్తాపం చెందలేదు ఒక సంవత్సరంపాటు అందరం కలిసి పరిపాలన సాగించాం జాయింటు పరిపాలన అనుభవం అయింది నిజముగా చెప్తున్నాను మనం విభజనను అంగీకరించక పోయి ఉన్నట్లయితే ఘోరాపరాధం చేసినవారం అయ్యేవాళ్ళం భారతదేశం అప్పుడు రెండుగాగాక, అనేక ముక్కలుగా చక్కలయ్యేది కనకనే కొందరు ఏమి చెప్పినప్పటికీ దేశం మంచికే మనం విభజనకు అంగీకరించాం అని నావిశ్వాసం ఆ విశ్వాసం ఇప్పటికీ అచంచలంగానే ఉన్నది

"విభజన జరిగింది అయితే ఆ విభజనతోపాటు ఒక బ్రహ్మాండమైన సమస్య ఉత్పన్నమైంది మా సమ్మతిపై దేశాన్ని విభజించిన వారికి మనస్సులో ఏమేమో ఉంది దేశం రెండుగా విభాగం కావటంతో విభజన పూర్తి అయినట్లు కాదనుకున్నారు విభజన అయిన వెంటనే తమ నాటకం ప్రారంభించారు భారత సంస్థానాల్లో దాదాపు సగం సంస్థానాలు కథియవాడ్‌లో ఉన్నవి అట్టి కథియవాడ్ నట్టనడుమను ఉంది జునాఘడ్ సంస్థానం ఆ సంస్థానాన్ని పట్టుకొని పాకిస్థాన్‌కు దఖలు పత్రం వ్రాయించారు భారతదేశాన్ని విభజించడానికి తిరిగి ప్రయత్నాలు జరుగుతున్నవనడానికిదే మొదటిసూచన రానున్న ప్రమాదం తెలిసినది వీరి ఆట గ్రహించాం అదృష్టవశాత్తు సకాలంలో మేలుకున్నాం ఈ ఆట ప్రారంభించిన వారు మనం నిద్రాణమై లేమని తెలుసుకున్నారు (నవ్వు)

"దాదాపు అదే సమయంలో కాశ్మీరు కల్లోలం ప్రారంభమైంది చాలా చిక్కులు, ఎన్నో ప్రతిబంధకాలూ ఉన్నప్పటికీ ప్రభుత్వం అక్కడకూడా పరిస్థితి చెయిదాటి పోనీలేదు వెంటనే అతి శీఘ్రముగా పరిస్థితిని అదుపులోకి తెచ్చింది మనం మన సేనలను అక్కడికి పంపి మన ప్రతిష్ఠను ఇనుమడింప చేసుకున్నాం అని చెప్పగలను పూర్తిగా జాతీయం అయిన మన సేన శక్తి సామర్థ్యములను నిరూపించుకొన్నది (హర్షధ్వనులు) దేశ విభజన, సైనిక విభజన, దేశం స్వాతంత్ర్యం కావడం జరిగిన ఉత్తర క్షణంలో, పూర్తిగా భారతీయ సేనానులక్రింద ఉన్న మన సైన్య[illegible]విశిష్టవ్యూహరచన, ధైర్యసాహసాలు, సంఘటితపరచడంలో అసమాన సామర్థ్యం ప్రదర్శించి భారత సైన్యం ప్రపంచంలో మరే దేశపు సైన్యానికి తీసిపోదని నిరూపించింది (హర్షధ్వనులు) వాస్తవంగా అది చాలా గొప్పవిషయం

"మీకు నిద్రాహారాలు లేకుండా చేసినవాడు మీ ప్రక్కనే ఉన్నాడు (నవ్వు) మీ ప్రధానికి మీ రాష్ట్ర కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులకూ మేము దక్షిణాదిని అలక్ష్యంచేస్తున్నామనీ, మహా ప్రశస్త్యానికి ప్రయాణం కడుతున్నామనీ మాపై ఆగ్రహం కలిగింది మా ఇబ్బందులు మా పథకాలు వారికి అంతగా తెలియవు ఆ పథకాలను బట్టబయలు చేయడానికి వీలులేదు హైదరాబాద్‌పై దాడి జరిగినా, హైదరాబాద్ దాడి చేసినా ఏం జరిగిందో మీ అందరికీ తెలుసు (నవ్వు) మేము పని ప్రారంభించినపుడు, దేశంలో ఏమూలా అలాంటిఅల్లరి జరుగకుండా మంచి బందోబస్తు చేయవలసి ఉందని మీ రెరుగుదురు ఇప్పుడు ఫలితాన్నిబట్టి, మేం ముందు చెప్పినదంతా యథార్థమైందని మీ రెరుగుదురు. "మీరు కొంచెం ఓపికపట్టండి(?), కొంచెం ఆగండి రక్తస్రవంతి లేకుండా, అథవా తప్పనిసరి అయితే సాధ్యమైనంత తక్కువ రక్తపాతంతో ఈ శస్త్రచికిత్స చేయడాన్ని మీరే చూడగలరు" అని మేం చెప్పాం అదే జరిగింది (హర్షధ్వనులు) స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదిలో మేం చూపకలిగిందదే కనుక మీరు మమ్మల్ని భ్రమింపచేయకండి మిమ్మల్ని దగా చేయం మమ్మల్ని నమ్మండి"

కార్మికసమస్యలు, సమ్మెలు గురించి సర్దార్ పటేల్ చాలా దీర్ఘంగా మాట్లాడారు

"కార్మికులు బాధల పాలు కావాలనిగాని, తిండిలేక మాడాలనిగాని మాలో ఎవ్వరూ కోరడం లేదు మీ రక్తాన్ని పీల్చడానికి, మిమ్మల్ని వ్యథపెట్టడానికి మేం పరాయిదేశాల వారల గాదు కొందరు మమ్మల్ని ధనికుల ఏజంట్లని అంటున్నారు గాంధిమహాత్మునివద్ద నేను ఒక్క పాఠం నేర్చుకున్నాను ప్రజాసేవకుడైనవాడెవ్వడూ సముచితస్థానం పొందాలంటే సెంటుపొలంగాని, దమ్మిడీ ఆస్తిగాని ఉంచుకోరాదన్నదే ఆ పాఠం ఇదివరకు చెప్పాను తిరిగి ఇప్పుడు చెప్తున్నాను నేను ఆ ప్రకారంగానే చేశాను ఏ సోషలిస్టు అయినా సరే, ఏ కమ్యూనిస్టు అయినా సరే నాతో ఈ ఆటకు దిగితే నేను అందుకు తయారుగా ఉన్నానుఅని సవాల్ చేసి చెప్తున్నాను (నవ్వు)



ప్రధాని రామస్వామిరెడ్డిగారు పటేల్‌కు స్వాగత మిస్తున్నారు.

ప్రతిష్ఠను నిలుపుకోవాలి

భాయ్ పటేల్

ఉపన్యాస సారాంశము)

ఇంతకూ వాళ్ళతో నాకు పేచీ ఏమంటే వారి దౌర్జన్యపద్ధతులమీదనే గాంధీజీ ఆదేశాల్లో రెండవ అంశాన్ని వదలి వారు దౌర్జన్య పద్ధతులను అవలంబిస్తున్నారు మనలో విధ్వంసక చర్యలు కూడదు ఒకరిపై ఒకరు భయోత్పాతక చర్యలు చేయరాదు పరాయి ప్రభుత్వం ఉన్నపుడు ప్రచ్ఛన్నంగాగాని, ప్రత్యక్షంగా గాని అలాంటి చర్యలు జరిపినపుడు సహించి ఊరకున్నాం ఆనాడు అలా చేసినందుకు ఇప్పుడు అనుభవిస్తున్నాం పాపాన్ని ఒకసారి సహిస్తే అది క్రమంగా పెరిగిపోతుంది అదే హైదరాబాద్‌లో చూస్తున్నాం అక్కడ క్మ్యూనిస్టులు కల్లోలాన్ని ఎందుకు ప్రోత్సహిస్తున్నారు? వారు అక్కడ ఎలా పెరిగి వృద్ధిపొందారు? గతంలో హైదరాబాద్ ప్రభుత్వం తన భద్రతకోసరం, తన రక్షణ నిమిత్తం ఆ ఉపద్రవాన్ని అలా పెరగనిచ్చింది దాన్ని ఆ స్థితిలో అణచివేయడానికి అప్పట్లో మనకు అక్కడ అధికారం లేదు రెండుమూడు మాసాల్లో మన సోదరులైన కాంగ్రెసువాదులు దాదాపు రెండువందలమంది అతి క్రూరంగా హత్య చేయబడినారు అది స్వాతంత్ర్యానికి చిహ్నమా? ఈ ముప్పను ఆ ప్రాంతంనుండి తరిమివేస్తే ఎక్కడికి వెళుతుంది? మీ సరిహద్దులను దాటివచ్చి మమ్మల్ని వేధించుకు తినదా? దీన్నిగురించి మనం ఏం చేయాలి? వారు మాలో ఎవ్వరిమాటలనూ వినరు కనుక నా విజ్ఞాపన నిష్ప్రయోజనమే కావచ్చును కిందటి దఫా నేను జెయిలునుండి బయటికి రాగానే కమ్యూనిస్టులకు ఒక్కటే చెప్పాను దౌర్జన్యపద్ధతులను వదులుకోండి పరాయిదేశాల ప్రకారం ప్రవర్తించడం మానండి మిమ్మల్నందర్నీ కాంగ్రెసులో చేర్చుకుంటాం గతాన్ని మరిచిపోదాం ఇప్పటికీ నేను ఆ మాటమీదనే నిలబడి ఉన్నాను. కాని వారి విధానం, వారి మతం దౌర్జన్యమైతే, ఎన్నికల్లో వారు మమ్మల్ని ఓడించలేరు ప్రజలను, మనలనీ వేరుచేయలేరు కనుక, దౌర్జన్యచర్యలద్వారానే వారు తమ లక్ష్యాన్ని సాధింపదలిస్తే ప్రేమాస్పదులైన ఈ మన యువతీ యువకులను కారాగారబద్ధుల్ని చేయడమో, ప్రచ్ఛన్నంగా బ్రతుకవలసిన దుస్థితులను కల్పించడమో చేయవలసిన దుస్థితి ఏర్పడుతుంది

"రాష్ట్రీయ స్వయంసేవక సంఘంవారికీ ఇదే చెప్పితిని భారత రాజ్యాంగంయెడల భక్తికలిగి ప్రవర్తించండి భారత పతకను గౌరవించండి అని ఆర్ ఎస్ ఎస్ వారికి చెప్పాను రహస్య పద్ధతుల్ని వదలి నిబంధనావళిని ప్రకటించి బహిరంగంగానే వ్యవహరించామని చెప్పారు వారి మాటలను నమ్మవచ్చునని ఋజువు చేయమన్నాను ఒకటి చెప్పి ఒకటి చేయడమనేది ఫలం కాదు నిప్పుతో చెలగాట మాడడం మానమని, ఇంటికి నిప్పుపెట్టడం మానుకోమని వారికి చెప్పుతున్నాను మన ఇరుగుపొరుగు దేశాల్లో జరుగుతున్న వివాదసంఘటనలను చూడండి అవి ఇక్కడ జరగాలని మనం వాంఛించడం లేదు మన పిల్లలు ఇలాంటి అకృత్యాలకు గడంగేటట్లు చేయడం మహాపరాధం ఈ విషయాలన్నీ నేను ఆర్ ఎస్ ఎస్ వారికీ, కమ్యూనిస్టులకూ చెప్పాను"

సిక్కుల శాసనధిక్కార ఉద్యమాన్నిగురించి సర్దార్ పటేల్ ఇలా చెప్పారు.

"సిక్కు మంత్రులు కొందరు మమ్మల్ని బెదిరిస్తున్నారు ప్రభుత్వాన్ని సవాలుచేస్తున్నారు భారతదేశంలో రాజ్యాంగచట్టం రక్షా కృపాణముల ధరించడానికి హక్కును పొందింది ఒక్క సిక్కు తెగే బలప్రయోగంవల్ల ప్రభుత్వాన్నీ, తదితరులను బెదిరించమని చట్టం వీరికి ఈ హక్కు ఇవ్వలేదు తాము ఔరంగజేబుకే లొంగలేదనీ, ఇప్పుడు లొంగపోవడంలేదనీ ఆ తెగకు చెందినవారెవరైనా సరే - అతను ఎంత పెద్దవాడైనాసరే, ఔరంగజేబుకాలం గతించిందనీ, ఇది భారత ప్రజల యుగం అనీ ఇప్పుడందరూ సమానమేననీ అట్టి వారికి జ్ఞాపకం చేయవలసిన విధి ప్రభుత్వానిదైయున్నది ప్రజామోదం గల ప్రభుత్వాన్ని బెదిరించడానికి ఎవ్వరూ ప్రయత్నించరాదు ప్రజలను తన వెంట తీసుకొనిపోకల్గినవారెవరికైనా యీ ప్రభుత్వ యంత్రాన్ని అప్పగించడానికి మేము సిద్ధంగా ఉన్నాం మేం ప్రజలకు ఎన్నడూ ద్రోహం చేయం కాని ఆ జాతి నాయకుని అరెస్టుచేయవలసిన అగత్యం ఏర్పడడం దురదృష్టమే"

రైల్వే కార్మికుల సమస్యను గురించి ఉపప్రధాని ఇలా అన్నారు

"సమ్మె చేస్తామని రైల్వే పనివారు బెదిరించారు ఈ పరిస్థితుల్లో రైల్వే సమ్మె ఫలితాలు ఎలా ఉండబోతవో ప్రతివారూ గ్రహించాలి ఒకసారి దేశంమీద వదిలిన తరువాత, తిరిగి అదుపులోకి తీసుకురాలేని శక్తులను రైల్వే కార్మికసంఘ నాయకులు దేశంమీద వదిలిపెట్టరాదు ఆపత్కాలంలో ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడం తమ విధి అని రైల్వే కార్మికులూ గ్రహించాలి దౌర్జన్య విధ్వంసక చర్యలను కొనసాగించేవారిపైనా, ప్రోత్సహించేవారిపైనా రాష్ట్రప్రభుత్వాలు చర్య తీసుకోవల్సి ఉంది ఇది తప్పు విధానం అని కొందరు విమర్శించారు అయితే సరియైన విధానం ఏది? నిప్పుమీద నీళ్లు పోయడమా? లేక కిరసనాయిలుగాని, పెట్రోలుగాని పోయడమా? (నవ్వు)

"మేము గురుతర బాధ్యతను, తలకుమించిన భారాన్ని మోస్తున్నామని భారత ప్రజ యావన్మందికీ తెలుసును ప్రజలు నిజంగా ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలంటే ఎన్నికలుజరుపుదాం ఎక్కడైనా సరే ఈ సవాల్‌ను అంగీకరించడానికి నేను సిద్ధంగా ఉన్నాను "ప్రజలు మీమాట వినేటట్లు చేయగల్గితే మీకు నాఆశీర్వాదాలివే" అని నేను విమర్శకులకు చెప్తున్నాను కాని భారతదేశం పరదేశాల మార్గాన్ని గాంధి ప్రబోధించిన, దేశీయమైన మార్గాన్ని గాక భిన్నమైన మార్గాన్ని అనుసరింపదు"

హైదరాబాదు కాంగ్రెసు వ్యవహారాలను గురించి మాట్లాడుతూ సర్దార్ పటేల్ ఇలా అన్నారు "సంస్థానంలోని కొద్దిమంది కృష్ణా జిల్లా ప్రజలను, ఆ చుట్టుపక్కల ఉన్నవార్ని ఎలా భయభ్రాంతులను చేయకలుగుచున్నారో కాంగ్రెస్ వాదులు పరిశీలించాలి ఇందులో కాంగ్రెసు వారి తప్పుకూడా కొంత ఉన్నదనే నా అభిప్రాయంతో మీరు ఏకీభవించరా? వారు ఐకమత్యంతో ఉన్నారా? వారిలో వారెందుకు అలా కీచులాడుకుంటున్నారు? వారి బాధ్యతను వారు ఎందుకు గ్రహించలేదు ఇది వర్లో వారు దేనికోసరం అంతంత త్యాగాలు చేశారు? వ్వారు, ఈ విషయాలన్నీ విచారించుకోవాలి దక్షిణ భారతం తన సత్కీర్తిని గొప్ప ప్రతిష్ఠను కోల్పోకుండా చూచుకోవాలి మనం ఎటు పోతున్నామో ఒక్క నిమిషం విచారించుకోండి ఎల్లకాలం మమ్మల్ని పోలీసులనే ఉపయోగించమనా మీ అభిప్రాయం? అందుకేనా మనం స్వాతంత్ర్యాన్ని పొందింది?

"నాహృదయాంతరాళాల్లో ఏ మున్నదో మీకు నివేదించడానికే నే నీ నగరంవచ్చాను హైదరాబాద్‌లో పరిస్థితులు కుదుటబడేటట్లు చేయడానికి అక్కడికి పోతున్నాను హైదరాబాద్ ఎలాంటి పరిస్థితులనుండి బయటపడింది, అనంతరం అక్కడ కాంగ్రెసు వాదులు తమ బాధ్యతలను ఎలా నిర్వర్తిస్తున్నదీ మీరు చూస్తునే ఉన్నారు అతి కష్టంమీద హైదరాబాదులో శాంతిని కాపాడకలుగుతున్నాం. సంస్థానాన్ని అలా పట్టుకురాకలుగుతున్నాం అది అక్కడి కాంగ్రెసు వాదులు చేయవలసిన పనా? మేం చేయవలసిన పనా? అయినా అక్కడి కాంగ్రెస్ వర్గాలు రెండూ తమవిభేదాలనుపరిష్కరించుకోలేకుండ ఉన్నట్లు ఇంచుమించు ప్రతిరోజూ పత్రికల్లో మీరు చదువుతూనే ఉన్నారు వాళ్ల విభేదాలేమిటికి? నాకు బోధపడడంలేదు (నవ్వు) వారు నిజాం సంస్థానాన్ని ఆక్రమించబోతున్నారా? (నవ్వు) లేక వారు సంస్థానప్రజలకు సేవచేయనున్నారా? వారు నిజంగా ప్రజాసేవ చేయ తల్చుకుంటే వారిలో ఈ విభేదాలేమిటో నేను అర్థం చెసుకోలేకుండా ఉన్నాను వాట్ని ఊహించలేకుండా ఉన్నాను"

రాష్ట్రప్రజల నుద్దేశించి సర్దార్ పటేల్ ఈ విధంగా ఉద్బోధించాడు "ఈ రాష్ట్ర ప్రజలు సరియైన దారిన నడవడం లేదని, వారు ఆ విషయాన్ని గ్రహించేటట్లు చేయాలని నేను కొంతకాలంగా భావిస్తున్నాను హైదరాబాద్ వెళుతున్నాగదా చెన్నపట్నంకూడా వెళ్లి ఆ విధంగా ఎంతకాలంగానో ఉన్న ఆహ్వానాన్ని అంగీకరించి ఈ విషయం చెప్పి పోదామనుకున్నాను భారతదేశానికి ఇదివరలో మార్గదర్శకమైంది, వెనకటి ప్రతిష్ఠను దక్షిణాది కోల్పోతుందని చెప్పడానికి నా కాలేటే అంత సంతోషంగా లేదు దేశ నాయకత్వాన్ని తిరిగి వహించడానికి అవసరమైన సాధన, సంపత్తి, ప్రతిభా విశేషాలు అపారంగా ఉన్నవి మీరు భారతదేశచిత్రపటం చూడండి మేము దక్షిణ భారతదేశంపైనే నిలబడవలసి ఉన్నది (నవ్వు, హర్షధ్వనులు) మిమ్మల్ని మేం ఏ విధంగా గౌరవించామో చూడండి? భావనగర్ మహారాజాను మీకు ప్రసాదించాం సింహాసనాన్ని వదులుకొని మీదగ్గరికి వచ్చారు (హర్షధ్వానాలు) ఆయన జన్మతః రాజా కాని మీరు నేడు ఢిల్లీ సింహాసనాన్ని అధిష్ఠించి ఉన్న చక్రవర్తిని మాకు ఇచ్చారు (దీర్ఘ హర్షధ్వనులు) ఎలాంటి గౌరవం! ఆ గౌరవానికి తగ్గట్టుగా మీరేం చేస్తున్నారు? మీరు ఎందుకు కలహించుకుంటారు మంత్రిత్వంలో ఏ మున్నది? గాంధీజీ ఎప్పుడైనా మంత్రిగా ఉండెనా? సారథ్యాన్ని ప్రజలపరం చేయాలని గ్రహించినపుడు ఆయన కాంగ్రెసు అధికారాన్నికూడా వదులుకొని జీవితం వరకూ పావలా సభ్యుడుగానే ఉండలేదా? బయట వుండే తన బాధ్యతలను నిర్వహిస్తూ కాంగ్రెసుకు సలహాలు ఇవ్వలేదా? నేను కూడా అలా చేయగలిగితే బాగుండు నని అనుకుంటూ ఉంటాను అలాగైతే శాంతియుతమైన జీవితాన్ని గడపడమే గాక, ఇంతకంటే ఎక్కువగా మీకు నచ్చచెప్ప కలిగి వుండేవాడ్ని ఈ 75వ ఏట చిన్నతనంలో చేసినట్లు చేయగల మని మీరు భావింపరుగదా! నిజంగా నేను యౌవనంలో ఉంటే యెంత బాగుండునని నేనూ అనుకుంటున్నాను ఏ ఇబ్బందీ లేక చెన్నరాష్ట్రంలో పరిస్థితుల్ని చక్కదిద్దకలిగి ఉండేవాడ్ని ఇదివరకు అలా చేశాను"

తమ మంత్రివర్గ వ్యవహారాల్లో జోక్యం కల్గించుకోవడానికి వచ్చినట్లు ప్రబలిన వదంతులను, కొందరి అభిప్రాయాలను ఖండిస్తూ తాను అందుకు రాలేదనీ, అలాంటి పనులకు తన కిపుడు వ్యవధి లేదనీ చెప్పి, ఆధోరణిలో భావించేవారికి అసలు మంత్రివర్గాన్ని మరిచిపొమ్మని సలహా ఇస్తున్నానని చెప్పారు మంత్రులు తమ విధులను విస్మరిస్తే వారు బాధలుపడి దేశాన్ని బాధల పాలు చేస్తారని హెచ్చరించారు "మీరు తయారులో ఉంటే మంత్రివర్గము తన బాధ్యతలను నిర్వహించేటట్లు మీరు చేయగలరు మీరు అలా లేకపోతే మీపనినికూడా మంత్రివర్గం చేయాలని భావించకండి వారా విధంగా చేయరు మీరు మంత్రిపదవులకోసరం, కాంగ్రెస్ అధికార పదవులకోసరం కీచులాడుకోవడం ప్రారంభిస్తే మద్రాసు తనపేరు ప్రతిష్ఠల్ని కోల్పోగలదు" అని మరోమారు హెచ్చరించి ఈ రాష్ట్రపౌరుడు ప్రతిఒక్కడూ మతావరణాన్ని మార్పు చేయవలసిన అవసరం వచ్చిందని గుర్తించాలని మనవి చేశారు విద్యార్థులను ఆటపావులుగా ఉపయోగింపవద్దని రాజకీయవేత్తలకు విజ్ఞప్తి చేశారు భావిపౌరులుగా వీరు తమబాధ్యతలను నిర్వహింపకలుగునట్లు తయారు కావాలనీ, కలకత్తాలోవలెనే బాంబులనుప్రయోగించే కార్యక్రమాల్లో నిమగ్నులైతే వారు భారత పౌరులుగాగాక, దేశ విరోధులుగా తయారుకాగలరనీ హెచ్చరించారు

తరువాత దేశ ఆహారసమస్యను గురించి మాట్లాడుతూ యథార్థంగా దేశంలో కొరత

(17 వ పేజీ చూడుడు)



న్యూ ఢిల్లీలో, నర్తకి శ్రీమతి తారాచౌదరి నృత్యం మొదర్శనప్పుడు పండిట్ నెహ్రూ అభినందిస్తున్న దృశ్యం.

శబ్దం - అర్థం - కావ్యం*

శ్రీ అంబటిపూడి వెంకటరత్నం

శబ్ద్యతే అనేనేతి శబ్దః-శప - ఆక్రోశే, దీనిచే ఆక్రోశింపబడును శం సుఖం దదాతీతి శబ్దః-సుఖము నిచ్చునది శపయతి అవగమయతి అర్థం ఇతి శబ్దః-అర్థమును ఎరిగించునది.

ఈ మూడింటిని సమన్వయం చేస్తే - సుఖాన్నిచ్చేటటువంటిన్నీ, ఒక అర్థాన్ని ఎరిగించేటటు వంటిన్నీ ఒక ధ్వనిని శబ్దం అంటారు ఈ ప్రకృతి పంచభూతాల కూడలి పృథివ్యప్తేజోవాయురాకాశాలు అయిదింటిలో మొదటి స్థానం ఆకాశానికి 'ఆకాశాద్వాయుః, వాయోరగ్నిః, అగ్నేరాపః, అద్భ్యః పృథివీ, పృథివ్యా ఓషధయః, ఓషధీభ్యోఽన్నం, అన్నాత్ పురుషః'—కదానినుండి ఒకటి కలిగింది ఆకాశానికి గుణ శబ్దం

ఇట్లా ఈ భూతజాతానికి మూలమైంది శబ్దం అనీ, అది చైతన్యరూపమనీ ఉపాసన చేసే శబ్ద బ్రహ్మోపాసకులు కొందరున్నారు

శబ్ద సృష్టిని గురించి ఆ మతంలో ఈ క్రింది విధానం చెబుతున్నారు

'ఒక అర్థం చెప్పదలచుకున్నప్పుడు ఆ అర్థాన్నిచ్చే శబ్దాన్ని ప్రయోగించడానికి కోరిక కలుగుతుంది ఆ కోరికవల్ల మూలాధారమందు ప్రాణవాయుస్పందం అవుతుంది ఆ పరిస్పందం వలన మూలాధారమందు సకలశబ్దములకు మూల, కారణం సూక్ష్మం నిస్పందం అయినా పరా వాక్కు ఆవిర్భవిస్తుంది ఆ వాక్కు మూలాధారంనుండి ఊర్ధ్వగతమై నాభిదేశాన్ని చేరి సామాన్యజ్ఞానరూపమై వివక్షిత పదార్థాన్ని దర్శించడంవల్ల 'పశ్యంతీ' అనబడుతుంది అదే హృదయాన్ని చేరి అర్థవిశేష నిశ్చయ బుద్ధి కలదయి మధ్యదేశంలో ఉండడంవల్ల 'మధ్యమా' అనబడుతుంది అదే కంఠతాల్వాది స్థానములందు వర్ణరూపంచేత అభివ్యక్తమై ఇతరులు తెలుసుకోడానికి వీలయినదై వైఖరి అనబడుతుంది పరా పశ్యంతీ మధ్యమా అనే పేరుతో వ్యవహరింపబడే శబ్దంలోనివి గనుక ఇతరులకు గోచరం కావు వైఖరీ అనే శబ్దమే అర్థాన్ని బోధిస్తుంది అస్ఫుటం, ఈషత్ స్ఫుటం, స్ఫుటం, ప్రస్ఫుటం అయిన అర్థాన్ని ప్రతిపాదించిన శబ్దంయొక్క పుట్టుకకు వెనుకపోయి శబ్దార్థముల అభేదం గల స్థితిని చూపే దృష్టిని యోగసాధనచే పొందవచ్చును'

'అక్షరం' 'వర్ణం' అనే పదాలున్నయ్

'నశించనిది' 'రంగు గలది'

శబ్దం వైఖరీమాత్రంగా ఉన్నప్పుడు పుట్టింది నశించింది అనడం కలిగినా, పరాద్యవస్థలుగల శబ్దానికి నాశంలేదు కాబట్టి అక్షరం 'వర్ణం' వాక్కుయొక్క ఆవిర్భావంలో కలిగే స్పందాలకు అనుగుణంగా రూపాలు భాసిస్తయ్ అందువల్ల అక్షరాలు శ్రోత్రగ్రాహ్యాలు కాకముందే వర్ణం దృగ్గోచరమై వర్ణపదవాచ్యమైంది

ఈ విధమైన సాధనలు కొత్తగా ప్రస్తుతమున్నా ఇప్పటికీ కొందరికి పూజ్యాలు దానిలో తెంతో! శబ్దాన్ని గ్రహించే శక్తి శ్రోత్రంలో ఉంది ఇది ఆధారంగా రేడియో కలిగింది నిర్జీవమైన రేడియో వేలమైళ్ల దూరంలోని శబ్దాన్ని గ్రహించగలిగినప్పుడు సజీవమయిన శ్రోత్రం మరికొంత పనిచేయగలదు అనుకోడానికి అవకాశం ఉండితీరుతుంది

'ఓం' అనే ప్రణవానికి మానవాళ్ళెక్కువ గౌరవమిచ్చారు నిరంతరం దాన్ని స్మరించే జపించేవాళ్లు అసంఖ్యులున్నారు నాదం అర్థం రెంటియొక్క వైభవం కల శబ్దాలు కవి ఎన్నుకుంటాడు

శబ్దశక్తినిగురించి రెండు ఉదాహరణలు—

1 ఒక గృహస్థు ఉన్నాడు ఆయనకు ముగ్గురు కొడుకులు పెద్దవాడు విలాసపురుషుడు, స్వేచ్ఛాచారి రెండోవాడు మర్యవ్యయపరుడు, పీనాసి మూడోవాడు క్రూరుడు అందరినీ హింసపెడతాడు ఒకనాడు ముగ్గురు తండ్రివద్ద కూర్చున్నారు ఏదైనా చెప్పమన్నారు ఇంతలో ఆకాశంలో ఒక మేఘం ఉరిమింది తండ్రి అంటున్నాడు 'ఏషా దైవీ వాగనువదతి స్తనయిత్నుః దదద ఇతి'

అదుగో దైవవాక్కు విన్నారా మేఘుడు దదద అంటున్నాడు మీ ముగ్గురికి తగినట్లుగా మూడు ఉపదేశాలు తెలిసిందా! తెలిసిందన్నారు ఏమిటి అన్నాడు

పెద్దవాడు 'దమం' అభ్యసించమని నాకు రెండవవాడు 'దానం' మూడోవాడు 'దయ' తదేతత్త్రయం శిక్షేద్ దమం దానం దయా మితి

నాదాన్ని వినడంతోటే అర్థచ్ఛబ్దం ఉద్బుద్ధమై ఎన్నో భావాలను అభివ్యక్తం చేసింది అట్లా మేఘంలో నాదం పూర్వంనుంచి ఉంది ఈ అర్థచ్ఛబ్దం అఖండంగా అదివరకూ ఉంది ఉద్బుద్ధమైనప్పుడు ఉండే స్థితికంటె పూర్వంలోకి కవి పోతే నిజం తెలుసుకుంటాడనే వాళ్ళగు తిట్టపోవెందుకు?

2 పాణిన్యాచార్యుడు హ్రస్వదీర్ఘప్లుతాల నుద్దేశించి సూత్రనిర్మాణం చేయబూనుకొని తెల్లవారుజామున ఆలోచిస్తూ కూర్చున్నాడు కోడికూత వినిపించింది ఉ ఊ ఊ౩ అనే ఆ నాదంలో స్పష్టంగా హ్రస్వదీర్ఘప్లుతములు మూడింటియొక్క కాలపరిమాణం ఆయనకు గోచరించింది 'వాం కాల ఇవ కాలః యస్యసః ఊకాలః'

'ఊకాలోఽజ్ఝ్రస్వదీర్ఘప్లుతః' అనే సూత్రం రచించాడు

ఇక లోకంలో కనిపెట్టినకొద్దీ ఎన్నో రహస్యాలు బయటపడుతూ ఉంటయ్

అయితే కొన్ని అర్థాలు శబ్దాకు సిద్ధమైనట్లుగా వాడుతున్నది జగత్తు ఆ అర్థాలు కాక మరికొన్ని అవే శబ్దాలవల్ల ఊహించుకోవలసి ఉంటుంది

శబ్దానికి సమయానుకూలంగా అర్థాన్ని గ్రహించడంగూర్చి ఒక విధానం చెప్పారు అర్థం అనేదాన్ని గురించి చూతాం

అర్థం

వాచ్యం లక్ష్యం వ్యంగ్యం అని అర్థం మూడు రకాలు

1 వాచ్యార్థం అభిధచేత తెలిసేది శబ్దమందు సంకేతింపబడిన అర్థం అన్నమాట జాతి గుణ ద్రవ్యక్రియలయందు సంకేతం గ్రహించబడుతుంది

2 లక్ష్యార్థం లక్షణచేత తెలిసేది ముఖ్యార్థం సరిపడనప్పుడు వేరొక అర్థం రూఢివలనగాని ప్రయోజనంవల్లగాని సరిపడడం

3 వ్యంగ్యార్థం- అభిధ లక్షణ రెండూ తమ తమ అర్థాలను బోధించినా సమన్వయం కుదరనప్పుడు వ్యంజన అనే వృత్తివల్ల వేరొక అర్థం సరిపడుతుంది

ఈ విధానం శాస్త్రగ్రంథాల్లో విస్తారంగా వ్రాశారు. కావ్యంలో సమయానుకూలంగా ఈ అభిధాది మూడు వృత్తులచేత అర్థాన్ని గ్రహించవలసి ఉంటుంది రసికులకు వ్యంగ్యం ఎక్కువ ఆనందదాయకం

కాని ఇందులో ఒక చిక్కు ఉంది చదివేవాడు సహృదయుడై జాగ్రత్తగా కవిహృదయాన్ని ప్రవేశించడానికి ఎంత కష్టపడ్డా ఏమాత్రం తాత్పర్యంయొక్క, ఆ చూకీ చిక్కనట్టి దృష్టాంతాలు వున్నయ్ ఆ శ్రమ నిష్ఫలం మన కర్థం కానంతమాత్రంచేత 'ఇది నిష్ఫలం' అనుకోడానికి వీల్లేని మహాకావ్యాలు ఉన్నయ్ ఈ విభేదాన్ని గమనించాలె

శబ్దంయొక్క వినికిడివల్ల అర్థం స్ఫురించడం తత్ప్రతిపాద్యమైన మనోవికృతి కలగడం సహజం ఇంతే కాకుండా నాదప్రధానమైన శబ్దాలుగూడా మనోవికృతిని కలగజేస్తయ్

ఒక పద్యం రమ్యమయింది ఉన్నదనుకోండి వికారమైన కంఠస్వరంనుండివస్తే రససలేము కాని మధురకంఠంనుంచివచ్చిన సాధారణమైన కృతికూడ మనోహరంగా ఉంటుంది ఒక్కొక్క నాదం సుఖప్రదం, ఒక్కొక్కనాదం దుఃఖప్రదం ఇట్టి నాదశక్తివల్ల కూడా కొన్ని భావాలు కలిగించవచ్చు గనకనే కవి కావ్యంలో తానుత్పాదన చెయ్యదలచుకున్న భావానుగుణ్యమైన శబ్దాలు సమానార్థకాలు కొన్ని ఉంటే అందులోనుంచి ఏరుకొని వాడుకోవడం సంభవిస్తుంది

కావ్యం

కవయతే ఇతి కవిః, కవేః కర్మ కావ్యం గద్యపద్యోభయమయం కావ్యం కావ్యవిదో విదుః—పద్యంగాని వచనంగాని రెండు కలిసిగాని ఉంటే కావ్యం

వాక్యం రసాత్మకం కావ్యం-రసం జీవనంగా గల వాక్యమే కావ్యం

రమణీయార్థప్రతిపాదక శబ్దః కావ్యం— చమత్కారమైన ఒక భావన, దాన్ని అందించే అర్థం, ఆ అర్థాన్ని ప్రతిపాదించే శబ్దం కావ్యం

'శబ్దార్థౌ కావ్యం' అని పూర్వులు వచించే విధానానికి కొత్తగా 'వాక్యం రసాత్మకం కావ్యం' అనే నిర్వచనం చేసిన విశ్వనాథునికి గూడా శబ్దార్థసహితత్వాన్ని స్ఫురింపజేయడానికి గ్రంథాన్ని సాహిత్యదర్పణం అన్నాడు 'రమణీయార్థప్రతిపాదక శబ్దః కావ్యం' అనే నిర్వచనంచేసిన పండితరాజున్నూ అర్థప్రతిపాదక శబ్దాన్ని కావ్యంగా చెప్పినంతమాత్రాన రసవిషయం అప్రధాన మనుకుంటారేమోనని గ్రంథాన్ని రసగంగాధరం అని పిలిచాడు

కాబట్టి ఎవరెట్లా చెప్పినా కొన్ని శబ్దాలు కవి ఉపయోగిస్తే వాటివల్ల చమత్కారమైన అర్థం భావం సిద్ధించి పాఠకుడిలో రసావేశం కలిగి అతడు ఆనందాన్ని పొందాలె అనేది సారాంశం

Elevated expression of elevated thought or feeling in prose or verse—గద్య పద్యాలలో దేనిలో నైనా ఉన్నతమైన రసమో భావమో ఉన్నతంగా చిత్రిస్తే దాన్ని కావ్యమంటారు

Poetry is the art of expressing in melodious words the thoughts which are the creations of feeling and imagination—రసభావాలను కలిగించే ఊహలు ఏ మధుర శబ్దచిత్రణం వల్ల జనిస్తవో ఆ కళ కావ్యం *Poetry is the embodiment in appropriate language of beautiful or high thought imagination or emotion* - సరిగా అతికిన భాషలో సుందరంగాని ఉన్నతంగాని అయిన భావాన్ని అయినా, ఊహనుగాని ఉద్రేకాన్నిగాని జతపరిచినా దాన్ని కావ్యమంటారు

ఈ విధమయిన రసశబ్ద అర్థములను స్ఫురింపజేసే నిర్వచనాలు గాక—*Peotry is at bottom a criticism of life* ముఖ్యంగా జీవితాన్ని విమర్శించడమే కవిత్వమనీ *Peotry is the most infeuse expression of the dominant emotions and the higher ideals of the age*—ఒకానొక యుగంలోని ప్రధానభావాలను ఉన్నతాదర్శాలను జిగిగల పద్ధతిలో ప్రకటించడమే కవిత్వం అనీ సామాన్యంగా కూడా ఆంగ్లులు కావ్యాన్ని గూర్చి బహురీతుల చెప్పిఉన్నారు

సరే ఎన్ని పద్ధతు లున్నా, కావ్యంలో రసం రసానుగుణ్యమైన అర్థాన్ని ప్రకటించే శబ్దాలుండాలె అన్నదిన్నీ, అట్టి కావ్యంవల్ల ఆనందం కలుగుతుం దనిన్నీ సర్వసమ్మతం.

మహాకావ్యం, ఖండకావ్యం కథానిక, నవల, విమర్శ, నాటకం—ఈ విధమైన రచనలు కవులు చేస్తున్నారు ఇవన్నీ మన పూర్వులు అనుసరించిన మార్గాలే అయితే ఇప్పుడు గద్యను ఉపయోగిస్తున్న స్థలాల్లో పూర్వం పద్యాన్ని వాడేవాళ్లెక్కువగా

ఇక ఆంగ్లలో కూడా— *Novel, Short Story, Poem, Drama, Essay* అనేవి సామాన్యంగా రచనా విభాగాలు - అందులో *PEN Association* అనే అంతర్జాతీయ సంస్థతో ప్రధానంగా గ్రహించబడ్డవి—*P - Poem* పద్యం, *E - Essay* వ్యాసం, *N - Novel* నవల

మహాకావ్యం - సద్వంశజులయిన నాయికానాయకులు - అష్టాదశవర్ణనలు - చతుర్విధ పురుషార్థములు - మంగళం ఆదిముఖ్య స్థానాల్లో ఉండడం

ఇటువంటి లక్షణాలు కొన్ని పూర్వులు ఏర్పరచినా కవి రమణీయార్థంకోసం స్వతంత్రించి యిష్టమొచ్చిన మధురమార్గాన పోయినాడు, పోతున్నాడు ఒక పూర్ణకథ ఉంటే మహాకావ్యమనీ, కథలోని అంశాలలో ఒక్క సన్నివేశాన్ని ఎత్తుకొని రచిస్తే ఖండకావ్యమని స్థూలంగా తేలుతున్నది అందువల్ల ఒక్క పద్యం కూడా ఒక్కొక్కప్పుడు ఖండకావ్యం అనడానికి వీలు చిక్కింది అయితే కావ్యంయొక్క ఉత్కృష్టతనుబట్టి ఖండకావ్యాన్ని కూడా మహాకావ్యమన్నారు కాళిదాసుని మేఘసందేశాన్ని సాహిత్యాచార్యులు ఖండకావ్యమంటే మల్లినాథుడు మహాకావ్యమన్నాడు

-క- ఇది మనకు మొదటినుంచి ఉన్నదే వైదికవాఙ్మయంలో కథే ప్రధానం ఉపనిషత్తులన్నీ కథలకు ఆలవాలం పురాణాల్లో దారి విడదీస్తే ప్రత్యేకంగా నిలవగల కథలు వేనవేలు నవల - ఇది పాశ్చాత్యులనుంచి మనకు వచ్చింది అయినా కళాపూర్ణోదయంవంటి పద్యకావ్యాలు వచనంలో రాసేస్తే నవలలు అవుతయ్

వ్యాసం విమర్శ-ఇత్యాదులు సంస్కృతంలో కావ్యాదుల వ్యాఖ్యానాల్లోనూ శంకరాదుల భాష్యాల్లోనూ విడదీసి వాటికొక ఆకృతిని కల్పిస్తే చాలా దొరుకుతై

అయినా మనవాళ్ళిప్పుడు పాశ్చాత్య వాఙ్మయాన్నే ఎక్కువగా చదవడంవల్ల వాళ్లు రాసిన రచనలకు ప్రతిబింబాలుగా ఈనాడు రచిస్తున్నారు

సాహిత్యవీధిలో కథానిక అగ్రస్థానం వహించిం దీనాడు తీరికలేని జీవితం కావ్యాలను చదివే అవకాశం లేదంటున్నారు నవల కావ్యం దీర్ఘకాలాన్ని హరిస్తయ్ గనక కథానిక సామాన్యజనుడికి సులభమార్గాన ఆనందాన్నిస్తుందనే సిద్ధాంతంమీద కథ పలుకుబడి సంపాదించింది

'The aim of the Short story writer need not necessarily be to tell a story, however briefly, in all its detail If he has art enough, he can so portray a moment in life, a pose, a gesture that it evokes the reader's imagination and compels him to complete the story, or enlarge it, according to his own fancy

The story writer's only concern is with the correct posing of a question, not with the solution of that question

కథానికాకారుడు టూకీగానైనా కథాంశాలనన్నింటినీ చెప్పవలసిన పనిలేదు అతడు కళాకోవిదుడైతే జీవితంలోని ఒక త్రుటినిగాని, ఒక భంగిమనుగాని, ఒక అభినయ లేశాన్నిగాని చిత్రించి పాఠకుడే మిగతా కథను తన యిష్ట

---

* తెలంగాణా సాహిత్యసభలో అధ్యక్షోపన్యాసంలోని భాగాలు

1 ఒక యువకవి 'శబ్దం నశించదనే' వాదాన్ని సమర్థించడానికి వీల్లేదంటాడు ఎందుకో చెప్పడు యోగం అంటే ఎరగడు గనుక

కథానిక

స్త్రీ హృదయం

"శ్యాంబాబు"

రాజారామ్

ధనం-రూపం-ఆరోగ్యం సంపూర్ణంగా ప్రసాదించాడు నాకు భగవంతుడు చిన్నప్పుడేమి కష్టాలు పడ్డానో గాని ఎం ఏ బి యల్ పరీక్షు ప్యాసయి ప్రాక్టీసుపెట్టాను ఈ నాలుగేళ్ళలోనే చాలధనం ప్రోగుచేసాను నా భార్య రాధ నిజంగా రాధే ఆమె అసాధారణ రూప లావణ్యాలూ-ఆమె తెల్వితేటలు చూచి నేనన్ని విధాలా అదృష్టవంతున్నని పొంగిపోతూ ఉంటాను అందచందాలు గల్గి-అనుకూలవతియయిన భార్య ఉంటే పురుషుడికి వేరే స్వర్గంతో పనేమిటి? వినోదాలతో-విలాసాలతో మా కాపురం -మా జీవితం హాయిగా-ఆనందంగా నడుస్తోంది

నారాయణరావు మా జ్ఞాతివర్గంలోనివాడు, వరసకు అన్న అవుతాడు వయస్సు నలభైలో పుగా ఉంటుంది ఏదో మొక్కుందని తిరుపతి యాత్ర చేసుకొని పెళ్లాం బిడ్డలతో మాచి వెడదామని మా యింటికి వచ్చాడు నారాయణరావు తండ్రి పరోపకారజీవి ఇతరులకోసం తన ఆస్తి అంతా పాడుచేసుకొన్నాడు నారాయణరావు పల్లెటూరులో స్కూలుమాస్టరీ చేస్తూ కష్టంగా రోజులు గడుపుతున్నాడు అతని భార్య అన్నపూర్ణ ముప్ఫది యేళ్ల వయస్సుది సంతానవంతురాలు నా రాధ అంత సౌందర్యవతి కాకపోయినా సుందరి అనే చెప్పవచ్చు సంతానవతి అయినా ఎరుగనివాళ్లు ఆమెను చూస్తే ఇరవై యేళ్లుంటాయని సంతానవంతురాలు కాదని అనుకుంటారు మాటల తీరులో-పనిపాటలలో ఎవ్వరికీ కష్టం లేకుండా ప్రవర్తించే స్వభావం కలది వీళ్ల కుటుంబం మా యింటికి ఎప్పుడూ రాలేదింతవరకు ఇప్పుడు రావడం నాకూ-రాధకూ ఎంతో ఆనందం కల్గించింది నా సంపాదనా-నా భోగమూ నాబంధువులకి చూపించాలనీ-వారిచేత స్తుతింపబడాలనీ నా ఉద్దేశ్యం. రాకరాక వచ్చారు పదిరోజులుంటేనే వెళ్లడానికి వీలులేదని నేనూ రాధా పట్టుపట్టాము తనకు సెలవు లేదని యీసారి వచ్చి పదిరోజు లుంటామని అన్నారు గాని మా బలవంతం మీద చివర? ఆగిపోయారు తనకు మాత్రం ఉండడానికి వీలులేదని నాల్గురోజులలో తిరిగి వచ్చి తన కుటుంబాన్ని తీసుకు వెడతానని చెప్పి నారాయణరావు మరునాడే వెళ్లిపోయాడు అన్నపూర్ణను చూచి రాధ ఎంతో సంతోషించింది

రెండు రోజు లైంది అన్నపూర్ణను చూడగానే నా నైజగుణం ప్రకోపించింది కాని ఆమె అగ్నిహోత్రం వంటిదనీ-పవిత్రురాలనీ మా బంధుజాలమంతా చెప్పుకుంటారు నిజంగా ఇటువంటిదాన్నే పరీక్షించి చూడాలని నా కనిపించింది. విలు కుదరక-నల్గురికీ ఎల్ల యిపోతుందేమోనన్న భయంచేత యిష్టపడరు గాని లేకపోతే ఆడది అన్నింటికీ సిద్ధపడుతుందని నా యూహ కాని ఆమెను, చుట్టం చూపుగా వచ్చిన ఇల్లాలును అవమానించడం పాప మనుకొన్నా చూద్దాం వీలుకొద్దీ అని నిశ్చయించుకొన్నాను

యీ ఉన్న నాలుగు రోజుల్లో ఆమెతో ఎక్కువ చనువుగా-వేళాకోళాలు చేస్తూ మాట్లాడుతూ ఉండడం-మధ్యమధ్య మాట్లాడుతూ-మాట్లాడుతూ ఆమెభుజంమీద చెయ్యి వేస్తూ ఉండడం-ఆమె చెయ్యి నా చేతులలో పెట్టుకొని గట్టిగా అదుముతూ వుండడం ఆమె వస్తుంటే ఎదురుగా వెళ్లి ఆమె శరీరానికి నా శరీరాన్ని తగిలించడం-ఇల్లాగే ఎన్నో చేస్తున్నా ఆమె నా యీ పనులకు కోపగించడం కాని చిరాకు పడడంగాని లేదు ఇది కనిపెట్టి ఆమె నాకు స్వాధీనం అయి తీరుతుందని నిశ్చయించుకొన్నాను

హాలులో అన్నపూర్ణ-పిల్లలు వేరువేరు మంచాలమీద పడుకొనేవారు నేను రాత్రుళ్లు ప్రొద్దుపోయి వచ్చినప్పుడు అన్నపూర్ణే వీధి తలుపు తియ్యడం-నాకు భోజనం వడ్డించడం చేసేది ఇతరుల ఇంటికి వచ్చి వ్వుడు వారికి తనవల్ల ఏ విధమైన కష్టం కలిగించకుండా ప్రవర్తించడం ఆమె స్వభావ మని నేను గ్రహించాను

రాధ చేసే ఇంటి పనులన్నీ అమే చేసేది తన పిల్లల సంరక్షణ-మా దంపతులకు నొప్పి కలుగకుండా నడుచుకోవడం ఇవన్నీ చూస్తే నాకు-నాకంటె రాధకే ఆమెమీద ఎంతో ఆదరం కలిగింది ఇటువంటివాళ్లు ఎన్నాళ్లున్నా ఉన్నట్టే ఉండదని మేము అనుకొన్నాము

ఆ వేళ బాగా మబ్బుపట్టి వర్షం కురుస్తోంది అందుచేత సాయంకాలం నేను వీధిలోకి వెళ్లనే లేదు భోజనం చేసి చలిగా ఉండడంచేత వెళ్లి పడుకొన్నాను రెండు గంటల రాత్రివేళ నాకు మెలకువ వచ్చింది ఇంకా వాన వస్తోందా చూద్దామని లేచాను రాధ శాలువాముసుగులో గుర్రు పెడుతూ హాయిగా నిద్రిస్తోంది

హాలులోకి వచ్చాను కిటికీ తీసి చూచాను ఆకాశం అంతా చీకటిగా మబ్బులతో-మెరుపులతో నిండి ఉంది వానతుంపర పడుతూ ఉంది కిటికీ మూసి హాలులో అన్నపూర్ణ పడుకొన్న మంచం కేసి చూచాను కొంచెం దూరంగా వేరువేరు మంచాలమీద పిల్లలు పడుకొన్నారు లాంతరులోనుంచి కొంచెం వెలుతురు ప్రసరిస్తూంది ఇదివరలో నాలో నిక్షిప్తమైయున్న భావన ఉద్రేకించింది మెల్లగా అన్నపూర్ణ మంచం దగ్గరకు వెళ్లాను ఎందుకైనా మంచిదని లాంతరు తగ్గించివేశాను అన్నపూర్ణమంచం మీద కూర్చున్నాను ఆమె అవయవాలన్నీ మెల్లిగా స్పృశించాను నిద్రపోతూ ఉన్న ఆమె కొంచెం కదిలింది నేను కంగారుగా లేచి నిలబడ్డాను అయిదు నిముషాలయిన తర్వాత మళ్లీ మంచంమీద కూర్చుని యీసారి ఆమె బుగ్గలూ, వక్షోజాలు వణుకుతూ ఉన్న చేతులతో కొంచెం గట్టిగా అదిమాను ఆమెముఖంమీద నా ముఖం పెట్టి ఆమె ప్రక్కగా చెయి వేసి గట్టిగా ముద్దుపెట్టుకొన్నాను ఆమె ఉలికిపడి కళ్లు తెరచి చూసింది నేను కదలలేదు మెల్లిగా ఎవరు! తప్పు వెళ్లు అని అంది మందస్వరంతో "నేను" అని యీసారి గట్టిగా నా రొమ్ముకు అనుకొన్నాను. లేవబోయింది లేవనీయలేదు తడబడుతూ ఉన్న మాటలతో "తప్పు-వెళ్లు-రాధ చూస్తుంది" అని అంది ఆమె నిద్రపోతోంది, భయంలేదు తప్పదని ఇంక ఆమె అనుమతికోసం నేను నిరీక్షించలేదు ఆమె కూడా మరేమీ అనలేదు మరే అడ్డూ చెయ్యలేదు కావలసిన ఆనందం అనుభవించి గర్వంతో నా గదిలోకి వెళ్లి పడుకొన్నాను రాధ ఎప్పటిలాగ మైమరచి నిద్రపోతూ ఉంది స్త్రీవిషయంలో నా భావం సత్యమేననీ-పవిత్రశీలం గల కాంత ఇంతలో తేలికలోబడడం చూస్తే-వీలు కుదరనంతసేపు అంతా పవిత్రమేయేమో అని దృఢీకరించుకొన్నాను ప్రతిరోజూ యిల్లాగే ఆనందంతో-హాయిగా రాత్రులు గడుపుతున్నాను రాధతో మాత్రం యీ విషయంలో ఏమీ చెప్పలేదు చెప్పినా నాకేమీ నష్టం లేదు గాని రాధ దృష్టిలో అన్నపూర్ణ గౌరవం ఎందుకు తగ్గించాలా అని నేను చెప్పలేదు

అన్నపూర్ణ

తిరుపతినుంచి యీ ఊరు వచ్చాము రాజారాం-రాధ మమ్మల్ని చాలా గౌరవం చేశారు అంత సంపాదిస్తున్నా ఏ మాత్రం గర్వం లేకుండా రాజారాం మమ్మల నెంతో ప్రేమగా బంధువాత్సల్యంతో గౌరవించాడు రాధకూడా మేము రావడం చూసి అపరిమిత సంతోషం పొందింది ధనవంతులకి బీదవాళ్లపై అసహ్యం అని అంటారు అందులో పేదవాళ్లయిన బంధువులని చూస్తే-నిరసనగా-నీచంగా తలుస్తారని నా ఊహ కాని ఇక్కడ వీరి ప్రవర్తనా-ఆదరమర్యాదలూ నా కాశ్చర్యం కలుగ జేసాయి మొదట్లో ఒకపూటో రెండు పూటలో ఉండి తిరిగి వెళ్లిపోదా మనుకొన్నాము కాని రాధ-"అక్కయ్యా రాక రాక వచ్చారు, పది రోజులుంటేనేగాని వెళ్లనియ్య మని అంత ఆప్యాయంగా అంటూ ఉంటే నా కెంతో ఆనందం కలిగింది మేము రాగానే కాఫీ ఫలహారాలు తెచ్చిపెట్టింది క్రొత్తగా కొన్న రేడియో పెట్టి పాటలు వినిపించింది తన సంసారం-తన భర్త సంపాదనా-తనవిలువగల బట్టలూ-నగలూ-గృహాలంకారాలూ అన్నీ చూపించింది నీ కేమమ్మా? అదృష్టవంతురాలవు అన్నాను ఆ రాత్రి పెందరాళే ఆమె వంట చేసింది నేను చేద్దామని సిద్ధపడ్డాను వప్పుకుందికాదు మనస్సు విప్పి ఆమె మాట్లాడుతూ ఉంటే-రాధకు నామీద ఎంత ప్రేమో అని అనుకొని ఉప్పొంగిపోయింది నా మనస్సు

భోజనా లయ్యాయి ఆ మాటా యీ మాటా చెప్పుకొన్న తర్వాత మా ఆయన-రాజూ-రేపు వెళ్లతాము ఇంటికి అన్నారు

ఆ మాటమీద రాధ-"అల్లా వీల్లేదు పదిరోజులుంటేనేగాని మా అక్కయ్యను పిల్లలను పంప" మంది

"కాదు రాధా! మళ్లీ వస్తాము గాదూ! బంధువులైన తర్వాత రానే రామా ఇంక అని నే నన్నాను

"కాదమ్మా వదినా, ఇన్నాళ్లయింది ఇక్కడ కాపురం పెట్ట, మీ రొక్కసారేనా వచ్చారా? ఏదో తిరుపతి ప్రయాణం అంటూ వచ్చింది గనుక వచ్చారు సరే వెళ్లవచ్చు పదిరోజు లైన తర్వాత ఇంతకూ మేము పరాయివాళ్ల మేమీ కాదు అంత తిండి పెట్టలేనివాళ్లమూ కాదు" అన్నాడు రాజు

"అందుకోస మని కాదురా! నాకు సెలవు లేదు పోనీ నే నొక్కడినే వెడదామంటే నాకు భోజనం దొరకదు అది చిన్న పల్లెటూరు నేను వంటచేసుకోలేను అంతేగాని "అని ఏదో అనబోతున్నారు మా ఆయన-ఆ మాటమీద నేను వారి మనస్సులకు కష్టం లేకుండా చేద్దామని-"సరే అల్లాగేలెండి ఆగుతాము" అని అన్నాను ఆ ప్రస్తావన అంతటితో ఆపు చెయ్యాలని

హాలులో అందరికీ వేరువేరుగా మంచాలు-పరుపులూ-దిండ్లు వానకాలంచలి అవ్వడంచేత శాలువాలు అమర్చబడి యున్నాయి

"ఏమంటావు ప్రయాణం మాట? ఇంటికి వచ్చిన బంధువుల్ని ఉండమనక సరే వెళ్లండి అంటారా! మనవీలు-మన ఇబ్బంది చూచుకోవద్దా" అన్నారు

"నిజమేకాని మనల నింత గౌరవంచేస్తూ నాల్గురోజు లుండమంటూంటే వెళ్లిపోవడం మోటుగా ఉంటుందేమో" అన్నాను

"అవును ఉండవలసినదేగాని నాకు సెలవు లేదుగదా నేనూ ఇక్కడ కూర్చొని యుండడానికి వెడదామంటే నా భోజనం ఆ వూళ్లో హోటల్సు లేవని నీవూ ఎరుగుదువు వండుకు తిందామంటే అందులో నే నెంత ప్రవీణుడినో నీ వెరుగనిది కాదు వెళ్లితేనే బాగుంటుంది" అన్నారు.

"మీకు ఒకచోటికి రావడం అంటే—పెళ్లాంబిడ్డల్ని పంపడమంటే పెద్దగండం ఎప్పుడూ ఆ సంసారం - ఆ తీరని గొడవలూ అంతే ఏదో నాల్గురోజు లెక్కడో సుఖిద్దామంటే - దానికి ప్రాప్తం ఉండొద్దూ" అన్నాను కొంచెం నిరసనభావంతో

"అవును ప్రాప్తం ఉండాలి-కష్టం-సుఖం—మంచి చెడ్డా అన్నీ ప్రాప్తంబట్టే లభిస్తాయి వేదాంతం కబురు లన్నాయి"

మీరెన్ని చెప్పండి వాళ్లమనస్సు చివుక్కుమనేలాగ ఇవాళే వెళ్ళిపోవడం నా కిష్టం లేదు వాళ్ల గౌరవంకోస మనేనా ఏదో నాల్గురోజులు మీరు శ్రమయినా పడండి నేను మాత్రం రాను" అన్నాను నా యీమాటమీద వారేమీ మాటలాండలేదు.

వారికోసం అమర్చియుంచిన మంచంమీద పోయి పడుకొన్నారు ఇంత కష్టంగా మాట్లాడితేనేగాని ఆయన వినరు నా యీమాట వారికి కష్టం కలిగించిందని నే నెరుగుదును ఆయన వండుకుని తినలేరనీ నే నెరుగుదును అయినా యీదంపతుల మనస్సుకు కష్టం కలిగించకూడదనే నాయూహ మగవాళ్ల కేమి తెలుసు డ ఇటువంటి విషయాల్లో ఆడదే పూనుకొని ప్రవర్తించాలని నాతలంపు అందుకనే వారి నంత కష్టంగా మాట్లాడాను

ఉదయాన్నే లేచి తనకు సెలవు లేదని వెళ్లి వస్తానని రాజారాంతో - రాధతోనూ చెప్పి వెళ్లిపోయారు నాతో చెప్పలేదు ఆయనకు క్షణ క్షణానికీ కోపం వస్తూ ఉంటుందనీ - కోపం వచ్చినప్పుడు నాతో మాట్లాడరనీ నే నెరుగుదును మేము రాత్రి మాట్లాడుకొని పోయుండియుంటామని రాధా - మొగుడూ అనుకొన్నారు

రాధకు నేనంటే ఎంతో భక్తి ప్రేమ తమ భాగ్యం - దాని ఆడంబరం - నా మీద ఒలకబోసూ ఇట్టి ఆనందం నీకు లేదుగదా అన్నట్లు అంటూ - బెలిపిస్తూ - ఊరిస్తూ ఉన్నట్లు మాట్లాడుతూ ఉండేది అంతలోనే చంటిపిల్లలాగ - వట్టి అమాయకురాలులాగ - స్వచ్ఛప్రేమతో - నిర్మలమైన హృదయంతో మాట్లాడుతూ ఉండేది ఇది ఆమె స్వభావమేననీ - నన్నుడికించడం గాదనీ తెలుసుకొన్నాను ఆమెలో కపటంగాని - స్వాతిశయంగాని నాకు కనపడలేదు అల్లా తోస్తే నేనొక్క నిముసంకూడా అక్కడ ఉండేదాన్ని కాదు

"ఏమమ్మా! సాయంకాలం ఆ వీధిలో గానసభలు నీవూ మీ చెల్లెలూ వెడతారా" అన్నాడు ఒకరోజు మధ్యాహ్నం రాజారాం ఆ మాట మీద రాధ అందుకుని - ఆ పాటకురాలిని తెగ పొగిడింది "వినితీరాలి అటువంటి పాట అని వెడదామక్కయ్యా" అని అంది, సరే చూచి వద్దాములే అనుకొన్నాము

రెండు రోజులునుంచి ~~రాజారాం నాతో~~ ~~ఎక్కువగా వేళా~~కోళంగా మాట్లాడడం మొదలుపెట్టాడు దగ్గరవచ్చి నన్ను కావలసే తగులుతూ ఉండడం - తన పెళ్లాం పగలు నిద్రపోతూవుంటే, పిల్లి పాలు త్రాగివేస్తూ ఉంటే ఇల్లా రావమ్మా అని నా చెయ్యి పట్టుకొని బరబరా లాగుకువెడుతూ ఉండడం, నా భుజంమీద చెయివేస్తూ ఉండడం, నా పిల్లలని ఎత్తుకొని నా చంక కందివ్వడం, చెయ్యడం మొదలుపెట్టాడు. ఇది నాకు కొంచెం ఆశ్చర్యం - భయం కలగజేసింది - ఓహో! ఏమీ చెడ్డతలంపుకాని లేదుగదా అని ఆలోచింపసాగాను పోనీ రాధతో చెప్పతే - ఏమమ్మోయ్ - ఆయన అంత తుంటరి అనుకొన్నావా అని రాధం అంటే? నిలువునా చావవలసిందే - సరే చూద్దా అనుకొని నేను కూడా తగిన జాగ్రత్తలోనే ఉండడం మొదలుపెట్టాను

గానసభకు వెడదామని అంతా సిద్ధమవుతున్నాము సరిగా ఆ సమయానికి మా ఆయన ప్రత్యక్ష మయ్యారు వారిని చూడగానే నా మనస్సు ఎందుచేతనోగాని జల్లుమంది నిజంగా పదేపదే ఆయన రావడం నాకు కష్టంగానే ఉంది లోపలే అణచుకొని దగ్గరకువెళ్లి "మంచి

(16 వ పేజీ చూడుడు)

ప్రకారం ఊహించుకొని పూర్తిచేసుకోడానికి విడిచిపెడతాడు

అతని పనిఅల్లా ఒక ప్రశ్నను చక్కగా సరిగా చిత్రించి విడవడం, దాని జవాబుతో అతనికి పనిలేదు వ్యాసం - ఇది ఆంగ్లలలో *Bacon* దగ్గరనుంచి *Lamb* వరకు వైభవంగా నడచింది కర్త తన ఇష్టాలను మధురంగా ప్రకటించడానికి వ్యాసం ఉపకరిస్తుంది సంభాషణా విధానం, ఒక వ్యక్తిని సృజించి అతని ముఖాన విమర్శలు చేయడం - మొదలయిన పద్ధతులలో వ్యాసరచన ఆహ్లాదకరం ఔతుంది

నవలను వ్రాయడానికి ఎటువంటి వస్తువైనా ఉపకరిస్తుంది చెప్పేవిధానం పాఠకుణ్ణి వశపరుచుకోవాలె

Everything is in the telling. A good novelist can make a good story out of almost anything

ఇంతకూ కవికి లోకాన్ని ఆనందసముద్రంలో విహరింపజేయడమే పరమలక్ష్యం కనక, అందుకోసం అతడెన్ని త్రోవలైనా తొక్కవచ్చు ప్రధానాంశాన్ని మరవకుండా అది రసం—


మద్రాసుకు



శాసనసభలో ప్రతికూలపక్షనాయకుడు మహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె రాముణ్ణి మీనన్, మద్రాస్ ప్రాంతసైనికాధి కారి మేజర్ జనరల్ ఎ ఎ రుద్ర, ఎయిర్ లోని రాయల్ ఇండియన్ విమానదళ గ్రూప్ కాప్టెన్ రాజారాంగార్లు ఫొటోలో కనపడుతున్నారు. పటేల్ కరచాలనం చేస్తున్నవారు రుద్ర




23 వ తేదీ సాయంత్రం ఐలెండు గ్రౌండ్సు
ఉపన్యసిస్తున్న సర్దా



సర్దార్ పటేల్ రాజాజీ హాలులోనే వాణిజ్యమండలులవారి విజ్ఞాపన పత్రానికి సమాధాన మిస్తున్న దృశ్యం గుంటూరుశ్రీనరసింహారావు, భక్తవత్సలం, మాధవమీనన్, సీతారామరెడ్డిగార్లు చిత్రములో కనపడుతున్నారు



రాజాజీహాలులో కాంగ్రెసు శాసనసభ్యులు, రాష్ట్రమంత్రులు, మైనప్పుడు ఉపన్యసించుచున్న సర్దార్ పటేల్ ప్ర




సర్దార్ వల్లభాయ్‌పటేల్ ఫిబ్రవరి 22-వ రాజాజీహాలులో చెన్నపట్నం స్త్రీ సేవాసమాజంవారి స్వాగతపత్రానికి సమాధాన మిస్తున్న దృశ్యము గవర్నర్ దంపతులు, ప్రధాని రామస్వామిరెడ్డి, ఎం ఎన్ క్లబ్బువాలా చిత్రములో కనపడుతున్నారు.



సర్దార్ పటేల్ గతనెల 22-వ ఉదయం త్యాగరాయనగరంలో ప్రధాని, అలగప్పచెట్టియారు, గవర్నరు, భాష్యమయ్యంగారు, అవి.




...ంలో ...రిగిన బహిరంగసమావేశంలో
...ర్ పటేల్




సర్దార్ పటేల్ వెనుక రంగాగారు దిగుతున్నారు స్వాగత మివ్వవచ్చిన
గవర్నరు దంపతులు పక్కన వున్నారు

పటేల్ ఆగమనం




ఆంధ్ర, తమిళనాడు జిల్లాల కాంగ్రెసు ప్రచారకులు సమావేశ
...రామస్వామిరెడ్డిగారు పక్కన ఆసీనులై వున్నారు



గత నెల 23 వ తేదీ సాయంత్రం జరిగిన బహిరంగసభలో ఉపన్యసించేనిమిత్తం ప్రత్యేకంగా నిర్మించిన వేదికపైకి
తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజనాడార్ గారి సహాయంతో ఎక్కుతున్న సర్దార్ పటేల్



...ధక్కర్ బాపా విద్యాలయంలో ఉపన్యసిస్తున్న దృశ్యం.
...లింగం, కూర్మయ్యగార్లు బొమ్మలో కనపడుతున్నారు



రాజాజీహాల్ ఆవరణలో మద్రాసు ప్రధాని రామస్వామిరెడ్డిగారు గత 22 వ సాయంత్రం సర్దార్ పటేలుకు ఇచ్చిన
విందు సందర్భంలో తీసిన చిత్రం. సర్దార్ పటేల్ పక్కన గవర్నర్ భావనగర్ మహారాజాగారు, ప్రధానిగారు కూర్చొనివున్నారు



'మరోప్రపంచంనుంచి వచ్చిన-మాయదారి మనిషి'

శ్రీ జోశ్యుల సూర్యకుమారి

ఒక రోజున భార్యాభర్తలు యిరువురు కలిసి ఒక గుర్రపు బండిలో ఒక పుణ్యక్షేత్రానికి బయలుదేరారు ఒక నది ఒడ్డున బండి ఆపి, గుఱ్ఱాన్ని విప్పి నీటి దగ్గరకు భర్త తీసుకు వెళుతున్నాడు భార్య నది గట్టుమీద కూర్చుంది. భార్య చాలా వాగుడు మనిషి ఒక యువకుడు ఆమె వైపు నడిచిరావటం చూసింది. అతన్ని పల్కరించి "ఏమయ్యా, ఎక్కణ్ణుంచి గాక?" అని ప్రశ్నించింది అతడు వుత్తరహిందూస్థానంనుండి దక్షిణ హిందూస్థానం చేరుకుంటున్నాడు నిజానికి కాని, ఆమె మాట లెఖచెయ్యకుండా "మరో ప్రపంచంనుండి వస్తున్నాను" అన్నాడు. ఈ సమాధానం విని ఆమె ఆశ్చర్యపడి తన చనిపోయిన కుమారుడు వుండే ప్రదేశం నుంచే, యితడు వచ్చి వుండవచ్చని తలపోసి "అయితే, నీవు మరోప్రపంచంనుండి వచ్చేనంటున్నావుగదా, మా కుమారుడు సూరిని ఎరుగుదువా?" అని ప్రశ్నించింది. ఈ ప్రయాణీకుడు బలే గమ్మత్తుమనిషి. "అతన్ని నే నెరక్కపోవటం ఏమిటి?" అని నవ్వాడు "అయితే ఎలా వున్నాడు" అని తిరిగి ప్రశ్నించింది. "పాపం, అతన్ని చూస్తే నాకు జాలేస్తూంది అతనికి వుదయం సాయంకాలం త్రాగడానికి కాఫీ కూడ సమంగా దొరకటం లేదు చుట్టలు చుట్టుకుందామంటే పొగాకు కూడా దొరకటం లేదు" అన్నాడు.

"అయ్యో, కొడుకా" అని కళ్లనీరు గ్రుక్కుకొని, తన డబ్బుల సంచి అతని చేతిలో పెట్టి "యీ సంచి మా వాడికి యియ్యినాయనా, తన తల్లి మాత్రం యింకా తనని మరిచి పోలేదని చెప్పు" అంది

"అమ్మా, మీరు చింతపడకండి, తప్పకుండ మీవాడితో చెప్తాను" అని వెళ్లిపోయాడు బాటసారి.

యింతలో భర్త రాగానే యీ వింత వార్త అతని చెవిని వేసింది. "ఎంత తెలివితక్కువపని చేశావే" అని అనటానికి కూడా అతడు ప్రయత్నించకుండా వెంటనే యువకుడు పోయిన మార్గాన గుఱ్ఱం మీద పరుగెత్తాడు.

యువకుడు వెనక్కిచూసి, గుఱ్ఱం మీద, ఎవరో తనని తరుముకు వస్తున్నారని గ్రహించి, పరుగెత్తటం ప్రారంభించేడు రెండు ఫర్లాంగులు పరుగెత్తాడుగాని, అప్పుడే గుఱ్ఱం వస్తూన్నధ్వని వినబడుతూంది. ఏదో ఒక వుపాయం చేత తప్పించుకోవాలిగాని, యీ పరుగు లాభంలేదని, దగ్గరగా ఒక చెట్టు క్రింద జోళ్లు కుట్టుకుంటూవున్న గోడారివానిని చూసి, వాని దగ్గరకు పరుగెత్తి, "జోళ్లు కుడతావా" అని అడిగేసరికి "బాబయ్యా, బాగాకుట్టగలను" అన్నాడు వాడు.

"నేను ముఖ్యంగా నీకు సలహాయియ్యటానికి వచ్చేను ఒక భాగ్యవంతుని భార్యయొక్క జోడు నీవు కుడతానని చేప్పేవట యింకా యివ్వలేదట. ఆ ధనవంతునికి కోపం వచ్చి, నిన్ను చంపటానికి కత్తిపట్టుకు వస్తున్నాడు" అన్నాడు

ఈ మాటల్లోని, నిజాన్ని ఆలోచించటానికి ముందుగానే అతన్ని భయం ఆవరించింది గోడారివాడు తన సామాను వదిలి, అదే పరుగెత్తనారంభించేడు యింతలో యీ త్రికుడు గుఱ్ఱాన్ని దిగి, గోడారివాని స్థలంలో కూర్చుని జోళ్లు కుడుతూన్నట్టు నటిస్తూన్న, మోసగాణ్ణి "ఏరా గోడారీ, ఎవరైనా యిటు ప్రక్కనుంచి పరుగెత్తటం చూసేవా? అని ప్రశ్నించేడు

"బాబూ, ఎవరో పరుగెత్తటం చూశాను యీ సరికి చాలా దూరం పోయి వుంటాడు మీరు పరుగెడితే దొరకవచ్చు" అన్నాడు

"గుఱ్ఱం యింక ఎంత మాత్రం పరుగెత్త లేకుండా వుంది. దీనిని యిక్కడ యీ చెట్టుకు కడతాను. నేను పరుగెత్తిపట్టుకుంటాను ఆ మోసగాణ్ణి నేను వచ్చే వరకూ దీనిని మాత్రం జాగ్రత్తగా చూడు" అని వెళ్లి పోయాడు. అసలు గోడారివాడు, ముసలివాడు అవటం మూలంగా త్వరగా పరుగెత్త లేకపోయాడు "నా భార్య యిచ్చినసంచి యిస్తావా, లేక నిన్ను యమలోకాని పంపనా అని గద్దించాడు.

ముసలి గోడారి ఏడ్చి "అయ్యా, యిందలో ఏదో పొరపాటు వుంది నీ భార్య నాకు ఎంత మాత్రం ధనపు సంచి యియ్యలేదు" అన్నాడు భాగ్యవంతుడు గోడారివాని జేబులు వెదకి, ఏమీ కానరాక పోవటం చేత, మోసగింప బడ్డానని గ్రహించాడు.

తిరిగి యిద్దరూ, గోడారి వాని దుకాణం దగ్గరకు వచ్చేరు అక్కడ యిది వరకు తాను చూసిన గోడారివాడుగాని, గుఱ్ఱం కాని లేదు అప్పుడు గ్రహించాడు, రెండవసారి తాను మోసగింపబడటం కాని ఏమి చెయ్యగలడు విచారిస్తూ భార్య దగ్గరకు వచ్చేడు.

భార్యను చూసి నవ్వి "ఏమేవ్, గుఱ్ఱాన్నికూడా నీవు డబ్బుల సంచీ యిచ్చిన ఆసామీకే యిచ్చేను అతడైతేనే, గుఱ్ఱాన్ని ధనాన్నికూడా మన కుమారునికి యియ్యగలడు. మన కుమారుడు మరోప్రపంచంలో నడిచి దూరప్రయాణాలు చెయ్యటం కష్టమని ఆలోచించి గుఱ్ఱాన్నికూడా యియ్యమన్నాను" అని వ్యంగ్యంగా అన్నాడు.

అతని భార్య మాత్రం, యిప్పటికీ తన తెలివి తక్కువతనాన్ని గ్రహించలేదు. కుమారుడు మరోప్రపంచంలో పడే కష్టాలు వూహించి ఏడుస్తూ "మీరు ఒక్క గుఱ్ఱాన్నే పంపారని విచారిస్తున్నాను బండికూడా పంపలేకపోయారా" అంది. భర్త పిచ్చివాడి మాదిరిగా నవ్వి, తన భార్యవంటి తెలివి తక్కువ మనిషి యింక పుట్టబోదని అనుకున్నాడు.

దమ్మిడీతో పెండ్లి

శ్రీ కొర్నెపాటి వెంటేశ్వరరావు

అనగా అనగా ఒక ఊరిలో ఒక పొట్టి పిల్లవాడు వున్నాడు ఆ పిల్లవాడు ప్రతిరోజు సాయంకాలము పూట ఆటలు ఆడుకొనుచుండేవాడు అదే విధముగా ఒక రోజున ఆడుకొనుచుండగా ఆ పిల్లవాడికి ఒక దమ్మిడీ దొరికినది దొరికిన వెంటనే యింటికి వెళ్లి, అమ్మా, అమ్మా! నాకు ఈ రోజున ఆటలు ఆడుకొనుచుండగా ఒక దమ్మిడీ దొరికినదే! అయితే ఏమి చేయ మంటావురా? అది కాదే, నాకు ఈ దమ్మిడీతో పకోడీలు వండి పెట్టవే, అని వాళ్లమ్మతో చెప్పినాడు ఓరి యధవా! దమ్మిడీతో పకోడీలు యట్లా వండి పెట్టనురా? నీకు ఎందుకు, నేను ఈ దమ్మిడీతో పకోడీలుకు కావలసిన వస్తువులన్నియు తెచ్చిపెట్టెదను అని చెప్పి వెంటనే ముందు అడవికి వెళ్లి కట్టెలు తెచ్చియిచ్చినాడు. తరువాత ఒక అంగడిదగ్గరకు వెళ్లి ఏమండీ? షావుకారుగారూ, నాకు నాలుగు సేర్ల సెనగపిండి నాలుగు వీశల నూనెను యివ్వమని అడిగినాడు.

ఆ ప్రకారమే షావుకారుగారు యిస్తూవుండగా, ఆ నాలుగు సేర్ల సెనగపిండిని, నాలుగు వీశల నూనెను తన రెండు ముక్కులలో పోయించుకొని రెండు ముక్కులకు బిరడాలు పెట్టుకొని, షావుకారుగారు డబ్బు అడుగగా యిదిగోనండీ మీ డబ్బు అని మొలలో చెయ్యిపెట్టి దమ్మిడీ తీసి యివ్వబోయినాడు భలే బాగా వుందిలే యిప్పుడు యింతకూ వాటికి అయినంత డబ్బు యిస్తావా? లేక నా వస్తువులు తీసుకోమంటావా? అని షావుకారుగారు అడిగినారు. నా దగ్గర దమ్మిడీకన్న ఎక్కువ లేదు. కావ యునంటే దమ్మిడీ యిస్తాను, లేకపోతే మీ వస్తువులు చీది యిస్తాను అని, చీది యివ్వబోయినాడు. అప్పుడు షావుకారు యీ పిల్లవాడు వట్టి పోక్రివాడుగా వున్నాడే అని అనుకొని ఆ వస్తువులు వద్దూ నీ దమ్మిడీ వద్దు అని చెప్పినాడు వెంటనే ఆ వస్తువులు యింటికి తీసుక వెళ్లి వాళ్లమ్మకు యిచ్చి, మరల వెంటనే మరి ఒక అంగడికి వెళ్లి మిగతా వస్తువులుకూడా తీసుకొని పైమాదిరిగా కొంతసేపు సంభాషణ జరిపి దమ్మిడీ యివ్వబోయినాడు. ఆ షావుకారుగారు కూడా నీ వస్తువులు వద్దు నీ దమ్మిడీకూడా వద్దని వెళ్లిపొమ్మని చెప్పినాడు వెంటనే ఈ మిగతా వస్తువులుకూడా తీసుకొని వచ్చి వాళ్లమ్మకు యిచ్చినాడు. ఆ తెచ్చిన వస్తువులన్నిటితోను వాళ్లమ్మ పకోడీలు వండి పెట్టినది లక్షణంగా తింటూ వుండగా—అమ్మా అమ్మా నాకు పెండ్లి చేసుకొనవలెనని కుతూహలంగా వున్నదమ్మా అని అడిగినాడు. ఓరి వెధవా? ఎంత తెలివి తక్కువ పిల్లవాడివిరా అని, ఏదో దమ్మిడీతో పకోడీలు చేయించుకొని తిన్నావని, దమ్మిడీతో పెండ్లికూడా అవుతుందా అని, మనకా తినుటకు తిండి లేదు కట్టుకొనుటకు బట్టా లేదు. నీవా అందవికారుడవి. మరి యింకా నీకు ఎల్లా పెండ్లి అవుతుం దిరా అని పై విధముగా నీతి వాక్యములు బోధించినది. అమ్మా, నాకు ఈ నీతి వాక్యములతో పనిలేదు. నేను ఈ దమ్మిడీతోనే పెండ్లి చేసుకొని, పెండ్లము ను తీసుకొని వచ్చి నీకు చూపించెదను అని చెప్పి బయులుదేరి వెళ్లినాడు

వెళ్లుతూ వుండగా నగముదారిలో ఒక పెద్ద చెరువు కనిపించినది వెంటనే ఆ చెరువుదగ్గరకు వెళ్లి; ఆ చెరువులోని నీరంతా రెండు ముక్కులలోనికి పీల్చుకొని, ఒక ఏనుగుని, ఒక సింహామును రెండు ముక్కు రంధ్రములకు అడ్డముగా పెట్టుకొని రాజుగారి ఆస్థానమునకు వెళ్లి, ఏమం

(17-వ పేజీ చూడుడు)

'పులి'

శ్రీ జి సి వి రమణారావు

'పులి' వంటివాడు పోయ్యాడు, 'పులి' కడుపులో మేక పిల్ల పుట్టింది 'పులి'ని చూసి నక్క వాతలు వేసుకున్నట్లుంది అని ప్రతిదినం వింటుంటాం వ్యవహారంలో.

'పులి' వంటివాళ్లు మునుపు. 'పులి' పాలు కోరినా తెచ్చిచ్చే సామర్థ్యం, 'పులి' మీసాల్లో ఉయ్యాల్లూగే సాహసం కలిగినవాళ్లు 'పులి' వేటలో అందె వేసిన చేతులు, 'పులి' మీద పుట్రలా కష్టంమీద కష్టం రానీ 'పులి'కో పోడ మూసినట్లుండేది వాళ్లకు. 'పులి' పంజావంటి దృఢముష్టి ప్రహారంతో 'పులి' గోళ్లంటిపదునైన కత్తుల్తో 'పులి' తోలు ధరించే ముక్కంటినైనా ఎక్కటికయ్యంలో నిర్జించేవాళ్లు. బొబ్బిలి బెబ్బులి (పెద్ద 'పులి') తాండ్ర పాపారాయుణ్ణొకణ్ణి గురుగుసివాళ్లంటూవుండరు. ఆ 'పులి' ల్లలు కారిప్పుడు కనిసం చిగురు 'పులు'లైనా కారు. 'పులి' కడుపులో చలిచీమలు పుట్టినాయి.


ఇంట్లో 'పులి', బయట పిల్లి ఒకాయన, బయట 'పులి', యింట్లో పిల్లి యింకో ఆయన ఈ రెండో ఆయన యింట్లో ఆడవాండ్లు ఈనిన 'పులి' లా ప్రతిదానికీ విసుక్కుంటూ పడ్తుంటారు. 'పులి' బోనువంటి యిల్లు విడిస్తే 'పులి' నోట్లోనుంచి తప్పించుకొని తోడేలు నోట్లో పడ్డట్టు కచేరిలో అధికారి బారి పడ్తాడు. 'పులి' నోటి కండలా అక్కణ్ణుంచి తప్పించుకొని బయటికి వస్తే 'పులి' చారల చీర తెస్తే తప్ప ఆడ 'పులి' యింట్లోకి రానీదు.

'పులి' విశిష్టజంతువు. ఉపాయశాలి. నమ్మరానిది 'పులి'మీద నమ్మిక, పుట్టమీద పడక అంటూరించుకే. 'పులి'కి నక్క నమ్మకమైన మంత్రి 'పులి' వెంట వస్తుదు అనిసామెత యిందుకే.

'పులి' వనవాసంలోనే కాకుండా పట్టణవాసాలలోనూ పేరు తెచ్చుకుంది. కారాగారవ్యవహారాల్లో. మచ్చుకు, 'పులి' హారం కే పడి చావని వాడెవడు? 'పులి' బొంగరాలంటే మా ఆవిడ చెవి కోసుకుంటుంది. 'పులి'స్తే మజ్జిగ బలే యిష్టం నాకు. మా అమ్మాయికీ అంతే. 'పులి' కడుపులో చలిపిల్ల పుట్టునా మరి?

'పులి' వ్యాఘ్రరూపం, సద్యస్స్ఫురణ, బలోద్ధత్యం సమయస్ఫూర్తి, ఉపాయశాలిత చూచి కవిరాజులు మృగరాజుకీని గౌరవం ప్రసాదించారు. మేఘగర్జాస్వనగాంభీర్యం, శీఘ్రగామిత్వం, ఉద్ధతి, ఒడుపు కలిగి శార్దూల విక్రీడితం క్రుద్ధవ్యాఘ్రగమనాన్నే పోలి వుంటుంది.

'పులి'పెరి మనిషి మొగాని కెంతందవికారం కలిగిస్తుందో 'పులి' ఇంత పేరుకూ గిలితీరని మచ్చగా ఏర్పడింది. 'పులి'గాని కన్నా గిలిగా డెక్కువ అనే అప్రథ శిలాశాశ్వతంగా నిలిచిపోయింది. 'పులి'ష్టా బింక.



తాళ్ళపాకవారి పదములు

శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

౧౬

అన్నమాచార్యుల రచన (సంపు 3, ప ౮3)

శంకరాభరణం రాగం - ఆదితాళం

[పల్లవి]

(౧) సా పమ గాపమ గరి సా,ని । సస గరి గా,,
పా ప ము లె సం బళ మెపు డు

(౨) సా సనిధప పపమగపమగరి । ససగరిగా,,
పా ప ము లే సం బళ మెపుడు

(౩) సా సనిధరి సనిధప పమగరి । సరిగమపమ గా గమరి
పా ప ము లె సం బళ మె పు డు ఈ

(౧) సా,మ గమపపమా । పధని పా పమధప పమగరి
ఆ పదబడి నే నల సే నా

(౨) సా,మ గమపప పనిధని । సనిధని పా,మ గమపధపమగరి
ఆ పదబడి నే నల సే నా

(౩) ససరిగ మపధని ససి రిగ మగరిస । సని గరి సనిధరి సనిధప పమగరి ॥ పాప॥
ఆ పద బ డి నే న ల సే నా

[చరణం]

(౧) ,గమ ప పాపప । మ మ పాధని పా,మ మగగా
విన్న పురాణము లెటువలె విన్నా
,గమధప పమ గమ గరి సని । సరి గమ పా,,
మన్న మను వు ది మ్మరి త న పే

(౨) ,గమపా పమ పధాపమ మ । పమ పస సనిపా పమగా మగసస
ఎన్ని పు రా ణ ము లె టు వ లె వి న్నా
గరి గమ పధ ధప ధప మగ పమగరి । సరిగమధపమగ మాపా
మ న్న మ ను వు ది మ్మరి త న పే

(౧) ,సా సని ధపధప మగ గాపమ । పప పాధని సససా
న న్న నే నె కా న గ లే న టనా

(౨) సా సని ధప ధప మగ గసారి । గాపమ పాధని ససి సనిధప
న న్న నే నె కా న గ లే వ ట నా

(౩) ధని సా సని ధప ధపమగ పమగరి । నిస రిగ మపధని సనిగరి సా
న న్న నే నె కా న గ లే న ట నా
,సస నిధ పధని । స ధని పా,మ గమధపపమగరి ॥పాపము॥
వి న్న వి ను కు ల కు వె ఱ చే నా

ఇట్లే ఈ క్రింది చరణాలు:-

(౧) ఎండలు పెద్దల - నెట్ల గొలిచినా
నిండల నామతి - నిలిచీనా?
కందు వెతిగి చీ - కటికి దొలగ నట,
అందపు బరమిక - నందేనా? ॥పాప॥

(౨) తిరువేంకటగిరి - దేవుడె పరమని
దరిగని తెలివిక దాగీనా?
తిరముగ నిను జిం - తించిన చింతే
నిరతము ముక్తికి - నిధి గాదా? ॥పాప॥

లఘుటీక: ఏదో ఆపత్తు వచ్చినప్పుడు కవి చేసుకొన్న హృదయాశ్వాసన ఇది.
సంబళము=జీవనము నడిపే భత్యం నా జీవితాన్ని నడిపే జీతం పాపమే అట్లుండగా ఆపదలకో పాలుపడి ఫల మేమి?
మన్న మనువు=బ్రతికిన బ్రతుకు
విన్న వినకులు=ఇతరు లాడగా విన్న మాటలు నా స్వరూపము నాకే తెలియదు. ఇక తక్కినవం గమంటే నా కేమి భయము నిక?
నిండలనామతి=నిండలకే తగిన నా బుద్ధి.
కందువ=గమ్యస్థానము చీకటి=అపమార్గము.
తెలివిక దాగీనా=ఇంక మీద తెలివి ప్రకాశింపక మానదు

ముద్రితపాఠములు: వీనుకులకు; నిలిచినా, పరమింకనదేనా; తెలియింకదాగినా; ముక్తికినిధి.

స్త్రీ హృదయం

(11-వ పేజీ తరువాయి)

నీళ్లు కావాలా" అన్నాను ముక్తసరిగా కాని గానసభకు వెళ్లడం పడదేమో అని దిగులుగా మాత్రం లేకపోలేదు. ఆయనేమీ మాట్లాడలేదు అక్కడే ఓక కుర్చీమీద కూర్చున్నారు

"ఈ వీధిలోనే ఎక్కడో గానసభట" వెళ్లివస్తామన్నాను "ఓ నీ ఆనందం, నీ యిష్టం అన్నారు మెల్లగా అంతే నేనూ పిల్లలూ రాధా గానసభకు బయలుదేరాము ఆయనని రమ్మనలేదు ఆయన వస్తానని అనలేదు రాత్రి పదిగంటలకు కచేరి అయిపోయింది అంతా లేచాము రాజారాం మమ్మల్ని కలుసుకొన్నాడు అక్కడ రాధ మొగుడితో - "బావగారు వచ్చారు అక్కయ్యను పిల్లలను తీసుకొనివెళ్లడానికేమో" అంది ఆ మాట వినేసరికి అంత వరకూ ఉత్సాహంగా ఉండేమనిషి - మౌనంగా ఊరుకొన్నాడు మాతోనే నడిచివస్తున్నాడు వీధిలో బాగా చీకటిగా ఉంది నా ప్రక్కనే నడుస్తూ నా వీపు - నా పిరుదులు - నా భుజం నొక్కుతున్నాడు గట్టిగా ఒకటి రెండుసార్లు నా రొమ్ముమీద కూడా

ఇంటికి చేరాము అరుగుమీద పడకకుర్చీలో ఆయన నిద్రపోతున్నారు ఇందాక సరిగా చూడలేదుగాని వారి ముఖంలో - వాలకంలో నా కదోలాగ - చిక్కినట్లు - బాగా అలసియున్నట్లు కనిపించింది రాజారాం లేపాడు లేవండి ఎప్పుడు వచ్చారు? భోజనం చేద్దామని అన్నాడు "ఆకలి గాలేదోయ్ నన్ను పడుకోనియ్యి అన్నారాయన" "ఏం వంట్లో బాగాలేదా" అని ప్రశ్నించాడు రాజారాం "అబ్బే అదేమీకాదు ఏదో మధ్యాహ్నం అదీ ఇదీ తిన్నాను అంతేగాని మీవద్ద మొహమాట మేమిటోయి అన్నారు"

హాలులోనుంచీ అన్నీ విన్నాను నావద్దకు రాజారాంవచ్చి-ఏమమ్మా ఆయన భోజనం చేయరట "ఆకలి లే"దన్నారు అని అన్నాడు ఆమాట వినిరాధ పరుగెత్తుకొనివెళ్లి - లేవండి కొంచెమే తిందురుగాని అని బ్రతిమాలింది "అమ్మాయీ మీదగ్గర నాకు మొహమాటమా! ఆకలి లేదమ్మా నన్ను పడుకోనీయండి" అన్నారు ఆయన రాత్రే నే క్షేమసమాచారాలు - మంచిచెడ్డలూ నే నడుగలేదని నామీద కోపం అడిగితే తన శ్రమ అంతా ఏకరువు పెడతారు గానసభకు వెళ్లడం పడదు అందుకని నేను కావలసే అడుగలేదు ఇప్పుడు కూడా భోజనానికి లేవండి అని అనడానికి - బలవంతపెట్టడానికి నాకు ధైర్యం కలగలేదు ఒకవేళ నామీద కోపమైతే నన్ను తిట్టినా కొట్టినా సరేగాని చుట్టాలింటిలో యిల్లా ప్రవర్తిస్తూ వాళ్లకు కూడా అసహ్యం కలగజేసే ఆయనస్వభావం నాకు కోపం తెప్పించింది ఎప్పుడు కూడా యీ మొగుడు పెళ్లాము యిల్లాగే ఎడమొగాలు పెడమొగాలుగా ఉంటారని వారు భావిస్తారనీ ఇంటివద్ద ఎంత ప్రేమగా ఉంటేనేమి, నల్గురిలోకి వచ్చేటప్పటికే ఆయన ప్రవర్తన అందరితోపాటు నాకూ అసహ్యంగా తోచేది "నువ్వడగవమ్మా! భోజనానికి రమ్మని" అని రాజారాం నాతో అన్నాడు అతని బంగు ప్రేమకు మెచ్చుకుంటూ మా ఆయన తెల్వితక్కువతనమూ పెంకితనమూ నిరసించుకుంటూ ఆయన దగ్గరకు వెళ్లి - "భోజనానికి లేవండి అతను కనిపెట్టుకొని కూర్చున్నాడు మీకోసం" అన్నాను "అతను కనిపెట్టుకొని ఉన్నాడని తినమంటావా, ఆకలి లేకపోయినా తినమంటావా? అతనికోసం - నా ఆరోగ్యం చెడగొట్టుకోమంటావా? అన్నారు ముక్తసరిగా "మీ వేదాంతాలు - మీ మాటలూ నా కర్థంకావు మీ కెప్పుడూ ఇంతే అందులో ఇంకొకరింటికివస్తే ఇంకా ఎక్కువవుతాయి ఏమీ లేకపోయినా ఇవున్నాయి" అన్నాను విసుగుగా ఈలా గనడంలో - డబ్బులేనివాళ్లకు మనకే ఇంతంత నైక్కులూ - పెంకితనం ఉంటే ఇంక రాజారాం కెంత ఉండాలో అని నా మాట విని లేచి కూర్చున్నారు "నా మాటలు నీ కేమీ అర్థం కావు అర్థంచేసుకొందామని నీ కక్కర లేదు నీ భావాలూ నీమార్గం వేరు నా భావాలూ నా మార్గం వేరు వెళ్లు కనిపెట్టుకొని ఉంటాడు, ఏమనుకొంటాడో" అన్నారు

ఇంటివద్ద ఎప్పుడైనా ఆకలిలేదని అంటూ నా బుజ్జగింపుతో లేచి తినేవారు నాచేత బ్రతిమాలించుకోవడంకోసమే అప్పుడప్పుడు ఆకలిగా లేదని భోజనం చెయ్యకపోవడం - మీరు తినకపోతే నేనూ తిననని నే నంటే లేచి భోజనం చెయ్యడం ఇది మామూలు ఆయన స్వభావాన్ని నేను బాగా ఎరుగుదును పదిపన్నెండేళ్లనుంచి కాపురం చెస్తున్నాను అన్నీ ఎరిగివుండే ఇక్కడ ఆయన ప్రవర్తన నాకు అసహ్యంగా అసభ్యంగా తోచింది ఇంటివద్ద జరిగినట్లు ఇక్కడ అన్ని సదుపాయాలు ఎలా కుదురుతాయి? పెళ్లాం అస్తమానం కనిపించడంలేదనీ- తనతో సరిగా మాట్లాడడంలేదని అదనీ ఇదనీ అంటూ ఉంటే నాకు చెడ్డ అసహ్యం - కోపం కలిగింది మన ఆనందాలు మన ఇంటివద్దనే అని నేను-"ప్రతిచోటా ఉండితీరాలని ఆయన" ఇవే మా భిన్నభిన్న ప్రవృత్తులు ఆయన ఆ రాత్రి అరుగుమీదే పడుకొన్నారు, ఇంట్లో పడుకున్న మాకే ఎంతో చలి వేసింది ఆయనకు ఎంత చలిగా ఉన్నా మాట్లాడలేదు నేనుకూడా ఆయన ప్రవర్తనవలన కలిగిన క్రోధంతో జుగుప్సతో ఆయన విషయంలో కలుగ చేసుకోలేదు శాలువా ఉందో లేదో - లోపలికి వచ్చి పడుకుంటారేమో అని కూడ నేను వెళ్లి అడగనేలేదు

రాజారాం పడుకొన్నాడు రోజూ వలె నాకూ రాధకూ కథలు చెప్పడం, మమ్మల్ని వేళాకోళం చెయ్యడం, ఏమీ జరగలేదు నా భర్త ప్రవర్తన వారికి కష్టం కలిగించిందనీ అందుకే నాతోనయినా మాట్లాడడంలేదనీ నేను భావించాను హాయిగా శాలువా కప్పుకొని నిద్రించి ఉదయం లేచాను ప్రొద్దున్నే ఏడు గంటలకిముందే రాజారాం వెళ్లిపోయాడు రాధ కాఫీ టిఫెనలు పట్టుకొని వెళ్లి బావగారికి ఇచ్చి వచ్చింది అయనగారు ఏమీ మాట్లాడక స్వీకరించారు ఆరోజున రాధ తనే వంటచేస్తానంది నేనూ యీ కబురూ ఆ కబురూ చెప్పుతూ పైపనులు చేస్తూ ఆమెకు సాయపడుతున్నాను అంతేగాని మా ఆయన దగ్గరకు వెళ్లలేదు - ఆయనతో ఒక్కమాటయినా మాట్లాడలేదు ఆయన కంత కోపంవస్తే- నాకూ కోపం ఎందుకురాదు? ఓమాటు ఆయనే నన్ను పిలిచారు

"ఏమిటి? రాత్రి మొగుడు వచ్చాడనీ చలిలో పడుకున్నాడేమో అనీ, కష్టం సుఖం అనీ - ఏదో అనబోతూంటే నేను క్లుప్తంగా—

"ఏమోనండీ, పొరుగూరులో నా కిది సిగ్గు ఇన్నేళ్లువచ్చినా ఇంతమంది పిల్లలు పుట్టినా ఇంకా మొగుడితో - ఏకాంతాలూ - సరసాలూ అని వాళ్లనుకొంటారు నాకు సిగ్గు—

"మగడితో మాట్లాడడం - పలకరించడం కూడా సిగ్గేనా? అన్నారు

"మీరు రాత్రినుంచి కోపంగా ఉన్నారు అందుకని నేనూ రాలేదు అన్నాను"

"అయితే ఒకరు అనుకుంటారని - ఆక్షేపిస్తారని సిగ్గు భయమూ ఉంటుందా?"

"ఏమో నాకు భయమే—"

"ఎవరూ చూడరనే బాగా ధైర్యం కలుగుతే మాత్రం - నీకు భయం - సంకోచం లేదన్నమాట"

"అవు'నన్నాను ఆయన మాట ఒరిగా తెలుసుకోలేక

"సరే! ఇవన్నీ నాకెందుకులే నీయిష్టం నీది నీవు నీశీలం ఎంతో పవిత్రమైనదని గర్విస్తూ ఉన్నా - కొంచెం జాగ్రత్త-శ్రద్ధ తీసుకోనే నిల్లా గంటున్నానని నామీద కోప్పడకు నా ధర్మం నీ వజాగ్రత్తగా - అపాయస్థితిలో ఉంటే నిన్ను హెచ్చరించడం అంతే

ఆమాటలు విన్నేప్పటికి నాకు అరికాలిమంట నెత్తికి వచ్చింది పెద్దచిరాకు - విసుగూ కలిగాయి అన్నాను—"మీ కెప్పుడూ అనుమానాలే అందుకోసం"—అంటూ చెప్పబోతూవుంటే ఆయన "అనుమానం నీమీదకాదు రాజారాంమీద అతని తుంటరితనం నువ్వెరగవు యీ మధ్య హాస్పటల్లో రోగి సంరక్షణ కోసంకూడా ఉంటున్న ఓ నలభైయేళ్లదాన్ని బలవంతం చెయ్యబోతే ఆమె తిరస్కరించిందనీ - పెద్ద అల్లరిచేసిందనీ అంతా చెప్పుకుంటున్నారు అతని వాలకం చూస్తే అటువంటివాడేనని నాకూ అనుమానం కలిగింది ఆతుంటరితనం నీమీద ఆమాట అనేసరికి నాకు పెద్ద ఏడ్పు వచ్చింది ఎంత అనుమానం మనిషి, ఇటువంటి ఆయనతో "వేగడం ఎల్లా అని దుఃఖించాను ఆయన మళ్ళీ - ఏకాకినివైన నీవేమి చేయగలుగుతావు? ఇదే నా బెంగ "అతడు చేస్తున్న ఆదరణలో - వాత్సల్యంలో ఏదో మోసం ఉండి ఉంటుందని నా నమ్మకం" అన్నారు

"నేను నమ్మను ఇంట్లో ఇరవైయేళ్లకి పడుచుది, అందమైనది పెళ్లాం ఉండగా - ఇల్లా అనుకోవడం వట్టి మూర్ఖత్వం" అన్నాను

"మూర్ఖత్వం అనకో, కాని నిన్నింకొక్క క్షణంకూడా ఇక్కడ ఉండనియ్యడానికి నామనస్సొప్పుకోవడం లేదు నీకు ప్రపంచం అర్థం చేసుకొనే శక్తి లేదు ఇటువంటి వాతావరణంలో ప్రమాదం సూచించే చిహ్నాలు నాకు స్పష్టంగా గోచరించాయి మీ పరస్పర సంభాషణలూ - స్పర్శలూ - మనోభావాలు కనిపెట్టగల్గాను నేను వచ్చేసరికి నిహృదయం బాధపడుతూ ఉండడం గ్రహించాను రాజారాంకూడా నారాకవలన ఏదో బాధ పడుతున్నట్లుంది ఏమిటిది అంటే నువ్వు నామీదవిరుచుకు పడతావు"

"మీ అనుమానహృదయం - అన్నిటినీ శంకిస్తుంది సరే బుద్ధివచ్చింది లేవండి పోదాం మన ఊరు ఇంకెక్కడికయినా వెడితే ఒట్టు - బాగా బుద్ధి చెప్పారు అన్నాను కఠినంగా "సరే నీవు కోపిస్తావనీ - ఏదో అనుకుంటావని నేను నాహృదయం - నా అనుమానం దాచుకోలేను ఇది నువ్వెరుగుదువు "ఏదో వంక పెట్టుకొని నన్నడానికే వస్తారు అందుకనే మీరు వచ్చారంటే ఏదో తుప్పివేస్తారు నెత్తిమీదనని భయంతో చాలాజాగ్రత్తగాఉంటాను మీతో మాట్లాడడానికే భయం ప్రయోజకత్వం - సంపాదనా - ఏమీ లేక పోయి నా ఇటువంటి వున్నాయి నన్నేడ్పించటానికి ఏ దోషం ఎరుగని నన్ను అల్లా చూసావు ఇల్లా నడిచావని దెప్పిపొడవడం మీకు సరదా ఇంతకూ నా ఖర్మ అని ఏడ్చాను

"ఏడవకు, విను"అని ఏదో చెప్పబోతూ ఉంటే - "నేను" ఊరుకోండి మీ మాటలూ మీరూను ఇంట్లో దానికన్న నే నెక్కువదాన్నా నా - పిల్లలు గలదాన్ని నన్ను అమ్మా అమ్మా అంటూ ఉన్నవాడేదో చేస్తాడట" అన్నాను

"అందులోనే ఉంది అంతా అక్కా, అమ్మా అంటూ కనిపించే తుంటరు లెందరో ఉన్నారు కొంతమంది కది సరదా గోముఖ వ్యాఘ్రంలాగ వాళ్ళపనులు వాళ్లు చక్కబెట్టుకుంటూ ఉంటారు ఎదుటి వాళ్ల సంసారాలు కూలద్రోయడమే వాళ్ళపని" అన్నారు

"అనుమానపిశాచం బాగా తలకెక్కి మిమ్మల నిల్లా పేలిస్తోంది పిల్లలుగలదాన్ని వయస్సు మళ్లినదాన్ని నా మీదే మీకింత అనుమానంగా ఉంటే తన పడుచుపెళ్లాంమీద రాజారాంకెంత అనుమానం ఉండిఉండాలి మీ రింట్లో ఉన్నారని అనుమానించి తనూ కూర్చోడే ఇంట్లో అదీగాక నా సంగతి - నా క్షేమం మీరు బోధిస్తేనే గాని నాకు తెలియక పోలేదు నేనేమీ చిన్నపిల్లనూ కాదు తన్నశీలం తనే కాపాడుకోవాలిగాని ఒకరు చెప్పారని చెప్పలేదని ఉండదు గదా నిజంగా స్త్రీ తల్చుకుంటే మగవాళ్లెంత గింజుకు కొట్టుకొన్నా, ఎన్ని రక్షణలు కల్పించినా ఆపుచెయ్యగలరా?"

నా దోరణి తీవ్రరూపం దాల్చింది ఇది గ్రహించి ఒక క్షణం ఆగి ఆయన, అన్నపూర్ణా చాలు ఏదోమనసు పట్టలేక ఇంతదూరం వెళ్లాను నీమనస్సుకు నొప్పి కల్గించాను నీనిజాయితీ శంకించినందుకు - పశ్చాత్తాప పడుతున్నాను నీ శీలం శంకించిన నా దోషానికి భగవంతుడు ప్రతిఫలం నా కిస్తాడులే మహా అసహ్యకరమైన వ్యాధులు నాకు సంప్రాప్తింప జేస్తాడులే పొరపాటు క్షమించు" అన్నారు ఆయన ఉద్దేశ్యం నేను గ్రహించలేక పోయాననీ, ఎంత చెప్పినా అర్థం చేసుకోలేనని, నా మనస్సుకు కష్టం కలిగిందని గ్రహించారు అంతే ఇంకేమీ అనలేదు విచారముఖంతో బయటకువెళ్ళిపోయారు నాశీలం నేను జాగ్రత్తగా కాపాడుకుంటూ ఉన్నా నాభర్త ఇంత శంకించడం నాకు నిజముగా కష్టంగానే ఉంది రాజారాం రాకుండానే భోజనం చేశారు బజారుపని ఉందని చెప్పి ఇంటికెళ్లిపోయారు యీ సంగతి సాయంకాలం హాస్పటలునౌకరు వచ్చిచెప్పాడు

రెండు మూడు రోజులైంది ఆవేళ బాగా ముసురుపట్టి వర్షం కురుస్తోంది చలిగాలి విస్తోంది రాత్రి భోజనాలు పెందరాళే చేసి పడుకున్నాము రాజారాంకూడా ఎక్కడికీ బయటకు పోలేదు 8 గంటలకే పడుకున్నాడు ఇన్నిఏళ్లు వచ్చినా, ఇన్నాళ్లనుంచి కాపురం చేస్తున్నా నా హృదయం ఎటువంటిదో నా భర్త గుర్తించలేక పోయారని, ఆయన శంకాస్వభావం మారలేదని, యీ విషయమే ఆలోచిస్తూ పడుకొన్నాను యీ రెండురోజులూ రాజారామ్, రాధా అంత సంతోషంగా లేరు మా మూలాన్ని వారికీ కష్టం కలిగిందని, ఇంక మా ఊరు వెళ్లిపోవాలనీ ఆలోచించాను రెండు గంటల ఆ ప్రాంతంలో నాకు మెలకువ వచ్చి కళ్లు తెరచి చూచాను నా మంచంమీద ఎవ్వరో కూర్చుని యున్నట్లు, నా బుగ్గలూ, పెదిమెలు, నా సర్వావయవాలూ నిమురుతూ ఉన్నట్లు తోచి ఉలిక్కిపడ్డాను దీపం లేదు అంతా చీకటిగా ఉంది నేను లేవబోయాను. కాని ఆ వ్యక్తి లేవనీయలేదు గుర్తించాను అతడు రాజారామే నా మీద పడుకొని నా బుగ్గలమీద, కళ్లమీద ముద్దులవర్షం కురిపిస్తున్నాడు ఆత్రంగా "నేను-పో, తప్పు" అని గద్దించాను. అతడు లేవలేదు. మళ్లీ గెంటివేశాను అతడు కదలలేదు గట్టిగా కేకలుపెడితే, అల్లరిచేస్తే, అతని తోపాటు నాకూ అవమానం తప్పదు మళ్లీ జన్మలో యీ గుమ్మం త్రొక్కి చూడడానికి వీలు లేదు ఈ కాస్సేపూ కళ్లు మూసుకుంటే రెండవ్వాడికి తెలియబోదనీ, నా సతీత్వం సచ్చరిత్రతకు భంగం కలగదనీ యోచించాను నా ధ్యేయం నా యీపని ఇతురులకు తెలియకుండా ఉంటే చాలు అంతే రాధకు తెలిస్తే ఆమెదృష్టిలో నుంచి జారిపడి పోతాననే భయం మాత్రం వేసింది ఆ భయంతోనే "రాధ వస్తుంది" అని నెమ్మదిగా అన్నాను యీ రెండు మాటలు కూడా చాల ప్రయాసపడితేనేగాని నోటినుంచి రాలేకపోయాయి "రాధభయం లేదు గుర్రెపెట్టి నిద్రపోతోంది" అనే అతని సమాధానం నాకు తాత్కాలికంగా తృప్తికల్గించింది ఆ చలిరాత్రిలో అన్నివిధాలా ఆకర్షణీయుడు

వచ్చి నన్ను ముట్టుకొనడం బ్రతిమాలడంతో నాలోనూ ఏదో చెప్పరాని మైకం కలిగింది ఆ క్షణంలో నేను పొందియున్న సౌఖ్యం ఇంతకు ముందెప్పుడూ ఎరుగను నూతనత్వంలో ఎంత హాయి ఉందో అవగతమయిందిప్పుడు నాకు

రాజారాం నావద్దనుంచి వెళ్ళిపోయ్యాక నా కనేకభావాలు కలిగాయి ఇన్నాళ్లనుంచీ ఎంతో భద్రంగా - ప్రాణప్రదంగా కాపాడుకుంటూ వచ్చిన దివ్యరత్నాన్ని ఆలోచనలేక, మనస్సు దృఢత్వంలేక, రాగిపైసల కమ్మి వేశానే అనీ రాజారాం ఇంతదుష్టుడనే నా భర్త మెత్తుకొన్నారనీ, అందుకే జాగ్రత్త జాగ్రత్త అనీ హెచ్చరించారనీ, ఇప్పుడెందు కంగీకరించావా అనీ, పతితురాలనైపోయానని వాపోయాను. నేనే కాదు ఇటువంటి పరిస్థితులలో అంతా ఇంతే నని ఓదార్చుకొన్నాను

ఉదయం అయింది చిరునవ్వునవ్వుతూ నేనూ రాధా ఉన్నచోటికి వచ్చాడు రాజారాం ఎంచేతనో అతన్ని చూడగానే నా హృదయం జల్లుమంది "ఏమమ్మా, రాత్రి ఎంత చలివేసిందో నువ్వు పడుకొన్న హాలులో కిటికీతలుపు తీసే ఉంది నీకు చలివేయకుండా నేను మూశాను నువ్వెరగవు" అన్నాడు రాధ నవ్వుతూ "మీరు డాక్టరులు చలిలేకుండా మందువేస్తారు మాకు ఇంక చలి ఎందుకుంటుంది? అవునా అక్కయ్యా? అంది రాధకు తెలిసిపోయిందా అని ఆమె కేసి తేరిపార చూసాను సమాధానరూపంగా కొంచెం నవ్వాను

ఇంక చెప్పేదేమున్నది? రోజూరోజు వచ్చి బలవంతం చెయ్యడం నేనొల్లరి, అవుతుందనే భయంతో అంగీకరించ్డం, మళ్లీ బుద్ధిచెప్పుకోవడం, రోజూ ఇల్లాగే జరిగిపోతోంది రాధకేమైనా తెలిసిపోలేదు గదా అని ఆమెను అనేకవిధాల పరీక్షించాను ఆమె కేమీ తెలియలేదనీ నమ్మకం కలిగాక ధైర్యం కలిగింది ఎట్లయినా ఇంక ఇక్కడనుంచి వెళ్లిపోవాలని - ఇక్కడే ఇంకా ఉంటే యీ రహస్యం వెల్లడి అయిపోతుందనీ సంకల్పించుకొన్నాను

ఇల్లా గయిదు రాత్రులు గడిచాయి మా ఆయన వచ్చారు ఆయన్ని చూడగాన్నే నాకు గుండెల్లో బాకుతో పొడిచినంత బాధ కలిగింది ఇదివరకు లేని ప్రసన్నముఖంతో ఆయనతో మాట్లాడాను ఆయన మహానందంతో పొంగిపోయ్యారు నేనంటే ఆయన కెంతో ప్రేమ నా సుఖంకోసం, నా చిరునవ్వుకోసం ఆయన ఎంతో కోరుతూ ఉంటారు నన్ను విడిచి ఉండడమంటే ఆయనకు పెద్ద కష్టంగా బరువుగా ఉంటుంది ప్రతిరోజూ నేనాయన చూపునుంచి, బాహుపంజరంనుంచి దూరంగా ఉండకూడదని ఆయన భావం నేనిప్పుడు చేచేత్తలా ఎంత ద్రోహంచేశానో ఆయనకు తెలియదు నా కృత్రిమ ప్రేమనటన ఆయన తెలుసుకోలేకపోయారు మాటల ప్రస్తావనలో తనకు చాలా ఇబ్బందిపడవలసి వస్తోందని, రెండు రోజులనుంచి అసలు భోజనమే చేయలేదని ఆయన అంటూఉంటే నాకు ఏడుపు వచ్చింది రేపు వెళ్లిపోదామని ఆయన చెపితే ఎన్ని ఆటంకాలు వచ్చినా రేపు వెళ్లిపోదామని నేనూ అన్నాను

భోజనము లయినతర్వాత మా ఆయన రాజారాంతో, రాధతో రేపు కుటుంబాన్ని తీసుకు వెడ్తామని చెప్పారు ఇన్నాళ్లవరకు ఇంటిలో పెట్టుకొని, ఇంత గౌరవం ఇంత ఆదరణ చూపించినందుకా దంపతులను చాలా ప్రశంసించారు ఇంకా యీ ధోరణిలోనే - యీ కాటకం రోజుల్లో మాస్టరీజీతంరాళ్ల మీద కుటుంబపోషణ చాలా దుర్భరంగా ఉందనీ, చేసిన అప్పులు తీర్చలేకపోతున్నాననీ ఎల్లాగైనా రెండువందల రూపాయిలు సాయం చేస్తే, మళ్లీ త్వరలోనే ఇచ్చివేస్తాననీ దీనంగా అడిగారు లెఖ్ఖ సర్దుబాటు చేస్తాననీ, ప్రయాణం సంగతి రాధతో చెప్పి తీసుకువెళ్లవచ్చుననీఅంటూ రెండువందల రూపాయిలు తెచ్చియిచ్చాడు నేనా రోజున రాజారాంని తిరస్కరించియుంటే ఇంత సహాయం రాజారాంవల్ల లభించియుండేదికాదని, నేను చేసింది కుటుంబాన్ని రక్షించుకోడానికి మంచిమార్గమైనదనీ కొంచెం తృప్తిపడ్డాను

నేనా రాత్రే మాటా ముల్లే సర్దుకొన్నాను బంధువులకు సహాయం చేయడం తన విధి అనీ, యిదో పెద్దత్యాగం కాదనీ యీ సొమ్ము తిరిగి తన కివ్వనక్కరేలేదనీ రాజారాం అనే మాటలు ఆలోచిస్తూంటే - నా "స్వీకృతి" కిది ఫీజు రూపంలో ఇచ్చాడని తోచింది

సినీమా చూచివస్తానని మా ఆయన వెళ్లిపోయ్యారు నేనూ ఏదో ఆలోచిస్తూ పడుకొన్నాను పన్నెండుగంటలయ్యాక రాజు నన్ను లేపాడు మెల్లగా - ఆ రూపాయిలు తిరిగి తన కక్కరలేదని యీ ఆనందం జన్మలో మరచిపోలేననీ - నెలకో రెండు నెలలకో ఓమాటు వస్తూ ఇల్లాగే పదిరోజు లుండి వెళ్లుతూ ఉండవలసిన దనీ కోరాడు ఇదే ఆఖరు కలయిక రేపేగదా ప్రయాణ మనీ నిట్టూర్పు పుచ్చాడు రాజు తిరిగి వెళ్లిపోయాక నేను చాలా కంగారుపడ్డాను కిటికీ పైరెక్క మూయడం, దీపం ఆర్పివేయడం పొరపాటున మరచిపోయాను గబగబా తలుపు తీసుకొని అరుగుమీదకు వచ్చాను ఎవడో మెట్లు దిగుతూ విసవిసా నడచిపోతూ ఉండడం స్పష్టంగా చూచాను నా భర్తమాత్రం కాదుగదా భగవంతుడా అని భయపడ్డాను టైము చూచాను పది నిముసాలు తక్కువగా పన్నెండుగంట లయింది సినీమా ఇంకా వదిలివెయ్యరని నా భర్త సినీమాలో ఉండిఉంటారని, ఈ కనిపించిన వ్యక్తి ఎవడో అన్యుడనీ ధైర్యం తెచ్చుకొన్నాను అయినా నిద్రపట్టలేదు ఒంటిగంట, రెండుగంటలు, నాలుగుగంటలు ఆరుగంటలయింది ఆయన సినీమానుంచి రాలేదు ఏమా కారణం అని ఆలోచిస్తున్నాను మనస్సు వికలంగా ఉంది ఇంతలో రాధ పిలిచింది తన బట్టలు - మంచం వేరే పడవెయ్యమంది నా కర్థమైంది రాధ బహిష్టు అయింది "అక్కయ్యా! నాకు స్నానం అయిందాకా మీ ప్రయాణం లేదు యీ నాల్గురోజులూ భావగార్ని శ్రమపడమని కోరుతాను" అని అంది నాకే ఆటంకం - ఏదో అపశకునంలాగ భయంగా తోచింది నేనేమీ మాట్లాడలేకపోయాను

7 గంట లయింది ఆయన వచ్చారు "రాత్రి ఎన్ని సినీమాలు చూస్తున్నారు? మీ కోసం ఎన్నిసార్లో తలుపుతీసి చూచాను" అన్నాను ఆయనముఖం బాగా వాడిపోయియుంది నిద్రలేమిచేత ననుకొన్నాను

"అబ్బే! రాత్రి సినీమాలో చిన్ననాటి స్నేహితుడు కనిపించాడు తన యింటికి తీసుకుపోయి ఇంతవరకు నన్ను రానియ్యలేదు నా సంసారపరిస్థితు లన్నీ తెలుసుకొని దేవుడిమీద వట్టు పెట్టుకొని నేను వద్దు అంటూన్నా వినక, రెండువందల రూపాయి లిచ్చాడు ఇవిగో, రాత్రి రాజారాం యిచ్చినవి అతనికి యిచ్చివేయి" అన్నారు

"నే నివ్వను మీరే యిచ్చుకోండి" అన్నాను రాజారాంతో నా కెక్కువగా పరిచయం లేనట్లు ఆయన భావించా లని నా ఊహ! ఆయన మాటలు విని రాత్రి నాపడిన అనుమానం తీరింది బెంగ తీరింది "అడగగానే అంత ముద్దుగా ఇప్పించేశాడు ఇప్పుడు వెళ్లి నీ డబ్బు నా కక్కరలేదిదిగో అనడం మోటుగా ఉంటుం దని నా యూహ" అని అన్నాను

రెండు పచ్చనోట్లూ నాముందు పారేశారు "గ వ్వన్నీ ఎరిగినదానవు అతని మనస్సు విరిగిపోనివిధంగా నువ్వే చెయ్యి" అన్నారు

ఇంతట్లోనే రాధ వచ్చి, యీ నాల్గురోజులూ ఆగండి మాకోసమని, ప్రతిమాలుతున్నానని అంది ఆయనగారితో ఆయన మాట్లాడలేదు నేనే మెల్లగా—ఇన్నాళ్లూ ఉండి యిటువంటి పరిస్థితుల్లో వెళ్లిపోతే నల్గురూ ఏమనుకుంటారు? ఏంచేద్దా మని ప్రశ్నించాను.

"అదీ నీయిష్టమే నాయిష్టం - నాయాజ్ఞా ప్రతిపానికీ ఎందుకు? నీకు మాత్రం అన్ని ధర్మాలూ తెలియవనా? సరే అల్లాగే చెయ్యి" అన్నారు

"మీరూ ఆగండి నా స్నానంరోజునే మీ ప్రయాణం తప్ప"దని రాధ మళ్లీ అంది

"ఇందులో అన్నిసార్లు అడిగే దేమున్నదమ్మా? పుస్తె ముడి వేసినంతమాత్రంచేత ఆవిడ మీద సర్వాధికారాలూ చెలాయిస్తున్నానని భయపడకు మీ అందరికోర్కె తీర్చడం మావిధి రావడం మాయిష్టంగాని వెళ్ళడం మీయిష్టంలోనిది" అన్నారు ఇంకా ఆయన "నేను కూడా ఇప్పుడు మునపటివలె శ్రమించ నక్కరలేదు చేత కొన్నాళ్లు బాధపడ్డాను భయపడ్డాను ఇప్పుడో - బాగా ప్రయత్నిస్తే ఉపాయం దొరకక పోదుగదా అందుచేత నా కేమీ శ్రమ లేదు" అంటూ అక్కడే ఉన్న పడక కుర్చీలో కూర్చున్నారు రాధమ్మ ఎంతో మురిసిపోయింది ఆగడానికే నామనస్సూ బాధపడుతూ ఉంది కాని ఎల్లా? ఇరుగుపొరుగువారూ, బంధువులూ అంతా ఏమనుకుంటారు? నామనస్సు బహువ్యాకులంగా ఉంది మాఆయనతో ఆగండి యీ నాల్గురోజులూ, కలిసి వెళ్లిపోదామన్నాను రాత్రి చూచిన సినీమాబద్ధకం ఇంటికి వెడితేనేగాని తగ్గదనీ, వెళ్ళిపోతున్నాననీ, నాసమాధానం ఏమీ వినకుండానే ఇంకే మాటా పలుకకుండా గబగబా వెళ్ళిపోయారు నా శరీరం, నాహృదయం ఏదో చెప్పలేని ఆవేదనతో, బాధతో మండిపోతూఉంది

(సశేషం)

దమ్మిడీతో పెండ్లి

(14 వ పేజీ తరువాయి)

మహారాజుగారూ మీ అమ్మాయిని నాకు యిచ్చి పెండ్లి చేస్తారా? చెయ్యరా? అని ప్రశ్న వేసినాడు. అప్పుడు రాజుగారికి పట్టరాని కోపము వచ్చి ఓ భటులులారా వీడిని తక్షణము చరసాలలో పెట్టమని ఆజ్ఞాపించిరి వెంటనే ఆజ్ఞప్రకారము ఈ పిల్లవాడిని చెరసాలలో పెట్టిరి.

యిట్లు కొంత కాలము గడచిన తరువాత ఈ పిల్లవాడిని చూచుటకు రాజుగారు, రాణిగారు, రాజుగారి కూతురు యింకా వాళ్ల బంధువులు అంతా వాడున్న చెరసాలదగ్గరకు వచ్చి చూస్తూవున్నారు వెంటనే వాని రెంటి ముక్కురంధ్రములలో నున్న ఏనుగును, సింహమును బయటికి తీసినాడు. అప్పుడు ఆ రెంటి రంధ్రములలో వున్న నీరు బయటికి వదలివేసినాడు. అప్పుడు ఈ ప్రవాహములో ఈ రాజుగారికుటుంబము అంతా ఆ నీటిలో మునుగుతూ, తేలుచూ పోతున్నారు. అప్పుడు ఆ బాధకు ఆగలేక రాజుగారు లేచి "నా కూతురును నీకు యిచ్చి పెండ్లి చేస్తాను" అని పెద్దకేక వేసినాడు అప్పుడు వాడు ఆ కేక విని మరల ఆనీరంతా తన ముక్కు రంధ్రములలోనికి పీల్చుకొన్నాడు అప్పుడు రాజుగారు కూతురిని ఈ పొట్టి పిల్లవాడికి యిచ్చి పెండ్లి చేసినాడు. వెంటనే తన పెళ్లామును యింటికి తీసికొని వచ్చి, "అమ్మా యిదిగోనే నా పెండ్లాం. యిదిగోనే నా దమ్మిడీ" అని వాళ్లమ్మకు చూపించినాడు. వాళ్లమ్మ పిల్లవాడి తెలివితేటలకు చాల మెచ్చుకున్నది. అంతా సుఖముగా వుంటున్నారు.

పటేల్ ఉపన్యాసం

(9 వ పేజీ తరువాయి)

లేదనీ, ఇప్పటి కొరత కృత్రిమమనీ, రైతులు తమ ధాన్యాన్ని ఇతరులతో పంచుకొని, కొద్ది కాలం కొంత బాధను అనుభవించా లనీ చెప్పారు. ఎక్కువధర లడగకండి, ధాన్యం ఇవ్వకండి" అని రైతులకు చెప్పేవారు దేశద్రోహులు ఇదివరకు కాంగ్రెస్‌లో ఉండినవా రిప్పుడీవిధంగా చేయడం ఘోరమనీ ఉపప్రధాన మంత్రి అన్నారు

దేశంలోని విదేశీభూభాగాల విషయం చెప్తూ అక్కడి ప్రజలు వచ్చి ఒకవిధంగా, అక్కడి ప్రభుత్వం ఒకవిధంగా అక్కడి పరిస్థితులను నివేదిస్తూ ఉండటం జరుగుతున్నదని చెప్పి, ఈ విషయాన్ని విదేశాంగ వ్యవహారశాఖ విచారిస్తున్న దన్నారు

రైల్వేసమ్మెను గురించి, సైనికవ్యయాన్ని గురించీ ఉపప్రధాని దీర్ఘంగా మాట్లాడారు. సైనిక నిర్మాణానికి దాదాపు 180 కోట్లు కావాలన్నారు మంచి నౌకాబలం అవసరమని చెప్తూ చెన్నరాజధానికి గొప్ప, విస్తీర్ణమైన సముద్రకోస్తా కలదనీ, ఈ రాష్ట్రీయులు హెచ్చుగా నౌకాబలంలో చేరాలనీ సూచించారు గత రెండువందల సంవత్సరాల్లోనూ దేశరక్తాన్ని పూర్తిగా పీల్చివేయడం జరిగిందనీ, దేశం రక్తం లేక పాలిపోయిన స్థితిలో ఉందనీ చెప్పి నేటి రైల్వేల స్థితి పళ్ళూడిపోయిన వృద్ధవితంతువులా ఎముకలు బయటపడి ఎండుకుపోయి ఉందన్నారు. ఈ రైళ్లను సరిగ్గా నడిపించడం అవసరమని, అది జరిగి దేశం రైల్లు గాడిమీద పడకపోతే మనకు స్వాతంత్ర్యం వచ్చినందుకు మనం పశ్చాత్తాపపడతా మనీ చెప్పారు.

"ముందు దేశసంపదను వృద్ధిచేయాలి ఆతరువాత సంపదను అందరూ పంచుకోవచ్చు కాని కొందరు మిత్రులు ముందు ఉన్న దాన్ని పంచుకొని ఆ తరువాత అందరం కలసి పనిచేస్తాం అంటార అందువల్ల ఇప్పుడున్న సంపద ఎవ్వరికీ అక్కరకు రాకుండా పోతుంది. కనుక ముందు దేశసంపదను వృద్ధిచేయడానికే అందరూ కృషి చేయాలి అది ప్రతి భారతీయుని విధ్యుక్తధర్మం" అని సర్దార్ పటేల్ హెచ్చరించారు

ఉపన్యాసాన్ని ముగింపుచేస్తూ ఉపప్రధానమంత్రి ప్రేక్షకుల హృదయం ద్రవించేటట్లు ఇలా చెప్పారు "బహుశః ఇదే నాకడసారి రాక కావచ్చును తడవ తడవకి ప్రయాణం చేయగల దార్ఢ్యములేదు కనుక నే మీకు ఒకటి రెండు విషయాలు చెప్పిపోదామని వచ్చాను మనం ఇప్పుడు ఎక్కడ ఉన్నాం? మన భవిష్యత్తు ఎలా ఉండబోతున్నది? అనే విషయం మీకు చెప్పిపోదామనే వచ్చాను ఆశ్వాసాంతంలో ఈ దేశాన్ని పట్టాలపై ఉంచి, ఒకరి ప్రేరణ లేక దాని కదే ముందుకు సాగిపోకలిగిన స్థితిలో పెట్టి, బలిష్ఠంచేసి శక్తిసంపన్నమైన రాజ్యంగా చేసి, మనం ఏ మహానాయకుని హత్య చేశామో ఆ మహాత్ముని నాయకత్వానికి భారతదేశం అర్హురాలని నిరూపించడానికే నేనూ నా సహమంత్రులూ ప్రయత్నిస్తున్నాం

"మీరు చూపిన వాత్సల్యానికి ఆనందభరితుడనైతిని నేను కఠినమైన కష్టం కల్గించే మాటలు కొన్ని చెప్పాను అవి ఎంత చేదుగా ఉన్నప్పటికీ అది సరియైన ఔషధం, తగిన మోతాదులో నేను మీ కిస్తున్నాను (హర్షధ్వానాలు) నే నేమైనా కఠినమైన పరుషమైన మాటలు అంటే నన్ను మన్నించమనే మీ వాత్సల్యానికి ప్రతిఫలంగా కోరుచున్నాను నిష్కాపట్యంతో మనఃస్ఫూర్తిగా, మీ అండను నిలబడగోరు వినమ్రుడైన మీ సేవకుని సలహాగా వాటిని స్వీకరింపకోరుచున్నాను భగవదిచ్ఛ అయిన మీ ఆశలు ఫలించిన వని తిరిగి మీరు దేశానికి నాయకత్వం వహించి ముందు నిలబడినారని చూచి ఆనందించేందుకు మరొకసారి వస్తాను."

కాగితపు నోట్లు:

(6 వ పేజీ తరువాయి)

పుత్తరప్రత్యుత్తరములను, రాజప్రతినిధి ద్వారా జరుపవలెనుగాని, సరాసరిని, నేరపుట కధికారము లేదన్నారు రాజధానినగరము, రాజధాని అను నామముల యుత్పత్తికి సాంప్రదాయమిది

తొలుత బ్యాంకునోట్లమారకము రాజధాని నగరముల సరిహద్దులలోనే—అప్పటిలో వీట్లను, "బ్యాంకునోట్లని, సంబోధించెడివారు 1861 సంవత్సరములో, లోగడ వీటికి సంబంధించిన చట్టముల నన్నిటిని రద్దుచేసి, పేపరు కర్రెన్సీ డిపార్టుమెంటూ అంటూ ఒక ప్రత్యేక డిపార్టుమెంటును నెలకొల్పి, తదాది వీటిని "బ్యాంకునోట్లు" అని పేర్కొనడం మానివేసి, "గవర్నమెంటు ఆఫ్ ఇండియానోట్ల"ని నామకరణం మార్చారు ఆ నోట్లు, యే బ్యాంకునుండి జారిచేయబడినవో ఆ బ్యాంకులోనే, వాటియం దుదహరింపబడిన మొత్తమునకు సమతుల్యమగు ముద్రితనాణెముల నిచ్చే సౌకర్యమమర్చినారు "గవర్నమెంటు ఆఫ్ ఇండియా నోట్ల"నడంతోనే, వాటి విలువకు ఇండియా దేశపు ఆదాయమే హామీయనియును, వాటి విలువకు సమతుల్యమగు ముద్దలోహముగాని, ముద్రితనాణెములుగాని చూపించవలసిన బాధ్యత ఇండియా గవర్నమెంటువారిదే అనే సూచన అన్నమాట ఇట్టి పేరు మార్పులోగల అంతరంగిక మిది ఒకదేశాన్ని దాని ఆదాయమును హామీగాబెట్టి, వ్రాతమూలములగు కాగితపు నోట్లను చలామణీలో బెట్టడమనేది, ఆ దేశమునకు అసాధారణపరిస్థితులు తటస్థించినప్పుడు లప్ప శాంతియుతమగునట్టియు, అభ్యుదయావస్థనందుచున్న పరిస్థితులలో నున్నప్పుడైయుండదు - ఒకవేళ అట్టివి జారీచేయబడిన యెడల, అది జాతీయఋణము (*National Debt*) అనుపించుకుంటుందిగాని, అంతర్దేశ, విదేశ, వాణిజ్య వ్యాపార సౌకర్యార్థమని పించుకొనదని, విఖ్యాతయశోవిశాలురగు అర్థశాస్త్రపారంగతుల అభిమతము జాతీయ రుణమునకు నిఘంటుకారుల నిర్వచన మెట్లన

National debt is the money owing by a Government During a war a State often finds it inconvenient to meet the expenses out of the current taxes It, therfore resorts to borrowing for the purpose of carrying the war pledging the Revenue as a security for due repayment of the loan National debt is of two varieties (1) Founded debt, (2) Unfounded debt Founded debt which is not fonnd to be repaid at any fixed time Unfounded debt which consists of short loans to meet tempo-rary defficulties

జాతీయఋణ మనగా ప్రభుత్వము చేసే అప్పు. యుద్ధములు తటస్థించినప్పుడు కొన్ని రకముల పన్నులు విధించి అవసరమగు నిధిని ప్రోగుచేసి అత్యంతావశ్యకమగు ఖర్చులకు వినియోగించుటకు వ్యవధి వుండదు. లోభిస్తే ప్రమాదముకూడాను - అట్టి సందర్భాలలో చేసే ఋణమును అనుకున్న వాయిదానాటికి తీర్మానించే షరతు మీద, దేశముయొక్క ఆదాయమును కుదవబెట్టి, ఋణముచేయుట కుపక్రమిస్తారు. ఈ విధమగు జాతీయ ఋణము రెండు విధములు: ఒకదానిని 'ఫౌండెడు డెట్టు' అంటారు. రెండవదాని పేరు 'అన్‌ఫౌండెడ్ డెట్టు'. ఫౌండెడుడెట్టుకు ఫలాని వాయిదా నాటికి తీర్మానింపబడుననే కాలనియమము వుండదు. అన్‌ఫౌండెడుడెట్టులో, వాయిదాల ఋణాలన్నీ చేరుతాయి. ఇట్టి ఋణములు అసాధారణ పరిస్థితులలో ఆర్థిక క్లిష్టతలు తటస్థించినప్పుడుమాత్రమే చేయబడుతూవుంటాయి.

గవర్నమెంటు ఆఫ్ ఇండియా నోట్లని పేరు మార్చడం, హిందూదేశపు ఆదాయమే హామీ అనడంచూస్తే యివి జాతీయఋణ మనే నిర్వచనం క్రింద రాకపోవు. వాణిజ్య, వ్యాపార సౌకర్యముకొరకు మాత్రమే, యివి సృష్టింపబడి, పెద్దపెద్ద మొత్తముల నొకప్రాంతమునుండి మరియొక ప్రాంతమునకు పంపవలసివచ్చినప్పుడు, ప్రమాదములకు గురికాకుండుటకును, వ్యయప్రయాసల కెర గాకుండుటకును మాత్రమే యైయుండేయెడల, వీటి నామకరణమునందీ మార్పెందులకా యనే సంకోచమునకు తావుండక పోదు స్వాతంత్ర్య మనుభవించుచున్న బ్రిటన్ వంటి దేశములలోని పేపర్ కర్రెన్సీ నిబంధనలతో పోల్చిచూచినచో, యిది కేవలము ప్రజాభ్యుదయమునకు నిరోధహేతువుగా కన్పింపక మానదు నాణెముల ముద్రణమువలనను, పేపరు కర్రెన్సీ విధానావలంబనమువలనను, కోటాను కోట్లు, నిధిని నిలువ చూపిస్తూ, ఒకవైపునుంచి యీ నిధిని, వాటికి హామీఅంటూ పైపెచ్చు, నోట్లపైన "గ్యారెంటీడ్ బై గవర్నమెంటు ఆఫ్ ఇండియా రవిన్యూస్" అని వ్రాయబడుట యేలకో అగోచరముగా కన్పట్టకమానదు ఇది యునుగాక, నోట్లను జారీచేయు అధికారము బ్యాంకుల కివ్వక, ప్రభుత్వాధీనమునం దుంచుకొనట యేలకో అదీ అనుమానాస్పదమే

1905 సంవత్సరములో పేపరు కర్రెన్సీ చట్టము నొకదానిని నిర్మించి దానినాధారముగా చేసికొని, 10, 50, 100, 500, 1,000, 10 000 ల విలువగల నోట్లను ముద్రింపించి చలామణీలో బెట్టినారు అప్పటి కింకన బ్యాంకు నోట్లను యిష్యూ చేయు అధికారము బ్యాంకులయందే యుండేది కొన్నాళ్లకు బ్యాంకుల కా అధికారము నొత్తిగించి, ప్రభుత్వాధీనము చేసుకున్నారు అంతవరకు బ్యాంకునోట్లను పేరును మార్చి గవర్నమెంటు ఆఫ్ ఇండియా నోట్లన సాగినారు బ్యాంకింగు వ్యవహారసౌకర్యము కొరకు బ్రిటిషు ఇండియాను, 1 కలకత్తా, 2 కాన్‌పూర్, 3 లాహోరు, 4 బొంబాయి, 5 కరాచీ, 6 మద్రాసు, 7. కాలికట్, 8 రంగూన్ అను 8 కేంద్రములుగా విభజించి, వాటికి కలకత్తాను హుజూరు కేంద్ర మన్నారు 1910 సంవత్సరమువరకు, పైన వుదహరించిన 8 కేంద్రముల బ్యాంకులనుండి నోటుజారీ అయ్యేవి ఏ కేంద్రమువారి వలన జారిచేయబడితే, ఆ కేంద్రము పేరు, ఆ నోటునందే ముద్రింపబడేది నగదుకు మార్చుకోవలసి వస్తే ఏ కేంద్రమునందుండి వెలువడినదో ఆ కేంద్రమందే అది లభ్యమయ్యేది స్వల్ప మొత్తాలైతే, మర్యాద కొరకో, పరపతి కలని ప్రజల కెరుకపడుటకో, ఆయా ప్రాంతములందలి గవర్నమెంటు ట్రెజరీలలో మారేవి రాజధానినగరపు బ్యాంకులలో కూడ సకృతుగా మారేవి పెద్ద మొత్తములు యీయబడకుండుటకు కారణము లేకపోదు కలకత్తా నోట్లకు, మద్రాసులో నగదు యిస్తే, మద్రాసు నోట్లకు నగదు చెల్లించవలసి వస్తే వొకానొకప్పుడు చాలక పోవచ్చు వేరొక కేంద్రపు నోట్లకు, మరొక కేంద్రమందలి బ్యాంకు వారు నగదు యిస్తే, యీ కేంద్రము వారు, ఆ కేంద్రపు వారి నోట్లను వారికి పంపించి, అచ్చటనుండి తమ ఖర్చులపైన నగదు తెప్పించుకోవలసి యుంటుంది ఇటువంటి యీతిబాధలనేకము లుత్పన్నములైనవి.

దరిమిలాను కొంత కాలమునకు రు 5/-ల నోట్లు మాత్రం, అన్ని కేంద్రాలలోను, విచక్షణగాని, ఆక్షేపణగాని లేకుండా మారవలెనని శాసింపబడినది 1909 సంవత్సరములో ఈ సౌకర్యాన్ని ఒర్మాకుకూడ ప్రసాదించినారు ఇట్టి విచక్షణలేని, రు 5/-ల నోటు చలామణి ప్రజానురంజకమైనది 1910 సంవత్సరములో యీ నియమము నే రు 10/-ల నోటునకుకూడ అన్వయింపజేసినారు దరిమిలాను రు 50/- నోటునకు దీనిని వర్తింపజేసినారు చిట్టచివరకు 1911 సంవత్సరములో 100/-ల నోటునకు గూడ, యీ నియమమును పొడుగించి, కేంద్రవిక్షణ లేకుండా చలామణీ కావలెనన్నారు.

శాస్త్రనియమములనుబట్టి చూస్తే కాగితపు నోట్లు యెన్నైతే చలామణీలో వున్నవో వాటి లెక్క యెప్పటికప్పుడు చట్టనిర్మాణ సభా సభ్యుల సమక్షమం దుంచాలి వాటి విలువ సమతుల్యములగు, ముద్దలోహములుగాని, ముద్రిత నాణెములుగాని (వెండి బంగారపువి) నిలువ చూపించాలి ఇండియా గవర్నమెంటు హామీలు 14 కోట్లకు మించియుండకూడ దనుట శాస్త్ర సమ్మతము బ్రిటిషు గవర్నమెంటు హామీలు 4 కోట్లకు మించకూడ దనుట శాస్త్రానుమతము కాని, యీ డబ్బంతా యేమైనదో, రిజర్వుఫండు యేమైనదో, నోట్ల చలామణీ లన వొనగూరిన లాభ మేమైందో, పైపెచ్చు, యీ బాండు లేమిటో, వడ్డీలేని గవర్నమెంటు ఋణపత్రా లేమిటో, సేవింగ్సు బ్యాంకు సర్టిఫికేట్లు యేమిటో ఇండియా గవర్నమెంటు చేసిన యుద్ధా లేమిటో సంపాదించిన రాజ్యా లేమిటో, అంతా అగమ్యగోచరము! చిదంబర రహస్యము!


ఫెడరేషను వరము

1935 సంవత్సరమునకు పూర్వము మారకపు విధానమునుగురించి, నాణెములనుగురించిన విషయములలోను, లెజస్లేటివు సభాసభ్యులకు విమర్శనావకాశ ముండేది 1928 సంవత్సరములో రూపాయి మారకపు విలువను షి 1-4 ల నుండి షి 1-6 పెన్నీలకు హెచ్చించడంతోనే ప్రభుత్వపు చర్య, సభవారి తీవ్రవిమర్శకు గురియైనది కాని స్వల్ప తేడాలతో ఆమోదింపబడినది 1935 సంవత్సరపు ఇండియాచట్టముతో యీ కాస్త సౌకర్యము వొత్తిగింపబడినది రూపాయిలో యెంత నిజలోహ ముండాలో తెలియదు వెండిలేని, నీచలోహములతో నాణెములు ముద్రించి చలామణీలో బెట్టితే నష్టపోవునది ప్రజలో ప్రభుత్వమో గోచరించుటలేదు బంగారం నాణెమునందు యేవన్నె బంగార మెన్ని వడ్లగింజల యెత్తువుండాలో అదీ దురవగాహమే నగదు నిల్వలేకుండా జారీచేయబడు నోట్లెన్నో, చలామణీలో వున్న నోట్లకు, బంగారముగాని, వెండిగాని, ఆయా లోహములతో నిర్మింపబడిన నాణెము లెన్ని వున్నవో అదీ అగమ్యగోచరమే వెండిరూపాయి యిస్తామని గ్యారంటీలేని, యీ రూపాయి రెండురూపాయిలనోట్లగతి యేమిటో, వడ్డీ లేని ఋణపత్రా లేమిటో, వాటి అంతరార్థ మేమిటో, వాటిని జారీచేసేవారికేగాని, పాలితులకు దురవగాహము అడుగుటకు అవకాశము లేదు ఒకవేళ అట్టి అవకాశ మున్నా, ఏవిధముగా ప్రశ్నించాలో అడిగేవానికి తెలియదు.

ఒకవేళ జవాబు ఎచ్చినా, అందలి యథార్థమును కనిపెట్టుటకు, విషయపరిజ్ఞానము కరతలామలకమై యుండాలి అట్టిది బహుసకృతు - తెలుసుకొనుటకు తెర వగుపించదు అనుభవమున్నవానికి అవకాశ మమరుటలేదు అవకాశమున్నవానికి అనుభవజ్ఞానము శూన్యము తెలియజెప్పినా, యీ శాస్త్రమునందుపయోగింపబడు సాంకేతిక పదముల అంతరార్థము సామాన్యుల కర్థముగాదంటారు గట్టిగా తరచి పృచ్ఛజేస్తే మింటు సీక్రెట్లు వెల్లడింప వీలులేదంటారు

రిజర్వుబ్యాంకు నిర్మాణమునుగురించిగాని, దానిచే నిర్వహింపబడు విధులనుగురించిగాని, ముందుగా గవర్నరు జనరల్ గారి అనుమతి నందనిదే, యేవిధమగు జోక్యము కలిగించుకొనగూడదని 1935 సంవత్సరపు గవర్నమెంటు ఆఫ్ ఇండియా చట్టము ఆంక్ష చేయుచున్నది వీటి నన్నిటిని సమన్వయించి విచక్షించినచో, భారత దేశపు ఆర్థిక విధానమున కొక త్రోవ తెన్నూ వున్నట్లు కనపించదు భారతదేశము నింతవరకు పాలించిన, ఆంగ్లేయు లవలంబించిన విధానమే అమలులో నున్నదనక తప్పదు ఆంగ్లేయులు దేశమును వీడినా, తమ వాణిజ్యవ్యాపారము లీ దేశముతో యికముందుకూడ అవ్యాఘాతముగా కొనసాగుట కభ్యంతరము లేకుండుటకై వేసిన వుచ్చులు, పన్నిన పన్నాగాలు అన్నమాట, ఇప్పుడు వీటిని సడలించాలి వీటిని నిరుపద్రవముగా సడలింపజూచు టనునది అసిధారావ్రతచర్య అసమానప్రజ్ఞాధురీణులును, భూతభవిష్యద్వర్తమానములను లెస్సగా గుర్తెరింగిన అర్థశాస్త్రపారంగతు లవసరము

కాబట్టి నేటి కాన్‌స్టిట్యూయషన్ సభాసభ్యులు వీటి నన్నిటిని సూక్ష్మదృష్టితో నిశితంచి లెస్సగా విమర్శించి ఇదివరకు పాలకులుగ వుండినవారు పన్నిన వుచ్చులను ఛేదించి వ్యూహములను భేదించి, భారతీయుల ప్రాణమానవిత్తములను సురక్షిత మొనరించుట కనువగు సూత్రముల నిమిడ్చి ప్రజలకొరకు ప్రజలయొక్క ప్రజలచే పరిపాలింపబడు రాజ్య మను నిర్వచనమును సార్థకపరతురుగాత!



న్యూఢిల్లీలో అఖిలభారత ఒలింపిక్ పందెములను భారత విద్యామంత్రి మౌలానా ఆజాద్ ప్రారంభించెను.

శ్రీ హర్షమహాకవి

శ్రీ కోన వేంకటరాయశర్మ

పరమాత్మ హృదయంగమమై, లలితమై, పావనమై, - భాసించు కళాదేవ్యుపాసకుడు. కళ యవికృతి యయ్యును మన భావాంబరవీథి యందు విహరించుచుండుటచే వికృతివలె శోభిల్లుచున్నది. కావుననే "కాలప్రకృతి రవికృతిః" - అని భగద్గీత వాక్యానిడి. శ్రీ శ్రీ శంకర భగవత్పూజ్యపాదులు "కళారూపీ సదా ధ్యాయతి" యని జీవునకు గళకు భేదము లేదని నాడు మధ్వాచార్యులు మాత్రము "కళారూపం సదా ధ్యాయతి" యని జీవునకు గళకు భేదమున్నదని నిరూపించినాడు. కాని యద్వైత మతము జీవకళల కభేద మనియే చాటుచున్నది. ఈ కళ ప్రతి జీవదర్పణమునందును భాసించును. గాని మాలిన్య కతంబున స్పష్టముగ బ్రతిబింబింప జాలదు. అందుల కుద్బోధక పరికర ముండినచో శీఘ్రోపాస్య మగును. కవియే యుద్బోధకుడు. అతడు దన మనోక్షేత్రమున నదయించి కోరకిత పల్లవితములైన భావకుసుమముల సౌందర్య మయం బగు ప్రకృతికన్యకాకేశపాశమున నలంకరించుచున్నాడు. చక్క దిద్దుచున్నాడు. మకరందకణవాహియగు చల్లని గాలియై ప్రకృతి కన్యకు జీవము నేత్రముల హృదయముల నానందసాగరమున మునగజేయు తరుణజ్యోత్స్నతో జీవకళలు పరమాత్మ ఇందులకు ముగ్ధ డగుటయే గాక కవియును బులకితగాత్రుడై అందచందములకు ముగ్ధుడై నర్తనముసేయును. విలీనతయందు బరాకాష్ఠ నందును. అప్పుడు పరమాత్మ రసస్వరూపి యని తెలిసికోగలడు. 'రసోవై సః' యను శ్రుతి సార్థకము జెందగలుగు.

ఈ సృష్టిలో కవి యుపసర్జనీభూతుడు అమానవమగు నాత్మశక్తియు దైవశక్తియు నీ సృష్టికి హేతువులు "దూరీకృతాః ఖలు గుణైః ఉద్యానలతాః వనలతాభిః" అన్నట్లు వలయునని సాకు కవితాలత యరణ్యమున దానంతట నదిపెరుగు లతా పేక్షచే న్యూనను గదా!

గ్రావప్రఖ్యమే ప్రపంచము. దానిని సృజియించుటయె స్రష్టకు విధి. ఆ పైని జడప్రపంచమును సచేతనముగ గావించునది కవి. అందువలననే—

"జగద్గ్రాం ప్రఖ్యం నిజరసభరా త్సారయతి
చక్షుర్వాత్ప్రి ఖ్యోపాఖ్యా ప్రసర
సుభగం భాయతి తత్ సరస్వత్యాః తత్త్వం
కవి సహృదయాఖ్యం విజయతామ్"

అని శిష్టులనుట దటస్థించినది. ఈ కళను మహాకవి కాళిదాసు

"జ్వలతి చలితేన్ధనోగ్నిః
విప్రకృతః పన్నగః ఫణం కురుతే
ప్రాయః స్వం మహిమానం
క్షోభా త్ప్రతిపద్యతే హి జన్తుః"

— అని నిగూహితమొనర్చెను. ప్రపంచాతీత స్రష్ట కవి. కావుననే

"నీవృక్షంపవృతం నిభృతద్విరేఫం
మూకాండజం శాంతమృగ ప్రచారం,
తచ్ఛాసనాత్కాననమేవ సర్వం
చిత్రార్పితారంభ మివావతస్థే"

—అనియు,

"చిత్రేని వేశ్య పరికల్పిత సత్త్వయోగా
రూపోచ్చయేన విధినా మనసా కృతాను."

—అనియు, - నుత్ప్రేక్షింపబడినది. మహర్షి పరమాత్మధ్యానాసక్తుడయినప్పు డనన్యపరతంత్రు డగును. కవియు కళోపాసనమున నట్లే యనన్యపరతంత్రు డగును. సర్వకళావిశిష్టుడు, సరసుడు, సర్వజ్ఞుడు, ప్రకృతికాంతాధరఫలము ననుభవింపగలడు. ఆ ఫలము ప్రాంసులభ్యము. "ప్రాంశు సర్వజ్ఞ ఏవచ" యని నిఘంటుబలమున ప్రాంశు అనగా సర్వజ్ఞుడని యవగతమగుచున్నది. సర్వజ్ఞుడు కాని యెడల నెట్టులనుపయోగమో యట్లులే యీశ్వరోపాసకుడు కళోపాసకుడు, కానివాడు నని యెఱుంగదగును.

గీర్వాణభాషామహోదధిం ద్రచ్చి రత్నముల నేరి హారముల గ్రుచ్చి ధరియింపవలెనన్న బ్రతివాడును బ్రథమమున గావ్యపంచకమును బఠింపవలెనను విషయమెల్ల తెలిసినదియె. అందు నూతన కల్పనాది గుణగణ విరాజితంబగు నైషధమును రచించిన యతడె శ్రీహర్ష మహాకవి. రత్నావళి, ప్రియదర్శిక, నాగానందముల నితడు రచించెను. ఇతడు చక్రవర్తి యని "రాజ్ఞః శ్రీ హర్షదేవస్య పాదపద్మోపజీవేన రాజసమూహేనోక్తః" - అను ప్రియదర్శికాది ప్రస్తావనావచనముంబట్టియు, నైషధమహాకావ్యకర్త కాన్యకుబ్జేశ్వరుని సభాలంకారుడని "తాంబూల ద్వయ మాసనం చలభతే యః కాన్యకుబ్జేశ్వరా"త్తను నైషధ కావ్యాంతిమందలి గ్రంథప్రశస్తియొక్క చివరి శ్లోకమువలనను, - దెలియుచున్నది. ఇందువలన రత్నావళ్యాది గ్రంథకర్తయు నైషధకర్తయు, - భిన్నులని యెఱుంగవగుచున్నది.

కావ్యప్రదీపకర్తయగు శ్రీహర్షుడింకొకడు గలడు. ఇతడు వ్యాఖ్యాతయగు గోవిందరాయలు తమ్ముడు. కావ్యప్రదీపమున—

"జ్యేష్ఠేసర్వగుణైః కనీయసి
వయోమాత్రేణ పాత్రేధియాం,
గాత్రేణ స్మరగర్వఖర్వ
నపరే నిష్ఠాప్రతిష్ఠాశ్రయే,
శ్రీహర్షే త్రిదశంగతేమయి
మనోహీనే చకస్మోన్నయే,
దత్తానంద మహోమహాత్మ
విధినా భారోఽయ మారోపితః"

—అని గోవిందరాయలు చెప్పగలైనేగాని నైషధాది కావ్యముల ప్రశంస లవమేని దలంచ లేదు. గనక ఆ శ్రీహర్షుడు నితడును భిన్నులని తోచెడిని.

ఇటులనె సాతవాహన వంశసుడగు కలశరాజ తనయుండగు శ్రీహర్షుడను వాడును, భోజమహారాజు పితామహుండగు శ్రీహర్షుడును, అగపించుచున్నారు. కాని వీరు మహీపతులగుటచే నితనికంటె నన్యులే యని తెలియందగును.

నైషధగ్రంథకర్తయగు శ్రీహర్షుని తండ్రి హీరపండితుడు. తల్లి మామల్లదేవి. ఇతడు చింతామణీ మంత్రోపాసకుడు. అట్లని—

"శ్రీహర్షం కవిరాజరాజ
మకుటాలంకార హీరస్సుతం,
శ్రీ హీరస్సుషువె జితేంద్రియ
చయం మామల్లదేవీచయం,
తచ్చింతామణి మంత్రచింతన
ఫలే కావ్యే మహా నైషధే"

—అను నైషధ శ్లోకముంబట్టి తెలియుచున్నది.

శ్రీ హీరునకును, ఆతని బావమఱందియగు నుదయనునకును, - విద్యావిషయమున వివాదము ఘటిల్లి ఆ వాదమున శ్రీహీరు పజయము దటస్థించినది. ఓడినవారు గెలుపొందినవారి పాదుకల నెత్తిపయిం బెట్టికొని తెచ్చి దేవతార్చనాపీఠము నొద్ద నునిచి యారాధింపవలెనను సమయమొండు నేర్పఱచికొనియుండుట చేతను, - శ్రీహీరుడా సమయమునకు బద్ధుడై సమయభంగ మొనర్పక వర్తించుచుండెను. ఈ సమయమునాటికి శ్రీహర్షుడు జన్మించియుండెనో లేక గర్భస్థుడైయుండెనో తెలియకున్నది. కాగా, శ్రీహర్షుడు స్తనంధయుడుగా నున్న దినములలో కాలము తీఱుటచేతనో లేక ఈ పరాభవానలమున గ్రుంగుటచేతనో శ్రీహీరుడు భౌతిక శరీరము బాయ లసివచ్చినది. తనకు గలిగిన ఈ పరాభవ దావానలజ్వాలలను "ఆత్మా వై పుత్ర నామాసి" అను శ్రుత్యర్థముంబట్టి తన కుమారుని మూలమున దీర్చికొనవలెనను కాంక్షతోనుండియు బ్రతుకజనవు లేకుండుటవలన దన యుపాసనా మంత్రమ్మగు "చింతామణి" మంత్రమును దన ధర్మపత్నియగు మామల్లదేవి కుపదేశించి "నాయీ! ఈ మంత్రము స్తనంధయుండగు శ్రీహర్షున కుపదేశించి మంత్రసిద్ధుడైనపిదప నాతనిచే నీ సోదరుడగు నుదయనుని గెలుపొందజే. వాని పాదుక లాతని కప్పగించుట్లు లొనర్చుఱు నా యాత్మకు శాంతియు, నిలకడయు నగు"నని చెప్పి యసువుల విడనాడెను.


ఆ మామల్లదేవియు శ్రీ హీరుని మాటల బాటించి, యాదరించికొని, శ్రీహర్షునకు స్తన్యమొసంగు సమయమున జింతామణీమంత్రము నాతని నోట బలికించుచుండెడిది. అతడును బదింబదిగ నా మంత్రాక్షరముల బలుకుటవలన నది కంఠస్థ మయ్యెను. కాని యమ్మంత్రము శవముపయిం గూర్చుండి జపించినగాని సిద్ధి కలుగదు గాన మామల్లదేవి యొక యుపాయమును బన్ని పగునైకత్తి నొకదాని నొద్దనుంచికొని శ్రీహర్షునిచే నమ్మంత్రాక్షరముల బలికించుచు నొకనాడు గడపమీద నాతిని గూర్చుండబెట్టికొనినట్లు నటించుచు గంఠమును గోసికొనియెను. కాని శ్రీహర్షుడు మంత్రోచ్చారణ మొనర్చుచునే యుండెను. ఉపాసనాదేవి ప్రత్యక్షమైనది. అపుడు తన తల్లి చనిపోవుటను గుఱితించి పరశురాముడు పితృప్రసాదముచే దల్లిని బ్రదికించినట్లు దేవతాప్రసాదమున శ్రీహర్షుడు తల్లిని బ్రదికించినాడు. అప్పటికి శ్రీహర్షునకు నాడేడు లంకును ఐదవనేటనో లేక ఏడవయేటనో యాతని కుపనయనసంస్కారము జరిగినది.

కాగానే మామల్లమాదేవి యుత్సాహప్రోత్సాహకతంబున మాతులుని విద్యావివాదమునకు నాహ్వానించి జయించినాడు. ఏ విద్యావివాదమున శ్రీ హీరుడపజయమంది ఖిన్నుడయ్యెనో యా విషయముననే మాతులుని త్రివిదించి శ్రీహీరుని వాదము నిలువంబెట్టి యాతని పాదుక లుదయనున కప్పగించి పితృఋణము దీర్చికొనినాడు. విజయలక్ష్మిని చేబట్టినను వాదము న్యాయబద్ధముగ లేక తదతిరిక్తమ్ముగ నుండుటచేతను, అందునను వేదార్థమునకు సంబంధించిన దగుటవలనను, - శ్రీ హర్షుని నోట బుగ్వులు వచ్చుట దటస్థించినది. ఈ విషయమును మామల్లమాదేవి తన సోదరుడగు నుదయనునకు దెలుపగా నతడు "సోదరీ! నాతో వివదించు సమయమున శ్రీ హర్షుడు వేదార్థమునకపార్థము సెప్పుటచే నిది కలిగినది. అయిన నేమిలే" యని "కర్కోటకస్య నాగస్య దమయంత్యా నలస్యచ, ఋతుపర్ణస్య రాజర్షేః కీర్తనం కలినాశన" మ్మని శిష్టు లనినారు. గావున నలచరిత్రను కావ్యముగ వ్రాసినచో నీ దోషము ముపశమించు నని చెప్పి శ్రీహర్షుని బిలచి యా విషయమును జెప్పి తత్కావ్యము రచింపవలసినదని శాసించినాడు.

శ్రీ హర్షుడును వల్లె యని నైషధ మహాకావ్యమున వ్రాయనారంభించి కొంతవరకు వ్రాయునప్పటికి గుణమిచ్చినది గాని కావ్యము మాత్రము దురవగాహమై యుండెను. అది మామయుదయనుడు శ్రీహర్షుని నిరుత్సాహపఱచుచు "అబ్బాయీ! ఇంతకంటె మనోజ్ఞముగ శైలి వ్రాయరాదా?" యని చెప్పి తన సోదరితో బ్రత్యేకముగ నోరులు విడకుండగ "అమ్మాయీ శ్రీహర్షునకు బ్రతిదినము మినుపకుడుముల జేసి బచ్చలిపాదుక్రింద గూరుచుండి తినునట్లు లేర్పాటు సేయవలసిన" దని చెప్పి తన గ్రామమునకు దా బోయెను.

ఆమెయు దన సోదరునిమాట నాలించి వర్తించెను. నాటినుండి యాతని కావ్యశైలి లలితము, మనోహరము, భావబంధురము నయ్యెను. కొన్నాళ్లకు శ్రీహర్షుని స్థితి యెట్టులున్నదియు నెఱుంగ లెనను నుత్సుకతతో నుదయనుడు వచ్చి "శ్రీహర్షా! ఏమి చేయుచుంటివి" యని యడుగ "అతేన కేమదీ మోవనూవ మశ్నామి వతల' — అని ప్రత్యుత్తరమిచ్చెనట! అనగా బుద్ధి సంతతి గబళించివైచు మినుపకుడుముల దినుచున్నాడనని యర్థము. ఈ ప్రత్యుత్తరము విని యుదయనుడు "ని కావ్య మీ శైలిలో నుండె

(22-వ పేజీ చూడుడు)



భారతప్రధానమంత్రి పండిట్ నెహ్రూ గత నెల 18వ తేదీన కారసాండ్ గ్రామం సమీపంలో వల్లభనగర్‌కు శంకుస్థాపన చేశారు

చెన్నరాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్

(5 వ పేజీ తరువాయి)

గుంటూరు ఆస్పత్రి	36,000
హిందూపూర్ ఆస్పత్రి	600
కాకినాడ ఆస్పత్రి తాత్కాలికముగా పాకల నిర్మాణం—	22,000
కర్నూల్ ఆస్పత్రికి, నీటిచెరువులకు	10,000
గుంటూర్ లాంఫారమ్	81,000
అంచనా	21,700
మచిలీపట్నంలో నీటిసప్లై చెరువునిర్మాణమునకు	14,000
అరకు మలేరియా ఆస్పత్రికి	1,00,000
విశాఖపట్నం ఆస్పత్రికి	1,30,000
బళ్లారిజిల్లా ఆస్పత్రికి	42,900
అరకు లో... స్కీము	15,000
48-4...	
2,00,000	
రివైజ్డు అంచనా	17,000
అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్	4,57,500
చిత్తూర్ కర్నూల్ ట్రంకురోడ్డులో బాహుదానదిపై వంతెనకు	35,000
సత్యముఖినదివంతెనకు	25,000
వంకనది వంతెనకు	10,000
	14,000
రాజమండ్రి కాకినాడ రోడ్డు	50,000
అనంతపూర్ కళ్యాణదుర్గ రోడ్డుమీద, కలవపల్లివద్ద వంతెన నిర్మాణమునకు	1,10,000
కోడికొండ అమరాపురం రోడ్డుమీద జయమంగళిరోడ్డుపైన వంతెన కట్టుటకు	16,400
మద్దనూరు జమ్ములమడుగు రోడ్డుమీద పెన్నానదిపై వంతెన కట్టుటకు	40,000
పైదుకూరు కంబంరోడ్డుమీద జయమంగళినదిపై వంతెన కట్టుట నిలిపివేయబడెను	
బాపట్ల పెదనందిపాడురోడ్డు	1,50,000
చినగంజాం ఒంగోల్ మట్టిరోడ్డుకు అంచనా 2,62,000 మంజూరు చేసినది	1,00,000
చల్లపల్లి, పామర్రు, గుడివాడ రోడ్డుకు కంకర వేయుటకు	20,000
ఇల్లూరు, నిడుమోలు, కవుతరం రోడ్డుకు కంకరవేయుటకు	1,82,000
పెడన, బంటుమిల్లి, గుడివాడ రోడు మీద వంతెనలు కట్టుటకు	30,000
సంగం ఆనకట్టుమీదుగా రోడ్డు వేయుటకు	50,000
పెన్నారుపై వంతెన కట్టుటకు	8,00,000
క్రిష్ణపై వంతెన కట్టుటకు	5,00,000
నాదెవలసవద్ద చంపావతి నదిపై వంతెన కట్టుటకు	5,00,000
గోదావరిపాయగౌతమిపై వంతెన కట్టుటకు	6,00,000
అనంతపూర్ చిత్తూర్ రోడ్డు మీద రెండు వంతెనలు కట్టుటకు	80,000

ఇతర వివరాలు

మంత్రిగారు బడ్జెట్ ప్రతిపాదిస్తూ చేసిన దీర్ఘ ప్రసంగంలో ఈ క్రింది ముఖ్యాంశాలు ఉన్నాయి

ఇరిగేషను ప్రాజక్టులు

1949-50 లో తుంగభద్ర ప్రాజెక్టునకు రూ 270 లక్షలు, లోవరు భవానీప్రాజక్టునకు 63 లక్షలు ఏర్పాటుచేసిరి రొంపేరు మురుగు ప్రాజక్టునకు 21 లక్షలు, రాళ్లపాడు రిజర్వాయరుకి 17 లక్షలు కూడా యిచ్చిరి పెద్దలంక డ్రెయినకి రూ $4\frac{1}{2}$ ల, కావేరి డెల్టాలో 7 4 ల, తీగలేరు ప్రాజక్టు 8 ల, ఉప్పుటేరు స్కీముకి 2 ల ప్రత్యేకించిరి మలబారులో మలంపూజ స్కీముకి 3 80 కోట్లు ఇచ్చిరి.

కృష్ణపెన్నారు ప్రాజక్టు పరిశోధనయందున్నది కనుక బడ్జట్టులో చేర్చబడింది రామపాదసాగరం ప్రాజక్టునకు ఇండియా ప్రభుత్వం వారు ఆమోదింపవలసి యున్నది కావున, నామకా రూ 100 టోకెను గ్రాంటు ఏర్పాటు చేయబడింది.

తుంగభద్రా ప్రాజెక్టు ఖర్చు తగ్గింపు

హైదరాబాదు అశాంతివల్ల తుంగభద్ర ప్రాజెక్టుపని మెల్లగా జరుగుచుండుటవల్ల రూ 1 కోటి తక్కువ ఖర్చు (వ్యవసాయ నీటి పారుదల స్కీములకొరకైన పెట్టుబడి ఖర్చు మొత్తము) తగ్గినది 1948-49 సం॥ బడ్జెటులో గవర్నమెంటు బస్సుసర్వీసులకు రూ 100 నామకః పెట్టుబడిఖర్చు మంజూరు చేయబడెను కాని రూ 30 లక్షలు పెట్టుబడిఖర్చు చేయబడినవి

పరిశ్రమల అభివృద్ధి

ప్రత్యేక సంఘంవారి శిఫార్సుప్రకారం త్వరలో రిజిస్టరు కానున్న ఇండస్ట్రియలు ఫయినాన్స కార్పొరేషనులో వాటాలు కొనుటకు 1948-49 సరిచూడబడిన అంచనాలలో 51 లక్షలు, 1949-50 లో 51 లక్షలు ఏర్పాటు చేయబడెను

చక్కెర పరిశ్రమ అభివృద్ధిచేయుటకు చెరకు వ్యవసాయం పెంచుటకు 5 సం॥ల కార్యక్రమం మంజూరుచేసిరి సామర్లకోట, హాస్పేట, నెల్లికుప్పం, పుగ్గలూరులందు రెయిసాను ఫారములు ఏర్పాటుచేసిరి 13 జిల్లాలలో 26 తాలూకాలందు చెరకుసాగు ఎక్కువ చేయుచున్నారు ఈ స్కీమునకు అయ్యే $11\frac{1}{2}$ లక్షల ఖర్చులో సగం కేంద్రప్రభుత్వంవారు భరించెదరు

పట్టు పరిశ్రమకు వెంకటాపురంలో (తూగోదావరి) ప్రచారసంస్థ స్థాపించదలచిరి జపాను ముడిపత్తి 120,000 పౌనులు కొనటకు 30 లక్షలు వెచ్చించిరి ఇదివరకున్న 8 పాలిటెక్నికు స్కూల్సుకాక, యీయేడు 6 పరిశ్రమపాఠశాలలు స్థాపింపదలచిరి జేపూరులో పీచుపరిశ్రమ స్థాపించదలచిరి

ఎలక్ట్రిసిటి

విద్యుచ్ఛక్తి అభివృద్ధి 5 సం॥ల క్రములోనీ అన్ని పనులు బాగా కొనసాగుచున్నవి దీనికి 20 కోట్లు 19 2 సం॥ వరకు ఖర్చు అగును ఈ సాన సవరింపబడిన అంచనాలలో యింగుకై 6 02 కోట్లు, వచ్చే ఏడు 6 01 కోట్లు ప్రత్యేకించిరి

విద్యుచ్ఛక్తి స్కీములలో రూ 253 లక్షలు రాబడి, 152 ల ఖర్చు, నికలు మిగులు 101 లక్షలు ఇండియా ప్రభుత్వ శాసనం ప్రకారం యికముందు ఎలక్ట్రిక్ స్కీములన్ని ప్రత్యేక సంస్థకు ఒప్పగించాలి అందువల్ల, పెట్టుబడిపై వడ్డీమాత్రం యికముందు ప్రభుత్వానికి రాగలదు లాభం పోవును కనుక వేరే రాబడిమార్గం చూచుకోవాలి

మద్రాసు నగరములో గవర్నమెంటు బస్సు సర్వీసు 15-10-47 సం॥లో ఉపక్రమింపబడెను నగరములోని బస్సు సర్వీసులను 1948 సం॥జూను మాసము నాటికి పూర్తిగా ప్రభుత్వాధీనము చేయడమైనది పాత ప్రయివేటు కంపెనీల బస్సులకంటె యిప్పటి గవర్నమెంటు బస్సులలో నూటికి 40 వంతు యెక్కువమంది ప్యాసింజర్లు కూర్చుండుటకు అవకాశము కల్పింపబడెను రోజు 1 కి 30,000 మైళ్లు యీ బస్సులు తిరుగుచున్నవి రోజు 1-కి రూ 20,000 లు వసూలగుచున్నది రోజుకి 2 లక్షలమంది ప్రయాణీకులు సగటున ప్రయాణించుచున్నారు పూర్వం 17 మార్గాలమీద బస్సులు పోవుచుండెను ఇప్పుడు 32 మార్గాలమీద బస్సులు పోవుచున్నవి కొన్ని మార్గాలు లాభకరంగా లేకపోయినను ప్రజాసౌకర్యం కోసం ఆ మార్గాల మీదుగా బస్సులను నడిపించుచున్నాము బస్సుల గూండ్లను నిర్మించు ఫ్యాక్టరీ క్రోంపేటలో ఏర్పాటు చేయబడెను

బస్సు సర్వీసులకొరకు 1947 సం॥ జనవరి మాసం మొదలు 1948 డిసెంబరు మాసమువరకు అయిన మొత్తం పెట్టుబడి రూ 56 లక్షల 71 వేలు నికరం రాబడి రూ 14 లక్షల 33 వేలు బస్సు సర్వీసులు 1948 జూనులోనే పూర్తిగా ప్రభుత్వపరమైనది అట్టిస్థితిలో పైజెప్పిన నికర లాభం స్వల్పంగానే యున్నది ఇంకాకొంత అనుభవం కలిగిననే తప్ప రాష్ట్రమంతటను బస్సు సర్వీసులను ప్రభుత్వమే మొనర్చుటకు ప్రయత్నము చేయబడదు

ఆహారస్థితి

మామూలుగా గూడా ఈ రాష్ట్రము ఆహారమునకు తరుగురాష్ట్రము దానికితోడు పంటలు పాడైనందున పరిస్థితి మరీ అధ్వాన్నమైనది ఇప్పటి పరిస్థితులు చూచిన $5\frac{1}{2}$ లక్షల టన్నుల బియ్యమూ, $5\frac{1}{2}$ లక్షల టన్నుల జొన్నలూ మనకు కరువైనవి దీనిని కూడగట్టుటకు 10 లక్షల టన్నుల ఆహారధాన్యములు భారత ప్రభుత్వమును పంపవలసినదిగా అర్థించినాము ఇంతవరకూ వారు జనవరి ఫిబ్రవరి మాసములకు 52,000 టన్నుల ఆహారధాన్యమును కేటాయించితిమని తెలియచేసినారు ప్రస్తుత సంవత్సరం భారత ప్రభుత్వము పునః కంట్రోళ్లను పెట్టినది అదివరకు తీవ్రతర ధాన్యసేకరణ వున్నచోట్ల ఈ రాష్ట్రమందు తిరిగి తీవ్రమైన ధాన్యసేకరణకు ఉద్యమించినాము లోటు జిల్లాలలోని చాలా పట్టణములలో రేషనింగు అమలుచేసితిమి ఈ నెలాఖరుకు ఇతర ప్రాంతములకు గూడా అది వ్యాప్తి చేయబడును నిల్వలు పెరిగినమీదట గ్రామప్రాంతములకుగూడా వ్యాప్తి చెయ్యవలెనని కలెక్టర్లను కోరితిమి మిగులు జిల్లాలలో స్టాట్యుటరీ రేషనింగు గ్రామాలలో రేషనింగు పెట్టు విషయము ఇంకనూ ఆలోచనలో ఉన్నది ఇది వచ్చినచోట జిల్లా, తాలూకా ఆహారసంఘాలు, రేషనింగు సలహా సంఘాలు పునరుద్ధరించుటకు తీర్మానించడమైనది

క్రిందటిసారి బోనసు చెప్పినప్రకారము కొంత ఎరువురూపమున సప్లయిలు లేక యివ్వలేకపోయినందున 1948 లో ఈసారి దొరికినచో దొరికినంతవరకు రైతు ఇచ్ఛానుసారము ఎరువురూపమునగాని, లేక ధనరూపమునగాని బోనసు కాపన్ల ప్రతిఫలము పొందవచ్చును వస్తురూపమున ఇచ్చినబోనసులో భారతప్రభుత్వముకూడా సగము భరించవలెనంటిమిగాని వారింతవరకు అందుకు అంగీకరించనందున కొంతకాలమువరకు చిల్లరధరలు హెచ్చుప్రమాణములో ఉంచుటకు నిశ్చయించితిమి

1944 సం॥ నుంచి సస్యాభివృద్ధి కార్యక్రమము అమలులో ఉన్నది 37 వేల ఏకరాలు అదనముగా సాగులోకి వచ్చి 180 వేల టన్నుల పంట అధికమయ్యెను 47-48 లో 70 వర్కులకు 76 41 లక్షలు అంచనా కాగా 16 61 మాత్రము ఖర్చయినవి కాని పంట ఎంత హెచ్చినదీ లెఖ్కలు రాలేదు కొత్త ఇరిగేషను స్కీములుగాక కొత్తగా ఉద్యమము ప్రారంభమైనదాది 48 జూన్ 30 వరకు 169 వేల ఎకరాలు సాగులోకి వచ్చినవి అరకులోయ, వైనాడువలస, కావేరి, మెట్టూరుప్రణాళికలు అగులు జరుగుచున్నవి 44-47 లో బావుల నిమిత్తం 215 లక్షలు పంచబడెను 92 వేల ఎకరాలలో 42 వేల టన్నుల పంట ఇందువల్ల అదనముగా లభించెను 47-48 లో క్రొత్తబావుల ప్రణాళిక్రింద 166 లక్షలు వెచ్చింపబడెను 9,300 ఎకరాలలో 3 వేల టన్నుల పంట హెచ్చెను ఈసాలున ఋణాల క్రింద 152 లక్షలూ, అంతేమొత్తం వచ్చేసాయిన పంచుటకు ఆశించబడుచున్నది ఋణాలక్రింద ఇచ్చిన మొత్తాలు పనులు పూర్తిఅయిన తర్వాత సబ్సిడీల క్రింద మారును ఇందుకు కొంత వ్యవధి అవసరము గత రెండేళ్లలో ఇచ్చిన మొత్తాలలో రూ 150 లక్షలు సబ్సిడీక్రింద సవరింపబడు అంచనాలలో మారును 49-50 లో రూ 130 లక్షలవరకు సబ్సిడీ క్రింద లెఖ్కవచ్చును ఈ ప్రణాళిక క్రింద అగు ఖర్చులో 100 కి 50 వంతులు భారతప్రభుత్వమువారిచ్చెదరు మామూలు ప్రాంతాలలో రూ 500/- ల వరకు, నీరు పడుట కష్టమగుచోట్ల రూ 750/- వరకు సబ్సిడీ పెంచబడెను 1948 డిసెంబరు వరకు 13,040 బావులు పూర్తి అయినవి 131 పాత చెర్వులు బాగైనవి 1948 డిసెంబరు ఆఖరు పాతకొత్త బావులు 24,512 పనిచేయుచున్నవి

వ్యవసాయశాఖవారు అభివృద్ధిక్రింద పంచవర్ష ప్రణాళిక నేర్పాటుచేసిరి వ్యవసాయ పనిముట్లకని దీనిక్రింద 1948 డిసెంబరు వరకు 54, 000 టన్నుల ఇనుము, ఉక్కు పంచిపెట్టబడెను వ్యవసాయదార్లకు సలహా లిచ్చుటకు ప్రత్యేక ఇంజనీరింగు సిబ్బంది ఏర్పరుపబడెను 1948 చివర వరకూ, 4,117 ఎలెక్ట్రిక్ మోటార్లు, 3049 పంపులు, 792 పెట్రోలు పంపులు 215 డీసెల్ ఆయిల్ ఇంజన్లూ, 324, 000 అంపైపులు, 35,240 టన్నులు పనిముట్ల నిమిత్తం ఇనుము ఉక్కు ఇవ్వబడెను 145 ట్రాక్టర్లు రైతులకు అద్దెకివ్వబడినవి

భారతప్రభుత్వము రసాయనఎరువులను 50 వేల టన్నులు కావలసిఉండగా 28 వేల టన్నులు మాత్రమే సప్లయిచేసిరి 47-48 లో 9,030 టన్నుల విత్తనాలు, 101 టన్నుల జొన్న విత్తనాలు సప్లయి చేయబడెను. కూరగాయలు 12,000 ఎకరాలలో 17,200 టన్నులు హెచ్చింపబడెను తంజావూరు జిల్లాలో అరటి పరిశోధన మందిరానికి 1 లక్ష 89 వేలు, 8 జిల్లాలలో కొబ్బరిచెట్ల పెంపక స్థలాలకు రూ 4 లక్షలు ఏర్పాటు చేయబడెను

ఏడు కేంద్రములలో తృప్తికరముగా ఖద్దరు ఉత్పత్తి వృద్ధిఅగుచున్నది ప్రతి కేంద్రమునందును నెలకు 50 వేల గజాల వా॥ ఖద్దరు తయారగుచున్నది

1948 జూలైనుంచి ప్రయవేటు వర్తకులకు, ఉత్పత్తిదారులకు లైసెన్సులు ఇవ్వబడవని ప్రభుత్వం ఉత్తర్వుచేసిరి కాని వర్తకుల కోర్కెపై 1947 లో ఇచ్చిన లైసెన్సులు 49 ఫిబ్రవరివరకు వర్తించునట్లు అనుమతించబడెను అఖిలభారత చర్ఖాసంఘము, ప్రభుత్వ ఖద్దరు కార్యక్రమము, అమలులో లేనిచోట, కొద్దిమందికి లైసెన్సు లివ్వబడును అయితే నిజమైన ఖాదీ తయారుచేసి, కూలివాళ్లకు తగు జీవనభృతి ఇవ్వవలెనను షరతు ఉన్నది 1948 ఆగస్టు 1 నుంచి బట్టల కంట్రోలు వచ్చెను వర్తకుల లాభనిర్ణయాధికారము రాష్ట్రప్రభుత్వముల కివ్వబడెను రాష్ట్రములో బట్టనూలు పంచు అధికారము రాష్ట్రప్రభుత్వమునకే ఇచ్చిరి నూలు పంపకము ప్రధానముగా మద్రాసు చేనేత సహకార సంఘమున కివ్వబడి రూ 300 లక్షలు తాత్కాలికముగా ఋణముగా ఇవ్వబడెను.

గృహనిర్మాణం

గృహనిర్మాణ సహకార సంఘాలకు ఋణము లిచ్చుటకు రూ 80 లక్షలు యీ సాలునందు మంజూరు చేయబడెను 1949-50 సం॥ బడ్జటులో రూ 1 కోటి యిందుకై ప్రత్యేకించబడెను

మదరాసులో స్టాన్లీ మెడికలుకాలేజీ, ఆంధ్ర మెడికలు కాలేజీ (విశాఖ) పెంచుటకు తగిన కృషి జరుగుచున్నది తిరుచి, కాలికటు, తూత్తుకుడిజిల్లా ఆస్పత్రులుకూడ పెంచబడుచున్నవి ఏలూరుజిల్లా ఆస్పత్రి పెంచుట వచ్చే ఏడు జరుగును మదరాసులో కస్తూరిబా గాంధి ఘోషా ఆస్పత్రి నర్సుల యిండ్లు కట్టుటకు రూ $6\frac{1}{2}$ లక్షలు ఏర్పాటుచేయబడెను

కొన్ని తాలూకా ఆస్పత్రులకు ఎలక్ట్రిసిటీ మున్నగు సౌకర్యములు చేయుటకు రూ 15 లక్షలు ప్రత్యేకించబడెను

యుద్ధానంతర కార్యక్రమంలో 30 క్రొత్త ప్రైమరీసంస్థలు, 5 గ్రూపు కేంద్రసంస్థలు (ఆరోగ్య, వైద్యసహాయాలు రెండు కలిపిచేయునట్టివి) యీ యేడు ప్రారంభించబడెను. 25 ఫిర్కా కేంద్రాలు తెరువబడును

మలేరియా కంట్రోలుదళాలు 34 రాష్ట్రంలో పనిచేయుచున్నవి బోదకాలు, దోమల నివారణ యత్నాలకు స్థానికసంస్థలు పెట్టే ఖర్చులో 1/3, $\frac{1}{4}$ భాగం ప్రభుత్వంవారు ఉచితంగా యివ్వ నిశ్చయించిరి క్షయరోగనివారణకు బి సి జి టీకాలు వేయించే ఏర్పాటు చేసిరి పడమట గోదావరి లో జంగారెడ్డిపాలెమునందు డిస్పెన్సరీని ఆస్పత్రిగ మార్చదలచిరి

దేశీయవైద్యం ప్రయివేటు సంస్థలకుగూడ గ్రాంటులకు యీ బడ్జెటులో ఏర్పాటు చేయబడెను

నీటిసప్లయిగూర్చి నిపుణుల సంఘంవారి సలహా ప్రకారం గ్రామాలందు నీటిసప్లయి ప్లానులు 10 సం॥ల లోపునను, నగరాలందు ప్లానులు 20 సం॥లోను అమలుజరుపుటకు నిశ్చయించబడెను స్థానికసంస్థలు ఇందుకై చేసిన ఋణాలు 20 సం॥లలోకాక 40 సం॥లలో తీర్చుకోవచ్చని వ్యవధి పెంచబడెను గ్రామసీమల నీటిసప్లయికై 1947-48 లో రూ 1 కోటి ప్రత్యేకించబడెను అందు రూ 43 లక్షలు యీ సాలాంతానికి ఖర్చగును కనుక మరో 10 లక్షలు ఈ నిధిలో ఈ సంవత్సరం చేర్చబడును.

విద్యాశాఖ

బేసిక విద్యావిధానం రాష్ట్రమంతటా వీలైనంత త్వరలో వ్యాపింపజేయుటే ప్రభుత్వం వారి ఉద్దేశం కనక అది జరిగేవరకు క్రొత్త ప్రాంతాల ప్రాథమిక విద్య నిర్బంధించడం మానివేసిరి ట్రయినింగు పాటశాలలను బేసిక విధానానికి మార్చుచున్నారు ఇపుడు రాష్ట్రంలో 18 బేసిక ట్రయినింగు పారశాల లున్నవి ముందు వత్సరం మరో 17 స్థాపించుటకును, పాతవి రెండు మార్చుటకు నిశ్చయించిరి వాటికి చేర్చి వ్యవసాయ ఫారము లుండాలి కనక, భూమి నీటి సౌకర్యాలు సంపాదించుటకు రూ 1 లక్ష, భవనాలకు రూ 12 లక్షలు, పరికరాలకు 2 లక్షలు యిపుడు మంజూరు చేయబడెను 1948-49 సం॥ రివైజుడు అంచనాలలో 17 లక్షలు, 1949-50 సం॥ అంచనాలలో 35 లక్షలు బేసిక విద్యకు యేర్పాటు చేయబడెను ఈ సాలులో వయోజనవిద్యా వ్యాపకం స్కీము ప్రారంభించిరి వచ్చే సాలున $1\frac{1}{2}$ లక్షలు దీనికై ప్రత్యేకించబడెను

సెకండరీ పాఠశాలలో 4 వ ఫారము నుండి విద్యావిధానం మార్చి వృత్తి విద్యలు నేర్పుట 50 పాఠశాలలో మే మాసంనుండి ప్రారంభించబడెను వచ్చే యేడు మరో 50 పాఠశాలలందు ఇట్లు విద్యావిధానం విభజింపబడును సెకండరీ పాఠశాలలు 1946-47 లో 669 నుండి 1947-48 లో 763, 1948 జులై సరికి 804 వరకు పెరిగినవి

హిందూస్థానీ తరగతులు తెరచే పారశాలలకు, అందు కయ్యే ఖర్చులో సగం ఊరికే ఇస్తున్నారు. అందుకు రూ 50,000 యీసాలున ఖర్చయింది

రాజమండ్రి కాలేజి భవనాలకు 20 లక్షలు, కుంభకోణం, పాలఘాటు కాలేజీలకు రూ 3 లక్షలు నిరుడు ప్రత్యేకించినా సరకు దొరక్క పని నెమ్మదిగ జరుగుచున్నది ప్రెసిడెన్సీ కాలేజీ పునరుద్ధరణకు డా॥ సి వి రామను కమిటీ శిఫార్సులు అమలుజరుపుటకు యీ బడ్జటులో రూ31,6,000 ప్రత్యేకించబడెను కాకినాడ, గిండీ ఇంజనీరింగు కాలేజీలందు సిబ్బంది పెంచుటకు, దక్షిణాదిని కొన్ని కాలేజీలందు క్రొత్తతరగతులు తెరచుటకు, క్వీనుమేరీసు కాలేజీలో బి ఎస్ తరగతికి యేర్పాటులు చేయబడెను

ఆంధ్రవిశ్వవిద్యాలయమునందు బాలుర హాస్టలు నిర్మించుటకు, ప్రకృతిశాస్త్రానికి ఎర్కనయిను స్కీమునకు, అన్నామలై విశ్వవిద్యాలయం లేబరేటరికి స్పెషలు గ్రాంటు లొసంగబడినవి

ప్రాథమిక పాఠశాలల భవనాలకై సగం ఖర్చు ఉచితంగా యిచ్చుటకు యీఏడు 2 లక్షలు, వచ్చేయేడు రూ 10 లక్షలు వెచ్చింప దలచిరి. సెకండరి పాఠశాలలకు ఇపుడు రూ $2\frac{1}{2}$ లక్షలు వచ్చె ఏడు $2\frac{1}{2}$ లక్షలు యేర్పాటు చేయబడును ప్రయివేటు కాలేజీలకు గ్రాంటులివ్వరాదను 1945 సం॥ నిషేధం ఇపుడు తొలగించబడెను.

మద్యనిషేధం, నిరుడు చెప్పినట్లుగా 1-10-48 తేదీనుండి రాష్ట్రమంతట పూర్తిగా అముసరింపబడినది

మదరాసు నగరంలోను 15 జిల్లాలలోను ఎక్సైజు శాఖవారు, 9 జిల్లాలలో పోలీసు శాఖవారు మద్యనిషేధకార్యం అమలు జరుపుచున్నారు

గ్రామపునరుద్ధరణ కార్యం ప్రత్యేకంగా ఎంచబడుచున్న 34 ఫిర్కాలందు అమలు జరుగుచున్నది ఈస్కీము ప్రకారము దక్షిణాదిని 77 గ్రామాలలో వ్యవసాయానికి, దీపాలకు విద్యుచ్ఛక్తి మంజూరు చేయబడింది విశాఖ జిల్లాలో పెందుర్తి ఫిర్కాయందు మాత్రం రూ 1,04,900 ఖర్చుతో ఎలక్ట్రిక్ స్కీము మంజూరు జేయబడింది 23 కేంద్రగ్రంథాలయాలు, 287 శాఖాగ్రంథాలయాలు స్థాపించబడినవి గ్రామపునరుద్ధరణ శిక్షణ కేంద్రాలు మధురజిల్లాలో నొకటి, ప గోదావరి ఏలూరులో నొకటి స్థాపించబడినవి

గృహపరిశ్రమలకై 1946 సం॥ స్కీము అనుసరణీయంగా అగుపడలేదు కనుక చెల్లుబడి అయ్యే వస్తువులు తయారు చేయు ఆరుము ఖ్య పరిశ్రమలకు మాత్రం ప్రోత్సాహ మిచ్చి, వాటిని స్థానిక ప్రజలు సహకారసంస్థలుగాగాని, లిమిటెడు కంపెనీలుగాగాని ఏర్పడి నిర్వహించినచో వాటికి అన్ని సౌకర్యములు ఒసంగుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి అవి -వడ్రంగపు పనిముట్లు, కుండలు, కమ్మరము, తోలు వస్తువులు, సబ్బు పరిశ్రమలు ప్రాతస్కీము ప్రకారం ఏర్పడిన 40 శిక్షణ కేంద్రాలను ఉత్పత్తికేంద్రాలుగా, పై రీతిగా మార్చదలచిరి అట్లు 10 కేంద్రాలు ప్రయివేటు నిర్వహణకు మారినవి మిగిలినవి మార్చి ఆఖరుసరికి మారగలవు

కాళహస్తిలో గాజులు, పూసలు పరిశ్రమ శిక్షణకు ప్రతియేడు కొందరు విద్యార్థులకు ప్రభుత్వమువారు యిప్పిస్తున్నారు గూడూరు పింగాణీ ఫ్యాక్టరీకి చేరి ఒక పారశాల స్థాపించబడును.

హరిజన విద్యార్థులకు పారశాలలందేకాక కాలేజిలందుగూడ ఉచిత వేతన సౌకర్యము లొసంగబడెను హరిజన హాస్టల్సు 242 గలవు వాటికి భోజనం ఖర్చులకు రూ 10 లక్షలు ప్రత్యేకించబడెను 1949 ఏప్రిల్ 1 తేదినుండి హరిజనోద్ధరణశాఖ ప్రత్యేకంగా నొకటి ప్రభుత్వమునందు ఏర్పాటుచేయబడును లేబరుశాఖ పనియే గాక, కమిటీ శిఫార్సులను అమలుజరుపుట గూడ యీ శాఖద్వారా జరుగును

హరిజనోద్ధరణకు యీసాలున రూ 63 లక్షలు ఖర్చగును (58 ల జనరలు రాబడినుండి, 5 ల హరిజననిధినుండి) 1949-50 సం॥ జనరలు రాబడినుండి రూ 5 ల హరిజననిధికి చేర్చబడును హరిజనులుకాని యితర నిమ్నజాతులకు సౌకర్యాలకు క్రొత్తబడ్జెటులో రూ 5 లక్షలు ప్రత్యేకించబడెను బిటగుంట, చింతలదేవియందున్న సి టి సెటిల్మెంటులు మూసివేయబడినవి ఇంక నాల్గు కార్మికశాఖవారు నిర్వహిదచుచున్నారు కొండజాతులవారికి విద్యాలయాలందు జీతాలు పుచ్చుకోరాదని నిర్ణయించిరి పోలవరం తాలూకాలో 37 గ్రామాలు ఏజన్సీనుండి, పల్లం ప్రాంతాలుగా మార్చబడినవి

1949-50 బడ్జెటులో మన్యప్రాంతాలకు 4 స్కీములు గలవు 3 బేసిక విద్యాలయాల స్థాపన, 6 ప్రాథమిక పారశాలలందు భోజనశాలలు స్థాపించుట, వెంకటాపురంలో హైస్కూలు హాస్టలు, ఒంగారెడ్డి గూడెంలో సంచార పశువైద్యశాల స్థాపించుట

మన్యప్రాంతాల రెండు క్రొత్త రోడ్లకు రూ 12 లక్షలలో 1 లక్ష ఖర్చు యీ బడ్జటులో చేర్చబడెను

స్త్రీల ఉద్ధరణశాఖ యందు వచ్చే ఏడు 10 అదనపు శాఖలు స్థాపించుటకు ఏర్పాటు చేసిరి

ఎస్టేటుల శిస్తు తగ్గించు చట్టంప్రకారం, ఒక స్పెషలాఫీసరుని, 12 డిస్ట్రిక్ట కలెక్టర్లు, అసిస్టెంటులను ప్రభుత్వంవారు నిర్ణయించిరి ఇంతవరకు 700 ఎస్టేటు గ్రామాలలో శిస్తులు తగ్గించబడినవి

జమీందారీల రద్దుచట్టములో ఇంకా రెండేండ్లవరకు నష్టపరిహారమూల్యం నిర్ణయించుటే జరుగదు కావున, అందుకై 1949-50 బడ్జటులో ఏమీ ప్రత్యేకించలేదు

రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వంవారు 5 సం॥ కార్యక్రమం నిర్ణయించిరి ఈ యేడు స్థానిక సంస్థలకు రోడ్లకై గ్రాంటు రూ 57 లక్షలు, ప్రభుత్వంవారి ఖర్చు రూ 261 లక్షలు అగునని అంచనా వేసిరి 1949-50 లో రూ 44 లక్షలు, రూ 421 లక్షలు ఏర్పాటు చేయబడెను అందు గ్రామాల రోడ్లకు $4\frac{1}{2}$ లక్షలు

కృష్ణా, పెన్నార్ నదులపై వంతెనల నిర్మాణ కార్యక్రమమునకు, 5 లక్షలు, 8 లక్షలు ప్రత్యేకింపబడినది

నూతులు త్రవ్వుకొనుటకు రైతులకు సహాయం చేయు నిమిత్తమై రూ $1\frac{1}{2}$ కోట్లు ప్రత్యేకింపబడెను (1948-49 సం॥లో) కేంద్ర ప్రభుత్వమునుండి 1948 సం॥ డిసెంబరులో రు 3 కోట్లు అప్పు తీసికోబడెను ప్రజలవద్దనుండి 1948-49 సం॥లో గవర్నమెంటు అప్పు చేయలేదు

గవర్నమెంటు ఆఫీసులకంటింజెన్సీ ఖర్చును నూటికి $7\frac{1}{2}$ వంతులు తగ్గించుచున్నారు

కులాసాకబుర్లు:

మన్ననలు-మందలింపులు

శ్రీ జి. యన్. సూరి

దండధరుడు సర్దార్ పటేల్ ఈ మధ్య దక్షిణ దిగ్విజయ యాత్రకు బయలుదేరాడు వస్తున్నాడని వినగానే పాలకవర్గాలలో అలజడి కలిగింది ఖంగారు హెచ్చింది గుండె దడదడమన్నది ఎవరి భవిష్యత్తు తేల్చివేయటానికి వేంచేస్తున్నాడోనని ఎవరికి వారు తల్లడిల్లిపోయినారు ఆస్థాన జ్యోతిషులను పిలిపించి గ్రహచారం ఎట్లా ఉన్నదో చెప్పమన్నారు మనసులో ఉన్నదే సోదిలోకి రావటాన ఆటే తృప్తిపడక ఇష్టదేవతలకు ఆకుపూజ చేయించి అప్పాలు పోయించారు

ఉపప్రధాని మైసూరులో దిగగానే మహారాజావారు విమానందగ్గర చేతులు జోడించి నిలబడ్డారు శ్రీవారి వాహనం హైదరాబాదులో వాలగానే ఘనత వహించిన నైజాము హాజరై ప్రధాని నెహ్రూకు కూడ చూపని గౌరవం చూపి స్వాగతం ఇచ్చాడు మద్రాసు విమానాశ్రయం దగ్గర మహారాజా గవర్నరుగారు, మంత్రివర్గంతోసహా విచ్చేసి సత్కరించారు ఇంత ఒంగోబస్తు ఈ మధ్య ఎన్నడూ జరుగలేదని చెప్పవచ్చు ఇంతభయమూ భక్తీ ఎప్పుడూ చూడలేదని చెప్పవచ్చు

శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచార్యుల వారు లోగడ చెన్నపట్నానికి వేంచేసినప్పుడు కొన్ని అవకతవకలు జరిగినవి తమిళ కాంగ్రెస్ నియంత కామరాజు గవర్నరు జనరల్ గారిని పూలమాలాలంకృతులుగా చేయబోతే ఒక పోలీసు ఉద్యోగి అటకాయించి పర్మిట్ చూపించ మన్నాడుట "నేను పర్మిట్లు శాసన సభ్యుణ్ణి అనుకున్నావా నీవు?" అని గిర్రున వెనక్కు తిరిగి నిష్క్రమించాడుట. జరిగిన అవమానంతో కుమిలిపోయినాడుట ఆయన అనుచరులు మండిపడ్డారుట పార్టీ మీటింగులో పాపాలకల్లా భైరవుడు కాబట్టి ప్రధాని రెడ్డియారుగారిని ఈ విషయం నిలవ తీసి అడిగారుట మంత్రులకు సహజమైన మామూలు పద్ధతిలో సమాధానం చెప్పి, శాంత పరిచారుట పటేలుగారు వచ్చినప్పుడు నాడారుగారికి ఉచితమైన ప్రాముఖ్యత లభించటానికి ఆహంగామే కారణం

అయితే ఈ తడవ మరొక పొరబాటు జరిగింది ఇది పొరబాటు అయినా కాకపోయినా శాసన సభ్యులు మాత్రం పొరబాటే అన్నారు అది ఏమిటయ్యా అంటే వారి నందరినీ సర్దారుకు స్వాగతం ఇచ్చేందుకు విమానాశ్రయానికి ఆహ్వానించలేదుట మా వోట్లవల్ల మంత్రులైన వాళ్లు, మామద్దత్తువల్ల పరిపాలన నిర్వహిస్తున్నవాళ్లు ఈ విధంగా మా విషయం మరచిపోయి మమ్మ్మ చిన్న చూపు చూస్తారా అని రొసరొసమని బుసకొట్టారుట వీరి తరపున మాజీ ప్రధాని కార్యదర్శి తెన్నేటి విశ్వనాథంగారు అసెంబ్లీలో ఈ విషయాన్ని పురస్కరించుకుని విరామతీర్మానాన్ని ప్రతిపాదించారు ఆ ప్రతిపాదనకు అవకాశం ఇచ్చినట్లయితే రసవంతమైన చర్చ విని ఉండేవాళ్లం కాని దురదృష్టవశాత్తూ స్పీకరు శివషణ్ముఖం గారు ఇందుకు అనుమతి ఇవ్వక ఈలాంటి ప్రతిపాదనల పుట్టు పూర్వోత్తరాలను వివరిస్తూ బ్రహ్మాండమైన రూలింగును జారీ చేశారు కడుపులో ఉన్న ఈలాంటి విషయాలను బయటపెట్టడానికి బడ్జెట్ చర్చకాలం ఉపయోగించవచ్చునన్నారు దీనిని ఇంతటితో పోనిస్తారో తిరిగి లేవనెత్తుతారో చూడవలసి ఉంటుంది ఇదంతా ఒక యవనికాంతరఘట్టం అనుకోండి.

మొత్తంమీద పటేలుగారి జైత్రయాత్ర సఫలతంగా జరిగిపోయింది ఈ పర్యటనతో దేశమంతా పూర్తిచేసినట్లే ఏ రాష్ట్రంలో, ఏ సంస్థానంలో కాలు పెట్టినా జయీభవ, విజయీభవ అన్నారు అమాంబాపతులు మొదలు అసలైనవాళ్ల వరకు దేశం మొత్తానికి ఉపప్రధానే అయినప్పటికీ సర్దారుఅంటేసామాన్యులకు కాదు కాంగ్రెస్ వాదులకు, మంత్రులకు, రాజులకు, రాజప్రముఖులకు ఆయనంటే సింహస్వప్నం నెహ్రూ పండితుడంటే ప్రతివాడికీ ప్రేమ, గౌరవం ఉంటుంది ఈయనంటే భయమూ భక్తీ ఉంటుంది ఇక్కడే ఉన్నది వీ రిద్దరికి అసలైన తేడా

పూర్వం హిందూ చక్రవరులు దేశాన్ని యావత్తూ జయించినట్లు గుర్తుగా ఒక ఉత్తమాశ్వాన్ని నలుదిక్కులకూ పంపేవాళ్లుట అటకాయించటానికి ఎవడైనా సాహసిస్తే వాడి భరతం పట్టేవాళ్లుట అట్లాగే ఈ నాడు స్వరాజ్యం సిద్ధించిన తరువాత గుర్రాన్ని తిప్పటానికి బదులు రౌతుగారే పర్యటనానికి బయలుదేరారు. గుర్రాన్ని చూస్తేనే గుండె దిగజారేవాళ్లు మూలవిరాటే కదలివస్తే కిక్కురుమనటానికైనా సాహసిస్తారా మరి?

మన అగ్రనాయకులు గాంధీమహాత్ముడి దగ్గర ఒక విషయం మాత్రం నిక్కచ్చిగా నేర్చుకున్నారని చెప్పవచ్చు అది సభికులను మందలించటం మహాత్ముడు పితృతుల్యుడు కాబట్టి ఆఅధికారం ఆయనకే చెల్లింది నిర్హేతుకంగా ఎవరినీ పల్లెత్తు మాట అని ఎరుగడు. అంతే గాని ఆయనను ఈ విషయంలో అనుకరించటానికి ప్రతి నాయకుడికీ అర్హత లేదు. కొంతకాలంనుంచి పత్రికలలో ఈ వింతను విపరీతంగా చూస్తూనే ఉన్నాం ఏ ఊరికైనా ఒక జాతీయ వృద్ధనాయకుడు రాగానే ఇన్నాళ్లూ దేశానికి చేసిన సేవను అభినందించటానికి ఒక్కొక్క సంస్థలవాళ్లు ఆయనను ఆహ్వానిస్తారు సంతోషపడి ఆహ్వానాన్ని స్వీకరించి సభకు హాజరవుతాడు సత్కారాలను అందుకుంటాడు సన్మానాలను గ్రహిస్తాడు. వేదిక మీద నిలచి ఉపన్యాసం ఆరంభిస్తాడు తనను ఆహ్వానించినవాళ్లను చీల్చిచెండాడడం మొదలుపెడతాడు పాత తప్పులు పెకలిస్తాడు. ఇప్పటి ప్రవర్తనను నిందిస్తాడు భవితవ్యాన్ని ఘోరంగా చిత్రించి నానా చివాట్లూ పెడతాడు ఎందుకు కొనితెచ్చుకున్నామురా అని కుమిలిపోయేట్లు చేస్తాడు

శాసనసభ్యులు ఆహ్వానిస్తే ఉన్న లోపాలను లేని అపోహలను ఏకరువుపెట్టి ఓటర్ల ముఖాలను వాళ్లు తిరిగి చూడకుండా చేస్తాడు. పురపాలక సంఘాలు ఆహ్వానిస్తే ఊళ్లో కుళ్లు నంతా శోధించి వెదజల్లుతాడు వాణిజ్య సంఘాలు గౌరవిస్తే ప్రతి వ్యాపారస్థుడూ సంఘద్రోహి అని నిరాఘాటంగా సూచిస్తాడు. న్యాయవాదులు ఆదరిస్తే మీ వృత్తే లోకానికి అనవసరం అంటాడు మహిళా సంఘాలు మర్యాద చూపితే ఈకాలపు స్త్రీల వేషాభాషలను ఎగతాళి చేసి సిగ్గుతో తలవంచుకునేట్లు చేస్తాడు విద్యార్థులు రమ్మని పిలిస్తే మీరంతా బాధ్యత లేకుండా పెద్దలుకష్టించి పంపినడబ్బును దుబారా చేస్తున్నారని అక్షింతలు వేస్తాడు. పత్రికా విలేఖరులు పరామర్శ చేస్తే మీరంతా నీతిని పాటించక వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని విసిరాట్లు పెడతాడు అదేమయ్యా అంటే మిమ్ములను పొగడటానికి కాదు నేను వచ్చింది అని బూకరిస్తాడు చెంపలు వాయించుకునేట్లు చేస్తాడు

పెద్దవాళ్లయినవాళ్లు మందలించటంలో తప్పులేదు కాని మందలింపుకు సరియైన హేతువు, వాతావరణం, సన్నివేశం ఉండాలి అనువుగానప్పుడు అవాకులు చవాకులు ప్రయోగించటంలో ఔచిత్యం ఉండదు త్వరపడి మాట తూలడంలో వివేకం లేదు ఇది మన నాయకులు గమనించవలసిన విషయం

శ్రీహర్షమహాకవి

(19-వ పేజీ తరువాయి

...లోకమున సంచరించు" నని చెప్పిన తర్వాత శ్రీహర్షుడు నైషధకావ్యమును బూర్తి యొనర్చెను

ఇత డికాన్యరచన కు బూర్వము స్థైర్య విచారణము, విజయప్రశస్తి, అర్ణవవర్ణనము, ఛందః ప్రశస్తి, ఖండన ఖండఖాద్యము, గౌడోర్వీశకుల ప్రశస్తి, శివభక్తసిద్ధి, నవసాహసాంక చరితము,—అను గ్రంథముల నెనిమిదిటిని రచియించినట్లు నైషధచతుర్థ సర్గాంతము నందుగల "తుర్యః స్థైర్య విచారణప్రకరణ భ్రాతరి"— అను వాక్యము బట్టియు, పంచమసర్గ సమాప్తి యందుగల "శ్రీ విజయప్రశస్తి రచనా తాతస్య" అను వచనము ననుసరించియు, నావవసర్గ తుదియం దున్న "ఖండనఖాద్యతోఽపి సహజాత్"- అను శ్లోకచరణమును బట్టియు, సేడవసర్గ తుదియం దున్న "గౌడోర్వీశకులప్రశస్తి భణితి భ్రాతరి"—అను వాక్యమును బట్టియు, నవమ సర్గాంతమున గల "సంధ్యర్ణవార్ణవ వర్ణనస్య"—అను పదమును బట్టియు, పదునేడవ సర్గాంతము నందున్న "స్వసుః సుసదృశి ఛందః ప్రశస్తే"— అను వచనము ననుసరించియు, పదునెనిమిదవ సర్గాంతమున గల "శివభక్తి భగినీసా భ్రాత్రవ్యే"—అను వాక్యము వలనను, ద్వావింశ సర్గాంతమున నున్న "నవసాహసాంకచరితే చంపూకృతే"—అను చరణము వలనను,— తెలియనగుచున్నది

ఇక నితని కాలమును బరికింతము రాజశేఖరకవికృత ప్రబంధకోశము నందు శ్రీహర్షుని తండ్రియగు శ్రీహీర పండితుడు విజయచంద్ర మహీపాలుని తనయుండగు జయచంద్రుని సభ్యుడుగా జెప్పబడి యున్నది ఆ జయచంద్రుని కాలమే యీ శ్రీహర్షుని కాలమని చెప్ప దగును. గాన కాలనిర్ణయ మొనర్ప బ్రయత్నింతము.

బొంబాయిలోని నిర్ణయసాగర ముద్రాశాల వారిచే ముద్రింపబడిన ప్రాచీనశిలాలేఖల పట్టికలో బ్రకటించిన 23 వ లేఖవలన విక్రమార్కశకము 1243 వ సంవత్సరమున ననగా క్రీస్తుశకము 1182 వ సంవత్సరమున జయచంద్రుడు రవుత శ్రీ అణంగుడను భారద్వాజ గోత్రజుడగు విప్రున కొక గ్రామమును దానము సేసినట్లు అవగతమగుచున్నది ఈశిలాలేఖల పట్టిక యందలి 22 వ లేఖవలన జయచంద్రునకు యౌవరాజ్యము విక్రమార్కశకము 1225 దవ సంవత్సరమునం దనగా క్రీస్తుశకము 1169 దవ సంవత్సరమునందీబడినట్లు విదితమగుచున్నది ఇయ్యాధారములబట్టి జయచంద్రుడు క్రీ శ 12 వ శతాబ్దమున నుండెననుట నిశ్చయమగుచున్నది ఈ నిశ్చయము ననుసరించి నైషధకర్తయగు శ్రీహర్షుడును బండ్రెండవ శతాబ్దిలోని వాడే యని నిర్ణయింపదగును

నైషధకావ్యమందలి యైదవ సర్గాంతమున "విజయప్రశస్తి రచనా తాతస్య" అను వాక్యమున నుదుహరించిన గ్రంథము జయచంద్రుని వర్ణనాత్మకమయి యుండనోపు ఇవ్విషయము గూర్చి *Royal Asiatic Society Bombay Branch* వారిచే 1875 వ సంవత్సరమున బ్రకటింపబడిన 'ప్రబోధనగ్రంథము'న నివేదిక 279_287 పొరటలలో 'బూలరు' అనునాంగ్ల విద్వాంసుడు తగు సిద్ధాంతముల గావించి యున్నాడు

ఈ శ్రీహర్షుడు శ్రీ శ్రీ శంకర భగవత్పూజ్య పాదుల సమకాలీనుడని 'శంకరవిజయము'న జెప్పిన దానిం దిలకితము విద్యారణ్యామాత్యర్షి విరచితమైన 'శంకరవిజయము'న నైతిహాసిక ప్రమాణములకు దగని కొన్ని విషయము లుటంకింపబడి యున్నవి అందు "బాణమయూరులను, ఖండన ఖండఖాద్య కర్తయగు శ్రీహర్షుని, అతని మేనమామయగు నుదయనాచార్యుని,—శ్రీ శ్రీ శంకర భగవత్పూజ్యపాదులు శాస్త్రార్థమున జయించె" నని వ్రాయబడియున్నది బాణమయూరులు క్రీస్తుశకము 7 వ శతాబ్దమున నుదయించిరి ఉదయనాచార్యుడు వారికంటె నర్వాచీనుడు దీనింబట్టి కాలనిర్ణయ మొనర్చుటలో 'శంకర విజయము'ను బ్రమాణీకరింప వలనుపడదని తెలియుచున్నది రాజశేఖరు డీవిషయమున జెప్పిన వాక్యములే విశ్వసనీయము లని తోచెడిని


కాకున్న సరస్వతీకంఠాభరణమున శ్రీహర్షుని శ్లోకములు గలవని విమర్శకులు సెప్పు వాక్యముల బ్రమాణీకరింప దలంపుగొన్నను అం దాతని శ్లోకములు లేకుండుట మఱియొక విశేషము సరస్వతీకంఠాభరణ మననది బృహత్తమమగు నలంకారశాస్త్రగ్రంథము అందు క్రీస్తుశకము 11 వ శతాబ్దమునకు బూర్వమున నున్న కవిశేఖరుల గ్రంథముల నామములు రమారమి యన్నియు నుదాహరింపబడినవి భోజమహారాజు ఈసరస్వతీకంఠాభరణమును రచించె ననుట నిర్వివాదాంశము నైషధ మహాకావ్య మంతకంటె బూర్వముండెనేని ఇట్టి మహాకావ్య నామము గాని యందలి శ్లోకము గాని 'సరస్వతీకంఠాభరణ'మున నుదాహరించియే యుండును అందు చేరకుండుట లేదుగాన శ్రీహర్ష మహాకవికంటె భోజుడు ప్రాచీను డనుటకుం జాలియున్నది శ్రీహర్ష మహాకవి గ్రంథములన్నియు మనకు లభ్యములయినచో నింతకంటె బ్రమాణింపవచ్చును గాని యట్టి భాగ్య మొదవలేదు

శ్రీహర్షుడు తన గ్రంథములలో దన్ను కాన్యకుబ్జాధీశుని సభ్యునిగా జెప్పికొని యున్నాడు ఇవ్వాక్యమే రాజశేఖరు నభిప్రాయమును బల

పిత్రువాక్యపరిపాలనముం బొనర్చి యామూలమున బిత్రూణమును దీర్చి సుప్రశస్తి వహించెననియు, త్రిపురాదేవ్యుపాసన మొనర్చి తద్దేవ్యనుగ్రహమున సకల విద్యలయందు దాటితేటి కుశలుండయి విద్వాంసులతో విపశ్చిద్వరులతో వివదించి తన అలౌకికపాండిత్యంబిషి యన్యుల కవగాహము గాక భిన్నుండయి మరల త్రిపురాదేవ్యుపాసన మొనర్చెననియు, నామె సాక్షాత్కరించి "నడికిరేయి దడితలతో చల్లగ ద్రాగి నిదురించితివేని నీ సునిసితబుద్ధికి మాంద్యము గలుగు"నని చెప్పి యంతర్ధానమయ్యె ననియు, నపుడు ఖండనఖండఖాద్యాది గ్రంథముల నొనర్చెననియు, నాటినుండి యాతని బుద్ధియు బూర్వముకంటె మందగించెననియు, గొన్నాళ్లకు గాశీనగరమునకుంజని విద్యల నభ్యసించి "నిన్ను జూడవచ్చితి" నని కాశీనగరాధిపునకు వర్తమాన మనిపె ననియు, విద్యాప్రియుడు రసికుడునగు నా ప్రభువు మంత్రివర్గముతోడను విద్వాంసులతోడను శ్రీహర్షుని జూడవచ్చి నమస్కరింపగా, నాత డీ క్రింది శ్లోకముతో నృపాలుని ఆశీర్వదించెననియు,—నొక వదంతి కలదు

"గోవిందనందనతయాచ వపుశ్శ్రియా చ
మాస్మిన్నృపే కురుత కామధియం తరుణ్యః,
అస్త్రీకరోతి జగతాం విజయే స్మరః స్త్రీ
రస్త్రీ జనః పునరనేన విధీయతే స్త్రీః"

ఇవ్విషయ పరిశీలనమున నైషధకర్తయగు శ్రీహర్షుడొకడును, నాగ్యప్రదీపకర్తయగు శ్రీహర్షుడొకడు, భోజమహీపతి పితామహుండగు శ్రీహర్షుడొకడును, సాతవాహన



ఆంధ్రవిశ్వవిద్యాలయాధ్యాపకులు, శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారు ఉద్యోగమునుండి విరమించి నప్పుడు విశ్వవిద్యాలయ తెలుగు సంఘంవారు వీడ్కోలు విందు ఇచ్చినప్పటి చిత్రం

పఱచును క్రీ శ 1296 వ సంవత్సరమున జండుపండితు డనువాడు నైషధకావ్యమునకు టీకను వ్రాసినాడు

అందు—

"శ్రీమానాలిగపణ్డిత స్వ్యసమయా
విఖ్యాతి సరస్వతీమ
శ్చణ్డా పణ్డిత సంజ్ఞితం ప్రసుషువే
శ్రీగౌరి దేవీచయం
బుద్ధ్వా శ్రీమునిదేవసంజ్ఞ విబుధా
త్కావ్యం నవం నైషధం
ద్వావింశే చ సవర్ణనే వితరణం
సర్గే చ చక్రే క్రమాత్"

—అను శ్లోకమువలన నికావ్యము నవ్యమని చెప్పిన డు. అతడు శాస్త్రార్థమున దన తండ్రిని జయించిన పండితుని శాస్త్రార్థమునందె తా నాతని నోటమి బుచ్చి పిత్రూణమును దీర్చికొనియె ననియు జెప్పియున్నాడు ఇవ్విషయమునే 'ప్రబంధకోశము'న రాజశేఖరుడు సెప్పియున్నాడు

ఇక నితని చరిత్రాంశముల దెలిసికొందము కాన్యకుబ్జాధీశుడును, వారణాసీ నగరవాస్తవ్యుడును, నగు గోవిందచంద్రు డను రాజన్యు డొకడుండెను అతనికి జయంతచంద్రుడను నొక కొమారుడు కలడు ఇతడు పరరాజ భయంకరుండయి విద్యాప్రియుండయి విద్వత్పుంగవుల నాదరించుచు దన యాస్థానమున వారలకుందగు గౌరవమర్యాదల నొసంగుచుండెను అవ్విద్యాదయితులలో శ్రీహీరు డను వా డొకడు ఇతనికి బండితోత్తముండగు శ్రీహర్షుడను కుమారుడు కలడు ఇతడు

వంశీయుడగు శ్రీహర్షు డొకరుండును, నగపడుచున్నారు వీరెల్లరును నైషధకర్త యగు శ్రీహర్షునికంటె భిన్నులని రెంటుంగవలయును

శ్రీహర్షమహాకవి తన గ్రంథములలో దర్కశాస్త్రమునే నిబంధించెను నేను తర్కనిష్ణాతుడనని "తర్కేష్వ ప్యసమాశ్రయ్యా, ధర్షితపరాస్తర్కేషు యస్యోక్తయః"—అను శ్లోకరూపమున ముక్తకంఠుడై పలికెను

కథాసరిత్సాగరమునందలి 'పద్మావతీ పరిణయ' వృత్తాంతమును మూలకథగా గైకొని సంపూర్ణముగ మార్పుజేసి నాటికాలక్షణముల కనురూపముగ "రత్నావళి"ని రచించి యిది నాటికారూపము వహించునంతకు బాహ్యేభ్యంతరముల బరిపూర్ణముగ బరివర్తనమై కాళిదాస మహాకవి విరచితమ్మగు 'మాళవికాగ్నిమిత్రము' నకు బ్రతిబింబముగ రూపొందును శ్రీహర్షుడు నాటికాలేఖనమునగల యాసక్తిచేత కేవలము కాళిదాసమహాకవి కల్పనాచాతుర్యమందలి యనురక్తిచేతనే కథను మార్చెనని తోచెడిని లేకున్న—

"నాటికా క్లప్తవృత్తాస్యా
త్స్త్రీప్రాయా చతురంకికా
ప్రఖ్యాతో ధీరలలిత
స్తత్రస్యానాయకో నృపః"
"స్యాదంతః పురసంబద్ధా
సంగీత వ్యాపృతాథవా,
నవానురాగా కన్యాస్యా
న్నాయికా నృపవంశజా
"సంప్రవర్తేత నేతస్యాం
దేవ్యాస్త్రాసేన శంకితః—"

"దేవీ పునర్భవే ళ్యేష్టా
ప్రగల్భా నృపవంశజా
"పదే పదే మానవతీ
తద్వశస్సంగమో ద్వయోః"
(సాహిత్యదర్పణము)

పై నాటికాలక్షణము ననుసరించి యీ గ్రంథము నడచియుండదు శ్రీహర్షుని భావపరంపరలు హృద్యములు అనవద్యములు శబ్దములు భావానుగుణముగనుండి పాత్రలకు సజీవములుగ నొనరింపుచు, స్వభావోక్తి తొలుకాడుచు, నున్నవో 'రత్నావళి' తృతీయాంకమందలి—

"హ్రియా సర్వస్యాస్యో హరతి
విదితాస్మీతి వదనం,
ద్వయోర్దృష్ట్వాలాపం కలయతి
కథామాత్మవిషయాం,
సఖీషుస్మేరాసు ప్రకటయతి
వైలక్ష్య మధికం,
ప్రియా ప్రాయేణాస్తే హృదయ
నిహితాతంక విధురా"

—అను శ్లోకము వివరింపగలదు, నూత్న వధువుయొక్క మానసికావస్థ నెంత సహజముగ నభివర్ణించినాడో ఈ వాక్యమవగత మొనర్చుచున్నది గదా! ఇంతియకాక ద్వితీయాంకమందలి

"భ్రూభంగే సహసోద్గతే ఽపి
వదనం నీతం పరాం నమ్రతాం,
ఈషన్మాం ప్రతిభేదకారి హసితం
నోక్తం వచో నిష్ఠురం,
అంతర్బాష్పజడీకృతం ప్రభుతయా
చక్షు ర్నవిస్ఫారితం,
కోపశ్చ ప్రకటీకృతో దయితయా
ముక్తశ్చ నప్రశ్రయః"

—అను శ్లోకము నేటికాక యువతిపై దన భర్త వలపుగొనెనను క్రోధము, భర్తయందలి గౌరవమర్యాదలు, అభిమానము, సందడింప యథార్థమై ఉంగువలను మాటాడరాదని తన యభిమానమును దాచికొనుచున్న స్త్రీయొక్క మానసిక భావముల నెంత స్వాభావికముగ నభివర్ణించినదో తెలియంగజేయుచున్నది ఇమ్మహాకవి తల్లజుని భావవీచికలు మధురములు కావుననే "శ్రీహర్షో నిపుణః కవిః"—అన్న సూక్తి కుద్దియైనాడు


అధిదైవిక, ఆధ్యాత్మిక, అధిభౌతిక, సృష్టి కంతకును అగ్రభాసితము శుక్లము అట్లని భారతము (శాంతిపర్వము) నందలి—

"అనఘ బ్రహ్మంబు తేజోమయంబు, శుక్ల
మగ్రభాసిత; మెద్దాని యతులసార
రసము విశ్వంబు నది యహర్మహిత కాల
బద్ధమై చేయు బహువిధ భూతసృష్టి"


అను పద్యము విదిత మొనర్చుచున్నది పరబ్రహ్మమునుండి స్ఖలనమువలన వెలువడిన నొక రశ్మియొకటచే జీవుడును సచ్చిదానంద స్వరూపుడే! ఇమ్మహాకవి తన గ్రంథములలో సచ్చిదానంద స్వరూపుండగు జీవునకును, శశిసుకును,-అవినాభావసంబంధము కలదని నిరూపించి నిత్యసత్యత్వమును, సచ్చిదానందమును జూపెట్టగలిగెను.

—


★ వార్తా చిత్రాలు ★




గవర్నర్ జనరల్ రాజగోపాలాచారిగారు ఫిబ్రవరి 17-న ప్రభుత్వ భవనము (ఢిల్లీ)లో భారత మిత్రబృందమునకు చెందిన హొరేస్ అలెగ్జాండర్, (ఎడమపక్క) ఐక్యరాజ్య సమితి ఆహార వ్యవసాయ వ్యవస్థ డైరెక్టరు జనరల్ నారిస్ ఇ. డాడ్ (కుడిపక్కను చిట్టచివర) ప్రభృతులతో ఇష్టాగోష్ఠి జరుపుతున్నారు.




భారత అధినివేశ శాసనసభాధ్యక్షుడు గణేశ వాసుదేవ మవ్లాంకార్ షష్ట్యబ్ది పూర్తి ఉత్సవ సందర్భమున ఫిబ్రవరి 18-న భారత ప్రభుత్వ గనులశాఖమంత్రి గాడ్గిల్ సన్మానపత్రము సమర్పిస్తున్న దృశ్యం.



అకాలీదళ నాయకుడు మాస్టర్ తారాసింగు అరెస్టు అనంతరం న్యూఢిల్లీలోని రాకబ్‌గంజ్ గురుద్వారంలో సమావేశమయిన శిక్కు బృందము.



ప్రస్తుతం మనదేశంలో పర్యటన చేయుచున్న బర్మా నేతపనివారల ప్రతినిధి వర్గము. ఎడమనుండి కుడికి యు. పొ. న్యాన్, యు. సీంట్, యు. క్యాథైన (న్యూఢిల్లీలో బర్మా ప్రతినిధి) యు. హ్లాటున్‌భ్యో, యు. థీన్ మాంగ్.



భోజనకాలే— ఫిబ్రవరి 13 వ తేదీన ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ గోద్రా హరిజన ఆశ్రమం సందర్శించి, అచట బొంబాయి ప్రధాని ఖేర్, హోం శాఖా మంత్రి మొరార్జీ దేశాయ్‌గార్లతో విం దారగించెను.



మౌంట్‌బాటెన్ సతి, పండిట్ నెహ్రూ, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, యన్. వి. గాడ్గిల్ విందు అనంతరం ఇష్టాగోష్ఠి జరుపుతున్నారు.



మౌంట్‌బాటెన్ కుమార్తె ప్రమీలా మౌంట్‌బాటెన్‌ను సర్దార్ పటేల్ కరామర్శిస్తున్నారు.

Regd. M. No. 4479

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press. 7, Thambu Chetty St., G. T. Madras.